


ESTD: 1999
www.voodayam.com

# వుదయం




హైదరాబాద్ | 18-01-2026 ఆదివారం | సంపుటి : 26 | సంచిక : 308 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal
Follow us on

# బిసిలు, మహిళల గోపురాలు




బిసీలకు మూడు కార్పొరేషన్‌లు, 38 మున్సిపాలిటీలు, మహిళలకు సగం(5) కార్పొరేషన్‌లు మహిళదే జిహెచ్ఎంసి

" మొత్తం బీసీలకు 38 మున్సిపాలిటీలు కేటాయించారు. ఇందులో బీసీ మహిళలకు 19 కేటాయించింది. బీసీ మహిళలకు రిజర్వ్ అయిన కొన్ని ప్రధాన మున్సిపాలిటీలలో.. ఇల్లందు, జగిత్యాల, కామారెడ్డి, బాన్సువాడ, మెదక్, ములుగు, దేవరకొండ, గజ్వేల్, దుబ్బాక, పరిగి, నర్సంపేట, కాగజ్ నగర్, దేవరకద్ర, చెన్నూరు, కొల్లాపూర్, అచ్చంపేట, ఆలేరు, ఆత్మకూరు, కొత్తకోట ఉన్నాయి. జనగాం, భూపాలపల్లి, నాగర్ కర్నూలు, తాండూరు, హుజూర్ నగర్, సిద్దిపేట సహా మరికొన్ని మున్సిపాలిటీలు బీసీ జనరల్ ఉన్నాయి. "

**కార్పొరేషన్ రిజర్వేషన్ వివరాలు**

01. జీహెచ్ఎంసీ – జనరల్ మహిళ
02.వరంగల్ – జనరల్
03.నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్ – జనరల్ (మహిళ)
04. మహబూబ్‌నగర్ – బీసీ మహిళ
05. మంచిర్యాల, కరీంనగర్ – బీసీ06. రామగుండం – ఎస్సీ
07. కొత్తగూడెం – ఎస్టీ

బీసీ, మహిళా రాజ్యాధికారం దిశగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీల రిజర్వేషన్ల ఖరారు
బీసీలకు మూడు కార్పొరేషన్లు, 38 మున్సిపాలిటీలు
10 కార్పొరేషన్లలో 5 మహిళలకు కేటాయింపు
జనరల్ మహిళకు జీహెచ్ఎంసీ పీఠం
బీసీ రిజర్వేషన్ డెడికేటెడ్ కమిషన్ సిఫారసుల మేరకు అమలు

## నా శత్రువును బండకేసి కొట్టిన

ఇప్పుడు నాకెవరూ శత్రువులు, రాజకీయ ప్రత్యర్థులు లేరు
నడుము విరిగి ఫామ్ హౌస్ లో పడుకున్న కేసీఆర్ నా శత్రువు కాదు
మారీచుడు, సుబాహుడిని ప్రాజెక్టులను అడ్డుకోమని పంపుతున్నాడు
దెబ్బకు దెబ్బ తీయడమూ బాగా తెలుసు
పేదరికాన్ని తెలంగాణ సరిహద్దు వరకు తరిమడమే నా లక్ష్యం




2

- బీసీ, మహిళా రాజ్యాధికారం దిశగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీల రిజర్వేషన్ల ఖరారు
- జనరల్ మహిళకు జీహెచ్ఎంసీ పీఠం
- బీసీ రిజర్వేషన్ డెడికేటెడ్ కమిషన్ సిఫారసుల మేరకు అమలు
- జనాభా, తాజా జనగణన డేటా ఆధారంగా సీట్ల కేటాయింపు

**వుదయం, మహబూబ్ నగర్ :** పురపాలికల్లో బీసీ, మహిళా రాజ్యాధికారానికి సమయం ఆసన్నమైంది. రాష్ట్రవ్యాప్తంగా 121 మున్సిపాలిటీలు, 10 మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డులు, చైర్పర్సన్, మేయర్ పదవులకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు, అన్‌రిజర్వ్డ్ కేటగిరీలకు సీట్ల కేటాయింపునకు మార్గదర్శకాలను, డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లను ప్రకటించింది. సామాజిక సమీకరణాలు, జనాభా ప్రాతిపదికన ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లను ముందుగా నిర్ణయించి.. అనంతరం లాటరీ పద్ధతిలో మహిళలకు.. బీసీలకు స్థానాలను కేటాయించినట్లు మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ శ్రీదేవి వెల్లడించారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర సర్కార్ శనివారం కీలక నోటిఫికేషన్ జారీ చేసింది. మున్సిపాలిటీల్లో వార్డుల రిజర్వేషన్‌పైనా ప్రభుత్వం నోటిఫికేషన్‌లో మార్గదర్శకాలను పేర్కొంది.

మిగతా 2లో

# మున్నేరు-పాలేరు గ్రావిటీ లింక్

- ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలో 1.38 లక్షల ఎకరాల నీటి స్థిరీకరణకు 50 టిఎంసిలు : రూ.162.57 కోట్ల కేటాయింపు : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పాలేరు రిజర్వాయర్ ఎగువ భాగంలో 40 వేల ఎకరాల ఎన్.ఎస్.పి ఆయకట్టుకు భరోసా ● శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ స్టేజ్ -2 ఆయాకట్టుకు ఆదనపు ప్రయోజనం ● భక్త రామదాసు ఎత్తిపోతల పథకం డి.బి.యం 60 ద్వారా 76,308 ఎకరాల ఆయకట్టుకు అదనపు నీరు ● సూర్యాపేట జిల్లా మోతే ఎత్తిపోతల పథకం కింద 46,712 ఏకరాల ఆయకట్టుకు నీరు ● ప్రాజెక్టు పూర్తి అయితే సాలీనా ప్రభుత్వానికి 120 కోట్ల విద్యుత్ ఖర్చులు ఆదా ● అదనపు నీటితో పాలేరు రిజర్వాయర్ హైడల్ ప్లాంట్ లో 2 మేఘవాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం

● ఆకస్మిక వరదలతో నష్టాలకు చెక్

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** సహజవనరులను వినియోగించడం ద్వారా వరద ప్రమాదాలను నివారించడంతో పాటు ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు సమృద్ధిగా సాగు నీరు అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం మున్నేరు–పాలేరు లింక్ పథకం నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందుకోసం రాష్ట్రప్రభుత్వం రూ.162.57 కోట్లు కేటాయించిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న మున్నేరు–పాలేరు లింక్ కాలువ పొడుగు 9.6 కిలోమీటర్లు కాగా ఇది సెకనుకు 4,500 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకునేల రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు.


ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం, సూర్యాపేట,మహబూబాబాద్ జిల్లాలో 1.38 లక్షల ఎకరాలకు నీటి

మిగతా 2లో

# 'బెంగాల్ లూటీ'

- పేదల కోసం కేంద్రం పంపిస్తున్న నిధులను తృణమూల్ నాయకులు జేబులో వేసుకుంటున్నారు
- అందుచేతనే కేంద్ర పథకాలు ప్రజలకు చేరడం లేదు
- ఏమాత్రం సున్నితత్వం లేని టిఎంసి పాలన
- సుశాసన పాలన అవసరం మాల్దాలో ప్రధాని మోడీ



**వుదయం, జనవరి 17 :** అత్యంత క్రూరమైన, ఏ మాత్రం సున్నితత్వం లేకుండా అధికార తృణమూల్ కాంగ్రెస్ వ్యవహరిస్తోందని, కనుక, పశ్చిమ బెంగాల్‌లో మార్పు తీసుకురావాలని ప్రజలను కోరుతూ శనివారం మాల్దాలో జరిగిన బహిరంగ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల శంఖారావాన్ని పూరించారు.
సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఆయన టిఎంసి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలను గుప్పించారు. బెంగాల్‌లోని ప్రతి పేద కుటుంబం తమదైన స్వంత ఇంటిని కలిగి ఉండాలని తాను కోరుకుంటున్నానని, అలాగే అర్హులైన వారికి ఉచిత రేషన్‌ను, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లాభాలను అందాలని ఆయన అన్నారు. అయితే, రాష్ట్ర స్థాయిలో జరిగే అవినీతి కారణంగా, ఈ లాభాలు పేదలను చేరడం లేదని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం పంపే నగదును టిఎంసీ నాయకులు లూటీ చేస్తున్నారని, తృణమూల్ ప్రభుత్వం తనకే కాక, బెంగాల్ ప్రజలకు కూడా శత్రువుగా మారిందని ప్రధాని అన్నారు. బెంగాల్ భవిష్యత్తును, 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న విస్తృత దార్శనికతో లంకె పెట్టారు. ఒడిషా, త్రిపుర, అస్సాం, బీహార్ వంటి రాష్ట్రాలలో బీజేపీ ఎన్నికల విజయాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు సుశాసన ప్రభుత్వం ఉండాల్సిన సమయం బెంగాల్‌కు ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. ఇటీవలి ఎన్నికల విజయాలను ప్రస్తావిస్తూ, ప్రధాని మోడీ మహారాష్ట్రలో, ముఖ్యంగా ముంబై పౌర సంస్థల ఎన్నికలలో బీజేపీ సాధించిన విజయాన్ని చారిత్రికమని అభివర్ణించారు. ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేస్తూ, ప్రధానమంత్రి జనసమూహంతో ఒక ప్రశ్న–జవాబు కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్పు అవసరం అని తాను అంటానని, దానికి ప్రజలు మాకు బీజేపీ ప్రభుత్వం కావాలి అని సమాధానం చెప్పాలని ఆయన కోరారు.

మిగతా 2లో

# నల్గొండ ఇక అభివృద్ధి కొండ

- ప్రజల కోరిక మేరకు కార్పొరేషన్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికికోసం ఎంత చేసిన తక్కువే ధన్యవాదాలు
- నన్ను ఎంతో ఆప్యాయంగా అక్కున చేర్చుకున్న నల్గొండ ప్రజలు
- నల్గొండ పట్టణాన్ని సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతా
- అభివృద్ధి కోసం 2ఏళ్లలో సుమారు 2000 కోట్లు ఖర్చు చేశా
- అవసరమైతే మరో 2000 కోట్లు తెచ్చేందుకు సిద్ధం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**వుదయం, నల్గొండ:** నల్గొండ మున్సిపాలిటీ నగరపాలక సంస్థగా మారినందున నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం మంత్రి నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో సుమారు 18.7 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.

మిగతా 12లో



# రోహిత్ చట్టాన్ని తీసుకొస్తాం

- రాహుల్ గాంధీ సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ కూడా రాశారు ● సిఎంతో చర్చించి చట్టాన్ని తెస్తాం
- జస్టిస్ ఫర్ రోహిత్ వేముల క్యాంపెయిన్ కమిటీ తో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క
- రోహిత్ వేముల మరణం తరువాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 50 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లపై మోపిన నాన్ బెయిలబుల్ కేసుల నుంచి వారిని విడుదల చేయాలని కమిటీ వినతి

**వుదయం, హైదరాబాద్, జనవరి 17 :** రాష్ట్రంలో వీలైనంత తొందరగా రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ప్రజాభవన్ లో జస్టిస్ ఫర్ రోహిత్ వేముల క్యాంపెయిన్ కమిటీ సభ్యులతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టం తీసుకురావాలంటూ రాహుల్ గాంధీ సైతం సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారని గుర్తు చేశారు, సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించి రోహిత్ చట్టాన్ని తీసుకువచ్చేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని కమిటీకి తెలియజేశారు. కర్ణాటక రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టం కోసం క్యాంపెయిన్ కమిటీ రూపొందించిన ముసాయిదాను కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎంకు అందజేశారు.



మిగతా 2లో



## ఇరాన్ నుంచి భారతీయుల తొలి విమానం

**న్యూఢిల్లీ, జనవరి 17 :** ఖమేనై పాలనకు వ్యతిరేకంగా హింసాత్మక నిరసనలు ప్రారంభమైన తర్వాత ఇరాన్ లో నివసిస్తున్న భారతీయులను తీసుకుని వచ్చిన రెండు విమానాలు గత రాత్రి ఢిల్లీలో దిగాయి.

మిగతా 2లో

## భారీగా ఐపిఎస్‌ల బదిలీ

20 మందికి పోస్టింగ్స్.. 4 గురు ఐఎఎస్ లు



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో భారీగా ఐపీఎస్ ల బదిలీలు జరిగాయి. ప్రభుత్వం. ఏకంగా 20మంది ఐపీఎస్ లను బదిలీ చేసి పోస్టింగ్స్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. 2008 బ్యాచ్ కు చెందిన డా. గజరావు భూపాల్ ను సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ నుంచి బదిలీ చేసి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ – ప్రొవిజనింగ్ అండ్ లాజిస్టిక్స్‌గా నియమించింది. అదనంగా ఐజీ – స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ ఇన్‌చార్జ్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అభిషేక్ మొహంతీ (2011) నార్కోటిక్స్ ను డీఐజీ బ్యూరో నుంచి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీ గా బదిలీ చేసింది. ఆర్. భాస్కరన్ (2012) ను సీఐ సెల్ ఎస్పీ నుంచి డీఐజీ, సీఐ సెల్ – ఇంటెలిజెన్స్ గా బదిలీ చేసింది. జి. చందనా దీప్తి (2012) రైల్వేస్ ఎస్పీ/ డీఐజీ నుంచి ఫ్యూచర్ సిటీ అడిషనల్ కమిషనర్ (అడ్మిన్ & ట్రాఫిక్) గా బదిలీ అయ్యారు.

మిగతా 2లో

# ఇద్దరు పిల్లలను చంపి




**వుదయం, నంద్యాల:** ఇద్దరు పిల్లలను చంపివేసి తల్లి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన శనివారం నాడు నంద్యాలలో చోటు చేసుకుంది. మృతులను మల్లిక (26), ఇషాన్ సాయి(2), పరిమిత(7 నెలలు). స్థానిక లలితా నగర్‌కు చెందిన ఉదయ్ కిరణ్‌కు.. ఎన్జీవో కాలనీకి చెందిన మల్లికతో ఏడేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. కొన్నేళ్ల నుంచి భార్యభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. నిన్న రాత్రి కూడా గొడవ జరిగినట్లు సమాచారం. అనంతరం పిల్లలను తీసుకుని గదిలోకి వెళ్లి మల్లిక తలుపు వేసుకుంది. తర్వాత పిల్లలను చంపి తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఉదయం గది తలుపులు బద్దలు కొట్టి చూడగా.. ముగ్గురూ విగత జీవులుగా పడి ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




# బరిలో ఎంఐఎం

- అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధం
- ఎవరు... ఎవరికి బీ టీమ్? ఇప్పుడు తెలుస్తుంది
- అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది
- ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో త్వరలోనే జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని దారుస్సలాంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంఐఎం టికెట్ల కోసం ఆశావహులంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో ఇప్పటికే పార్టీ నేతలకు సూచనలు ఇచ్చామని చెప్పారు.



విషయంలో కసరత్తు కూడా మొదలైందన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ విషయంలో ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దన్నారు.

మిగతా 2లో

# సాయిరెడ్డికి ఈడీ నోటీసులు

**వుదయం, అమరావతి:** మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. మద్యం కుంభకోణం కేసు దర్యాప్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విచారణకు గతంలో విజయసాయిరెడ్డి హాజరై పలు అంశాలను వెల్లడించారు. ఈ కేసు విషయంలో రెండుసార్లు మీడియా ముందుకు వచ్చారు. గత ఏడాది ఏప్రిల్ 22న సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా తాను ఈ కేసులో విజిల్ బ్లోయర్ అంటూ పోస్టు పెట్టారు.



## ‘బెంగాల్ లూటీ’

**మొదటి పేజీ తరువాయి..**

కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అడ్డుకుంటోందని ప్రధాని మోదీ ఆరోపించారు. ఆయుష్మాన్ భారత్‌ను అనుమతించని రాష్ట్రం బెంగాల్ అని, తన పథకం ద్వారా పేద ప్రజలు లబ్ధి పొందకుండా టీఎంసీ నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. అటువంటి క్రూరమైన ప్రభుత్వానికి వీడ్కోలు పలకాల్సిన సమయం ఆసన్నమైందని మోదీ చెప్పారు. స్థానిక సమస్యలను పట్టి చూపుతూ, మాల్దాలో పరిశ్రమలు లేకపోవడంతో మాల్దా, ముర్షిదాబాద్ ప్రజలు ఉపాధి కోసం వలస వెళ్లవలసి వస్తోందని ప్రధాని అన్నారు. మామిడి రైతులు కూడా మమతా బెనర్జీ ప్రభుత్వ విధానాల వల్ల నష్టపోయారని, ముఖ్యంగా వరదల సమయంలో భారీ స్థాయిలో నిర్లక్ష్యం జరిగిందని ఆరోపించారు. గంగ, ఫులహార్ నదులలో కోతకారణంగా వందలాది ఇళ్లు కొట్టుకుపోయాయని, రక్షణ గోడ కోసం ప్రజలు ప్రార్థిస్తున్నప్పటికీ, టీఎంసీ వారి బాధలను పట్టించుకోలేదని మోదీ అన్నారు. కాగ్ నివేదికను ప్రస్తావిస్తూ, కేంద్రం పంపిన వరద సహాయక నిధులు లబ్ధిదారులకు చేరలేదని, బదులుగా అవి లూటీకి గురయ్యాయని ఆరోపించారు.

బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మరుక్షణం, టీఎంసీ చేపట్టిన అన్ని పనులను నిలిపివేసి, ఈ ప్రాంతంలో వరదలకు శాశ్వతమైన పరిష్కారాన్ని తీసుకువస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే, మాల్దాలో ప్రాచుర్యం పొందిన మామిడి రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తామని వాగ్దానం చేస్తూ, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరిన్ని కోల్డ్ స్టోరేజ్ కేంద్రాల సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని నూతన ఎత్తులకు తీసుకువెళతామన్నారు.

## తొలి స్లీపర్ వందే భారత్

**మొదటి పేజీ తరువాయి..**

ప్రధాన లక్షణాలు అమృత్ భారత్ రైలు జనవరి 1, 2024న వాణిజ్య సేవలలోకి ప్రవేశించింది. ఈ రైలుకు రెండు ఆ చివర, ఈ చివర లోకోమోటివ్ ఇంజన్లు ఉంటాయి. ఇవి గంటకు 110 నుంచి 130 కిమీల వేగంతో నడుస్తాయి. ఈ రైలుకు 22 కోచ్‌లు ఉంటాయి. ప్రతి కోచ్‌లోనూ నాలుగు టాయిలెట్లు ఉంటాయి, రెండు ఇండియన్ రకం, మరో రెండు వెస్ట్రన్ రకం. మరుగుదొడ్డు, ఎలక్ట్రికల్ కంపార్ట్ మెంట్లలో ఏరోసోల్ ఆధారిత అగ్నిమాపక వ్యవస్థలు ఏర్పాటు చేశారు. ప్రతి బెర్తుకు ఛార్జింగ్ సౌకర్యం (ఎ రకం, సి రకం) ఉంటాయి. వీటితో పాటుగా మొబైల్ హోల్డర్ల సదుపాయం కూడా ప్రయాణీకులకు కల్పించారు.

## రిపబ్లిక్ డేకి అప్రమత్తం

**మొదటి పేజీ తరువాయి..**

జనవరి 26న గణతంత్ర దినోత్సవ పరేడ్ సందర్భంగా భద్రతా చర్యలను దృష్టిలో ఉంచుకుని, ఉత్తర జిల్లా పోలీసులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న, రద్దీగా ఉండే ప్రదేశాలలో వరుస మాక్ డ్రిల్స్ నిర్వహించారు. వివిధ భాగస్వాములు, ఏజెన్సీల సన్నద్ధత, ప్రతిస్పందన సమయాన్ని తనిఖీ చేయడానికి ఈ కార్యాచరణ చేపట్టారు. జనవరి లో జరిగిన కార్యక్రమంలో ఉత్తర జిల్లా పోలీసులు మాక్ డ్రిల్ విన్యాసాలను ఎర్రకోట, ఐఎస్‌బీటీ కశ్మీర్ గేట్, చాందినీ చౌక్, ఖరీ బోలీ, సదర్ బజార్, మెట్రో స్టేషన్లు సహా ఉత్తర ఢిల్లీ వ్యాప్తంగా ఉన్న సున్నితమైన ప్రాంతాలలో నిర్వహించారు. ఈ డ్రిల్లులను తీవ్రవాద వ్యతిరేక చర్యలను పెంచేందుకు, సంభావ్య తీవ్రవాద సంబంధ ఘటనల సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని ప్రజలను, ఏజెన్సీలను మేల్కొలిపేందుకు ఈ డ్రిల్స్ లక్ష్యం. గణతంత్ర దినోత్సవ వేడుకలలో కనీసం 30 టాబ్లూలు భారతదేశ సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని, అభివృద్ధి విజయాలను కర్తవ్య పథ్‌పై ప్రదర్శించనున్నాయి.

## ఇరాన్ నుంచి భారతీయుల తొలి విమానం

**మొదటి పేజీ తరువాయి..**



కాగా, ఇవి వారిని అక్కడ నుంచి కాపాడి తీసుకువచ్చే ప్రక్రియలో భాగం కావు ఈ విమానాలు. ఇవి సాధారణంగా జరుగుతున్న దేశాల మధ్య తిరిగేవే. అయితే, అత్యవసర పరిస్థితులు ఏర్పడితే స్పందించేందుకు భారత్ ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. ఇంతకు ముందే అవసరం లేకుండా ఇరాన్‌కు ప్రయాణించవద్దంటూ పౌరులను భారత ప్రభుత్వం అప్రమత్తం చేసిన విషయం విదితమే. పెరుగుతున్న ఉద్రిక్తతల నడుమ ఇరాన్ ఎయిర్ స్పేస్‌ను కొద్ది సమయం మూసివేయడంతో భారత్ నుంచి వెళ్లే విమానాలకు జనవరి 15న కొంత ఇబ్బంది ఏర్పడింది. కాగా, ఇప్పుడు పరిస్థితులు సాధారణ స్థితికి వస్తున్నట్టుగా కనిపిస్తున్నప్పటికీ, ఇరాన్ నుంచి విమానాల రాకపోకలు ప్రారంభం కావడంతో తిరిగి వచ్చేందుకు పలువురు భారతీయులు నిశ్చయించుకున్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన పౌరులు ఈ సంక్షోభ సమయంలో తోడ్పాటును అందించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెహ్రాన్‌లోని భారతీయ ఎంబసీ సూచనలను, సలహాలను జారీ చేయడమే కాకుండా, ఇరాన్ నుంచి భారతీయ యాత్రికులు, పర్యాటకులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలను తిరిగి పంపేందుకు వారితో టచ్‌లో ఉంది. ఇలా ఉండగా, ఇరాన్ నుంచి తిరిగివచ్చిన ఒక ఎంబీబీఎస్ విద్యార్థిని, తాను ప్రదర్శనలను గురించి విన్నానే తప్ప ప్రత్యక్షంగా చూడలేదని, అయితే ఇంటర్నెట్ సేవలు లేవని పేర్కొంది. ఒక నెల రోజుల పాటు ఇరాన్‌లో ఉన్న భారతీయుడు మాత్రం, తాను గత రెండు వారాలుగా సమస్యలను ఎదుర్కొంటున్నానని తెలిపాడు. మేం బయటకు వెళ్లినప్పుడు నిరసనకారులు మా కారు ఎదుటకు వచ్చి, కొద్ది ఇబ్బంది పెట్టేవారు. పైగా ఇంటర్నెట్ లేదు. దీని కారణంగా, మేం మా కుటుంబాలకు మా బాగోగుల గురించి చెప్పలేకపోయాం. ఇది మమ్మల్ని కొద్ది ఆందోళనకు గురి చేసింది, కనీసం ఎంబసీని కూడా కాంటాక్ట్ చేయలేకపోయామని వివరించాడు. పని కోసం ఇరాన్ వెళ్లిన ఒక ఎలక్ట్రికల్ ఇంజనీర్ మాత్రం, ఇప్పుడు పరిస్థితి మెరుగుపడిందని, కానీ ఉన్న కొద్ది కాలంలో తాను ఎదుర్కొన్న సమస్య నెట్‌వర్క్‌కు సంబంధించిన ఇబ్బందులని తెలిపాడు. ప్రజలు ఆందోళనలో ఉన్నారు, కానీ ఇప్పుడు తెహ్రాన్‌లో పరిస్థితి సాధారణమైంది. ప్రదర్శనలు ప్రమాదకరంగా జరిగాయి, అగ్ని, కాల్పులు జరిగాయి. అయితే, ప్రభుత్వాన్ని సమర్థిస్తున్న వారితో పోలిస్తే నిరసనకారులు తక్కువమందే అని మరొకరు అన్నారు. విద్యార్థులను వెనక్కి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చేసిన కృషిని అభినందించారు.

గత డిసెంబర్‌లో ఇరాన్‌లో అలీ ఖమేనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ నిరసనలు, ప్రదర్శనలు ప్రారంభం కావడం, వాటిని హింసాత్మకంగా అణచివేయడంతో గత రెండు వారాలలో దాదాపు 3000 మంది ప్రాణాలు కోల్పోవడంతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ ప్రభుత్వానికి మధ్య బెదిరింపులు, హెచ్చరికలు జారీ కావడం, సైనిక దాడుల గురించి ఇరాన్ ప్రభుత్వం ఆందోళనలను వ్యక్తం చేయడం జరిగింది. ఇస్లామిక్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా ట్రంప్ తన కఠిన వైఖరిని మార్చుకోవడంతో పరిస్థితి కొద్దిగా మెరుగుపడినట్టు కనిపిస్తోంది. ఇరాన్‌లో దాదాపు 9వేల మంది భారతీయులు ఉన్న నేపథ్యంలో అక్కడి పరిస్థితులను భారత్ సన్నిహితంగా పరిశీలిస్తోంది.

## నలుగురు ఐఏఎస్‌లు బదిలీ

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రంలో నలుగురు ఐఏఎస్ లు బదిలీ అయ్యారు. ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శిగా పని చేస్తున్న 2013 బ్యాచ్‌కు చెందిన కె.హరిత.. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీ అయ్యారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం జేడీగా విధులు నిర్వర్తిస్తున్న కె.నిఖిల (2015) మత్స్యశాఖ డైరెక్టర్‌గా, కె.వెంకటేశ్ ధోత్రె (2017) విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శిగా, గవర్నర్ వద్ద జాయింట్ కార్యదర్శిగా పని చేస్తున్న జె.భవాని శంకర్ యాదగిరిగుట్ట ఈవోగా బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

## భారీగా ఐపీఎస్‌ల బదిలీ

**మొదటి పేజీ తరువాయి..**

టి. అన్నపూర్ణ (2013) విజిలెన్స్ ఎస్పీ నుంచి సైబరాబాద్ డీసీపీ (అడ్మిన్)గా బదిలీ అయ్యారు. బి.కె. రాహుల్ హెగ్డే (2014) హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ నుంచి ట్రాఫిక్–3 డీసీపీ గా బదిలీ అయ్యారు. కె. అపూర్వా రావు (2014) ఈస్ట్ జోన్ డీసీపీ నుంచి ఇంటెలిజెన్స్ ఎస్పీగా బదిలీ అయ్యారు. బాల స్వామి (2018) ఈస్ట్ జోన్ డీసీపీ నుంచి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆర్. వెంకటేశ్వర్లు (2018) ట్రాఫిక్–3 డీసీపీ నుంచి సీఐడీ ఎస్పీ గా బదిలీ అయ్యారు. ఎస్. చైతన్య కుమార్ (2020) సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ నుంచి క్రైమ్స్ డీసీపీ, హైదరాబాద్ కు బదిలీ అయ్యారు. అవినాష్ కుమార్ (2021) అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్), కొత్తగూడెం నుంచి ట్రాఫిక్–1 డీసీపీ, హైదరాబాద్ కు బదిలీ అయ్యారు. కాజల్ (2021) ఉట్నూర్ ఏఎస్పీ నుంచి ట్రాఫిక్–2 డీసీపీ, హైదరాబాద్ కు బదిలీ అయ్యారు. శేషాద్రిని రెడ్డి (2021) జగిత్యాల అడిషనల్ ఎస్పీ నుంచి ట్రాఫిక్–2 డీసీపీ, సైబరాబాద్ కు బదిలీ అయ్యారు. కంకనాల రాహుల్ రెడ్డి (2021) భువనగిరి ఏఎస్పీ నుంచి ట్రాఫిక్–1 డీసీపీ, మల్కాజ్‌గిరికి బదిలీ అయ్యారు. శివమ్ ఉపాధ్యాయ (2021) ములుగు అడిషనల్ ఎస్పీ నుంచి ట్రాఫిక్ డీసీపీ, ఫ్యూచర్ సిటీకి బదిలీ అయ్యారు. శ్రీనివాసులు, రంజన్ రాథన్ కుమార్, శ్యామ్ సుందర్, పి. అశోక్, ఎ. బాలకోటిలు బదిలీ అయ్యారు

## రోహిత్ చట్టాన్ని తీసుకొస్తాం



**మొదటి పేజీ తరువాయి..**

రోహిత్ వేముల కేసును పారదర్శకంగా విచారణ జరిపించాలని, న్యాయం చేయాలని కోరారు. రోహిత్ వేముల మరణం తర్వాత యూనివర్సిటీలో 50 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్ల పైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదయ్యాయి వీటినుంచి వారికి విముక్తి కల్పించాలని కోరారు. కర్ణాటక రాష్ట్రం తరహాలోనే తెలంగాణలోనూ రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని కోరారు.

**కర్ణాటక ప్రతినిధుల తరపున..**

హులికుంటే మూర్తి – సీనియర్ అంబేద్కరివాది నాయకుడు, ఉపన్యాసకుడు, కర్ణాటక. డా. ఆశ్నా సింగ్ – అసిస్టెంట్ ప్రొఫెసర్, నేషనల్ లా యూనివర్సిటీ – బెంగళూరు. వి. మృదుల – అడ్వకేట్, కర్ణాటక రాహుల్ – ఏఎస్ఏ , జీకేవీకే – బెంగళూరు.

**‘జస్టిస్ ఫర్ రోహిత్ వేముల’ ఉద్యమం తరపున..**

రాధికా వేముల, రాజా వేముల, ప్రొఫెసర్ భాంగ్య భుక్య – యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్. ప్రొఫెసర్ సౌమ్యా దేచమ్మ – యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ప్రొఫెసర్ తిరుమల్ – యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ప్రొఫెసర్ రత్నం – యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, వి. రఘునాథ్ – నియమిత సీనియర్ అడ్వకేట్, తెలంగాణ హైకోర్టు, డా. దోంత ప్రశాంత్, తిరుపతి – ఏఎస్ఏ, హెచ్‌సీయూ, వెన్నెల – ఏఎస్ఏ, హెచ్‌సీయూ పాల్గొన్నారు.

## మున్నేరు–పాలేరు గ్రావిటీ లింక్

**మొదటి పేజీ తరువాయి..**




గ్రావిటీ లింక్ స్థిరీకరణతో పాటు పాలేరు రిజర్వాయర్ ఎగువ భాగంలోని 40 ఎకరాల ఎస్. ఎస్.పి ఆయకట్టుకు నీటి భద్రత లభిస్తుందని ఆయన వెల్లడించారు. మున్నేరు నది నుంచి ప్రతి ఏటా వచ్చే వరద నీటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు వృథాగా పోతున్న సుమారు 50 టీఎంసీల నీటితో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంకురార్పణ చుట్టిందన్నారు. ఇప్పటి వరకు ఈ నీరు వృథాగా సముద్రంలో కలుస్తుందని చెప్పారు.

ఆ వృథాను అరికట్టడంతో పాటు ఆ నీటిని సద్వినియోగం చేసుకోవడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. దానికి తోడు ఖమ్మం జిల్లాలో మున్నేరు నుండి వస్తున్న నీటితో సంభవిస్తున్న నష్టాన్ని నివరించందుకు ప్రభుత్వ నిర్ణయం దోహద పడుతుందన్నారు. మున్నేరు నది వరద జలాలతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ముల్కనూర్ గ్రామంలోనీ చెక్ డ్యామ్ ద్వారా నీరు మళ్లించి నిర్మించే మున్నేరు–పాలేరు లింక్ పథకంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ స్టేజ్–2 ను బలోపేతం చేయడంతో పాటు పాలేరు రిజర్వాయర్ ద్వారా భక్త రామదాసు ఎత్తిపోతల పథకం కింద ఉన్న డి.బి.యం 60ద్వారా ఖరీఫ్ సాగుకు 70,308 ఎకరాల ఆయకట్టుకు అదనపు నీటి లభ్యత చేకూరుతుందని ఆయన తెలిపారు. అదే విదంగా సూర్యాపేట జిల్లాలోని మోతే ఎత్తిపోతల పథకం ద్వారా డి.బి.యం – 71 కింద ఉన్న 46,712 ఎకరాల భూమికి నిరంతరం సాగునీటిని అందించవచ్చన్నారు. ఈ ప్రాజెక్టుతో కేవలం సాగునీరు మాత్రమే కాకుండా ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలో తాగు నీటి అవసరాల కోసం మిషన్ భగీరథ పథకానికి 4.70 నీటిని కేటాయిస్తున్నట్లు ఆయన వివరించారు. అన్నింటికీ మించి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా సీతారామ ప్రాజెక్ట్ కు వినియోగించేందుకు వినియోగిస్తున్న విద్యుత్ చార్జీల కోసం రాష్ట్ర ప్రభుత్వం సాలీనా చెల్లిస్తున్న విద్యుత్ చార్జీల భారం నుండి తప్పించుకోవడంతో పాటు అదనపు నీటితో పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న హైడల్ ప్లాంట్ లో 2 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. మొత్తంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా మున్నేరు ఉగ్రరూపం దాల్చిన ప్రతి సమయంలో అతలాకుతలం అయ్యే ప్రాంతాల ప్రజలకు ఇకపై ఎలాంటి ఇబ్బంది కలగదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## నా శత్రువును బండకేసి కొట్టిన

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

ప్రస్తుత రాష్ట్ర రాజకీయాల్లో తనకెవరూ శత్రువులు లేరని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 2023కు ముందు రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న వారిని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించామన్నారు. నా శత్రువు అనుకున్న వారిని 2023 బండకేసి కొట్టానని చెప్పిన సీఎం.. . 2024 గుండు సున్న ఇప్పించినట్లు వెల్లడించారు. తర్వాత జరిగిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్, సర్పంచ్ ఎన్నికల్లో తిరుగులేని శక్తిగా అవతరించామన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఆయన నడుము విరిగి ఫామ్ హౌస్ లో పడుకుంటే ఆయనను నా శత్రువు అని నేను ఎలా అనుకుంటానన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. అక్కడి నగర పాలక సంస్థ పరిధిలో ఎం.వి.ఎస్ డిగ్రీ,పి.జి కళాశాలలో నిర్వహించిన బహిరంగ సభలో రూ. వెయ్యి కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన ఇళ్లలోనే వాళ్లు ఓట్లు అడగాలి, ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊర్లలోనే మేం ఓట్లు అడుగుతామని గత అసెంబ్లీ ఎన్నికల్లోనే బీఆర్ఎస్ కు తాను సవాల్ విసిరానని సీఎం చెప్పారు. ప్రజలు సైతం ఒకటికి రెండు సార్లు ఆలోచించి తమ ఓటును వినియోగించుకున్నారని చెప్పారు. అక్షరాస్యత లేకపోవడం, పేదరికం, మహిళలకు, విద్యకు అన్యాయం చేసే వారే తనకు శత్రువు అన్న సీఎం.. పేదరికాన్ని తెలంగాణ సరిహద్దు వరకు తరిమడమే తన లక్ష్యం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పాలమూరును అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గత పాలకులు ప్రాజెక్టుల పేరు మీద రూ. 23 వేల కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. పంగంబండ వద్ద బండ పగలగొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్టు కూడా సాధించలేదని దుయ్యబట్టారు. నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారని, పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని విమర్శించారు.

**పాలమూరుకు ఏం చేశారు..?**

మీరు మంజూరు చేసిన ప్రాజెక్టు ఒక్కటైనా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉందా అని సీఎం రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కు సవాల్ విసిరారు. కాంట్రాక్టర్లకు రూ. వేల కోట్లు ఇచ్చారన్న సీఎం. ఉద్ధండాపూర్ రైతులకు పరిహారం ఇచ్చి భూసేకరణ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డ అయిన తాను సీఎం కావడం బీఆర్ఎస్ నాయకులకు కడుపు మంటగా ఉందన్నారు. అందుకే తాను ఆదిలాబాద్ జిల్లాలో చనాకా–కొరాటా పంప్‌హౌస్, సదర్మాట్ బ్యారేజీ ప్రారంభిస్తే తాము సిద్ధం చేసిందాన్ని రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నారని ఓ మారీచుడు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. దేవతలు యజ్ఞాలు, యాగాలు చేస్తుంటే వాటిని శుక్రాచార్యుడి శిష్యులు మారీచుడు, సుబాహుడు అడ్డుతగిలినట్లు ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడు శుక్రాచార్యుడిగా ఉండి ఫామ్ హౌస్ లో ఉంటూ బావబామ్మర్ది ముసుగులో మారీచుడు, సుబాహుడిని ప్రాజెక్టులను అడ్డుకోమని పంపుతున్నాడని దుయ్యబట్టారు. మారీచుడు మాయ లేడీ రూపం లో వస్తే రాముడి బాణానికి బలైనట్లు ఇలాంటి రాక్షసులను కట్టిపడేసే శక్తి పాలమూరు బిడ్డకు ఉందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మంచోళ్లను, మనవాళ్లను గెలిపించాలన్నారు. మంత్రులతో కలిసి పని చేసేవారిని గెలిపించుకోవాలని సూచించారు.




**విద్యారంగమే తొలి ప్రాధాన్యం..**

విద్యారంగ అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అన్నారు. అందుకే ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంలర్స్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఐఐఐటీతో పాటు ఇంజినీరింగ్, లా, మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. యూపీఎస్సీ (సివిల్స్) రాసేవారిని ప్రోత్సహించేందుకు మెయిన్స్, ఇంటర్వ్యూలకు ఎంపికైన యువతకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ఇవన్నీ ప్రపంచంతో పోటీ పడాలన్న ఉద్దేశంతో చేస్తున్నామన్న రేవంత్ రెడ్డి . ఎంత ఎదిగినా కన్న తల్లిదండ్రులను, పుట్టిన ఊరును మరవద్దని విద్యార్థులకు హితవు పలికారు. రేపటి మీ భవిష్యత్తు చదువు పైనే ఆధారపడి ఉందనే విషయాన్ని గ్రహించాలన్నారు. దేశంలో ఏ మూలకు వెళ్లినా తెలంగాణకు గుర్తింపు, గౌరవం తీసుకురావాలనీ అనుకున్న లక్ష్యాన్ని సాధించి సమాజానికి ఆదర్శవంతంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, ఎం పి మల్లు రవి, డీకే అరుణ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నల్గొండ ఇక అభివృద్ధి కొండ

**మొదటి పేజీ తరువాయి..**



అనంతరం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ పట్టణాభివృద్ధికి ఇప్పటివరకే సుమారు రెండువేల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అమృత్–2 కింద 216 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నూతన ఎస్ టి పి నిర్మాణ పనులు జరుగుతున్నాయని ,అలాగే 56 కోట్ల 75 లక్షలతో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కొత్తగా 12 ట్యాంకులు , తాగునీటి పైప్లైన్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని, 53 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని, 109 కోట్ల రూపాయలతో ఎస్ డిఎఫ్ నిధులతో వరద కాలువల నిర్మాణం, శ్మశాన వాటికల అభివృద్ధి పనులు, అంతర్గత రహదారుల పనులు కొనసాగుతున్నాయని ,మరో 14 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో బస్టాండ్ నుంచి మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియం వరకు బిటి రోడ్డు పనులు జరుగుతున్నాయని, 18 కోట్ల టీయూఎఫ్ ఐ డి సి నిధులతో డిఈఓ ఆఫీస్ నుంచి మిర్యాలగూడ రోడ్డు వరకు, 545కోట్లతో బైపాస్, 565 పానగల్ చాయ సోమేశ్వర దేవాలయం నుంచి ఎస్ ఎల్ బి సి కాలనీ వరకు రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. 260కోట్ల ఆర్ అండ్ బి నిధులతో ఎస్ఎల్బీసీ మెడికల్ కాలేజ్ నుంచి అద్దంకి రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టామని, అలాగే పట్టణంలో ఐదు సబ్ స్టేషన్లు మంజూరు చేయించామని, ఇటీవల నాలుగు సబ్ స్టేషన్‌ల శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. నల్గొండ నుంచి మునుగోడు రోడ్డు, ధర్వేశిపురం రోడ్డు, ముశంపల్లి రోడ్డు డబుల్ రోడ్ 100 కోట్ల రూపాయలతో పనులు 70 శాతం పూర్తి చేశామని, నల్గొండ నుంచి గుండపల్లి, కురంపల్లి వరకు 60 కోట్ల రూపాయల రోడ్డు పనులు 70% పూర్తయిందని చెప్పారు. 25 కోట్ల నాక్ బిల్డింగ్ 90% పూర్తి అయిందని, 40 కోట్లతో నర్సింగ్ కాలేజీ శంకుస్థాపన చేశామని, సంవత్సర కాలంలోనే క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభించామని, 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు ఎస్ ఎల్ బి సి వద్ద పురోగతిలో ఉన్నాయని, రూ.250 కోట్ల రూపాయలతో మహాత్మా గాంధీ యూనివర్సిటీలో కొత్త బిల్డింగ్‌లతోపాటు, కొత్త కోర్సులు బి ఫార్మసీ, ఎల్ఎల్బి తీసుకువచ్చామని, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు సెట్విన్ స్థాపించామని, 24 గంటలు నల్గొండ కార్పొరేషన్‌లో ప్రతిరోజు కృష్ణా న్నీటిని సరఫరా చేసేందుకు 125 కోట్ల రూపాయల డి పి ఆర్ తో ప్రభుత్వ మంజూరుకు పంపించామని, అలాగే 140 కోట్ల రూపాయలతో లతీఫ్ సబ్ దర్గా, బ్రహ్మంగారి గుట్టకు ఘాట్ రోడ్ మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని, మార్చి లోపు ఈ పనులు పూర్తవుతాయని తెలిపారు.

నాలుగు కోట్ల ఎన్సిఏపీ నిధులతో పట్టణంలో పార్కుల అభివృద్ధి, మీడియన్ ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, కోటి 43 లక్షలతో మాన్యం చెల్క అర్బన్ ప్రైమరీ సెంటర్ కు నూతన భవనం నిర్మిస్తున్నామని, పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన ఆహారం అందించేందుకు కోటి రూపాయలతో ఎన్ హెచ్ ఎం నిధులతో ఫుడ్ స్ట్రీట్ అభివృద్ధి చేశామని, మున్సిపాలిటీలోని సాధారణ నిధుల ద్వారా 55 కోట్లతో వివిధ పనులు చేశామని, 15వ ఆర్థిక సంఘం కింద రూ.2 కోట్ల 24 లక్షలతో మున్సిపాలిటీకి అవసరమైన జెసిబిలు, ట్రాక్టర్లు కొనుగోలు చేశామని, కోటి 30 లక్షల సబ్ ప్లాన్ ద్వారా పట్టణంలో 16 వార్డులలో పనులు మొదలుపెట్టామని, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఐదు కోట్ల రూపాయలతో లాప్రోస్కోపిక్, చిన్నపిల్లల వర్మర్ కోసం వసతులు కల్పించామని, ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో 10 కోట్ల రూపాయలతో బొట్టు గూడా ప్రైమరీ పాఠశాలను, హైస్కూల్‌ను ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో డిజిటల్ క్లాస్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

నల్గొండ మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్ అయినందున కేంద్రం ద్వారా నేరుగా నిధులు వచ్చేందుకు అవకాశం ఉందని, అందువల్ల పట్టణ ప్రజలు సామరస్యంతో పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేలన్నదే తన ధ్యేయమని, హైదరాబాద్ కు సమాంతరంగా నల్గొండను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, ఎస్ ఎల్ బి సి టన్నెల్ ను పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు.

ఈ సందర్భంగా మంత్రి పట్టణంలోని వీటి కాలనీ, చింతల్ పార్క్, దేవరకొండ రోడ్డు, సావర్కర్ నగర్, పాలిటెక్నిక్, తదితర ప్రాంతాలలో 18 కోట్ల 70 లక్షలతో చేపట్టనున్న పార్కులు, రహదారులు, బిటి రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్లు, తాగునీటి సరఫరా తదితర పనులకు శంకుస్థాపనలు చేశారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి, ప్రజారోగ్య సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు హఫీజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ పరుశురాం, ఇతర అధికారులు ,ప్రజా ప్రతినిధులు మంత్రి వెంట ఉన్నారు.

## అభివృద్ధి శూన్యం.. విధ్వంసం నిరంతరం

### సేవ్ సికింద్రాబాద్ ర్యాలీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**



అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... గత రెండేళ్లలో నగరంలో ఒక్క ఇటుక కూడా పెట్టలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో పది జిల్లాలను 33 జిల్లాలుగా మార్చారని గుర్తు చేశారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం వాటిని మళ్లీ కుదించాలని చూస్తున్నారన్నారు. ఇది ప్రజలకు ఇబ్బందికరమని పేర్కొన్నారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ సాధన కోసం శనివారం చేపట్టిన శాంతి ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. చారిత్రక జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని చెప్పారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో సికింద్రాబాద్ తన ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పుస్తకాల్లో చదువుకున్న తుగ్లక్ పాలనను నేడు రేవంత్ రెడ్డి రూపంలో చూస్తున్నామని చెప్పారు. అధికార చిహ్నాల మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను తొలగించడం వంటి చర్యల వల్ల ప్రజలకు వచ్చే లాభం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు శాంతియుతంగా చేపట్టిన ర్యాలీని ప్రభుత్వం భగ్నం చేయడం అన్యాయమని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటి వరకు శాంతి ర్యాలీకి అనుమతినిచ్చి, తెల్లవారేసరికి వేలాది మంది కార్పొరేటర్లను, నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు. ఇది ప్రజాస్వామ్యమా లేక నియంతృత్వమా..? రాహుల్ గాంధీ ఈ అరాచక పాలనపై స్పందించాలని కేటీఆర్ అన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్న కేటీఆర్.. రాజ్యాంగబద్ధంగా కోర్టును ఆశ్రయించి మరీ ‘శాంతి ర్యాలీ’ని నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సికింద్రాబాద్‌ను ప్రత్యేక జిల్లాగా మారుస్తామని హామీ ఇచ్చారు.

## బిసిలు, మహిళలు గోపురాలు

**మొదటి పేజీ తరువాయి..**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు సీట్ల కేటాయింపుపై స్పష్టమైన మార్గదర్శకాలు ప్రకటించింది. మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించకూడదనే రాజ్యాంగ మార్గదర్శకాలను పాటించినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ రిజర్వేషన్ల ప్రకారం మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించనున్నారు. మొత్తం 10 కార్పొరేషన్లలో 5 మహిళలకు కేటాయించడం ద్వారా మహిళా ప్రాతినిధ్యానికి పెద్దపీట వేశారు. ప్రధాన నగరాల్లో మేయర్ పదవుల రిజర్వేషన్లు ఆసక్తికరంగా మారాయి. ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ జనరల్ మహిళకు కేటాయించడం గమనార్హం. అలాగే కొత్తగూడెం కార్పొరేషన్ ఎస్టీ (జనరల్)కి కేటాయించారు. రామగుండం– ఎస్సీ (జనరల్), మహబూబ్‌నగర్– బీసీ (మహిళ), మంచిర్యాల– బీసీ (జనరల్), కరీంనగర్– బీసీ (జనరల్)కు కేటాయించారు. 121 మున్సిపాలిటీల్లో 5 ఎస్టీ, 17 ఎస్సీ, 38 బీసీలకు కేటాయించారు. నేడు మేడారం లో జరగనున్న కేబినెట్ భేటీలో మున్సిపల్ ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమంటూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం నివేదిక ఇవ్వనుంది. ఈ నెల 20వ తేదీ నుంచి ఎప్పుడైనా పురపోరుకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.

**మున్సిపాలిటీల్లో బీసీల జోరు...**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీ రిజర్వేషనర్లలో బీసీలకు పెద్దపీట వేశారు. మొత్తం బీసీలకు 38 మున్సిపాలిటీలు కేటాయించారు. ఇందులో బీసీ మహిళలకు 19 కేటాయించింది. బీసీ మహిళలకు రిజర్వ్ అయిన కొన్ని ప్రధాన మున్సిపాలిటీలలో.. ఇల్లందు, జగిత్యాల, కామారెడ్డి, బాన్సువాడ, మెదక్, ములుగు, దేవరకొండ, గజ్వేల్, దుబ్బాక, పరిగి, నర్సంపేట, కాగజ్ నగర్, దేవరకద్ర, చెన్నూరు, కొల్లాపూర్, అచ్చంపేట, ఆలేరు, ఆత్మకూరు, కొత్తకోట ఉన్నాయి. జనగాం, భూపాలపల్లి, నాగర్ కర్నూలు, తాండూరు, హుజూర్ నగర్, సిద్దిపేట సహా మరికొన్ని మున్సిపాలిటీలు బీసీ జనరల్ ఉన్నాయి.

**వ్యూహాలకు పదును..**

రిజర్వేషన్ల ప్రకటనతో ఆయా నియోజకవర్గాల్లోని రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. 50 శాతం రిజర్వేషన్ల అమలుతో మున్సిపల్ పీఠాలపై మహిళల ఆధిపత్యం పెరగనుంది. రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన చోట అభ్యర్థులు ఇప్పటికే ప్రచారానికి సిద్ధమవుతుండగా, అనుకూలించని చోట తమ అనుచరులను లేదా కుటుంబ సభ్యులను రంగంలోకి దించేందుకు నేతలు ప్లాన్ చేస్తున్నారు. దీంతో పాటు బీసీలకు గణనీయమైన సంఖ్యలో మున్సిపాలిటీలు కేటాయించడం ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపనుంది. ఓటర్ల జాబితా కూడా సిద్ధం కావడంతో ఒకటి, రెండు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. దీంతో తెలంగాణ పురవీధులన్నీ ఎన్నికల ప్రచారంతో హోరెత్తనున్నాయి.

**ఎన్నికల సంఘం సిద్ధం..**

రిజర్వేషన్ల ప్రకటన తర్వాత రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు శరవేగంగా సిద్ధమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లోని ఆరు కార్పొరేషన్లు, 366 డివిజన్లు, 117 మున్సిపాలిటీలు, 2 వేల 630 వార్డుల్లో తుది ఓటర్ల జాబితాలను ఇప్పటికే ప్రచురించింది. వీటన్నింటిలో కలిపి పురుష ఓటర్లు 25,62,369 ఉండగా, మహిళలు 26,80,14 మంది, థర్డ్ జెండర్లు 640 ఓటర్లు ఉన్నట్లు ఎస్ఈసీ వెల్లడించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 8,195 పోలింగ్ కేంద్రాలను ఖరారు చేసింది. పోలింగ్ కేంద్రాల వారీగా ఫొటోలతో కూడిన ఓటరు జాబితాలను శుక్రవారం ప్రచురించింది.

## బరిలో ఎంఐఎం

**మొదటి పేజీ తరువాయి..**

ఎంఐఎం కచ్చితంగా బరిలో ఉంటుందన్నారు. ఈ నెల 16న మహారాష్ట్రలో వెలువడిన మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం 125 సీట్లు గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ భారీ విజయాన్ని అందించిన మహారాష్ట్ర ప్రజలకు ఒవైసీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రచారం జరుగుతున్నట్లు తమకు బీజేపీ, ఎన్డీఏతో ఎలాంటి కూటమీ లేదని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ అభ్యర్థికి మద్దతు ఇచ్చిన ఎంఐఎం సభ్యులను సస్పెండ్ చేశామని తెలిపారు. ఒడిశాలోని బాలాసోర్‌లో షేక్ మహమ్మద్ అనే యువకుడిపై గో రక్షకులు చేసిన దాడిని ఖండించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చర్యలు చట్ట వ్యవస్థను బలహీనపరుస్తున్నాయని విమర్శించారు. రాబోయే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎంఐఎం అన్ని సీట్లలో పోటీ చేస్తుందని పూర్తి ప్రకటించారు.



# గ్రేటర్ హైదరాబాద్





## నేటి నుంచి ఊర్కొండపేట ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల

**ఊర్కొండ, వుదయం ప్రతినిధి :** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అతి పురాతమైన చరిత్ర గల ఆలయం దినజన బాంధవుడిగా భక్తుల పూజలు అందుకుంటున్న ఊర్కొండ పేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది . ఈ నెల 17న ప్రారంభం కానున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అధికారులు ముమ్మరంగా ఏర్పాటు చేశారు. కల్వకుర్తి నుంచి మహబూబ్నగర్ కు వెళ్లే దారిలో ఊర్కొండ మూడు కిలోమీటర్ల దూరంలో ఊరుకొండ పేట గ్రామ శివారులో రెండు కొండల మధ్య పవిత్రమైన ఆలయం వెలిసింది. ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి తన కోరిన కోరికలు తీర్చుకొని వెళ్తారు.

## గ్రామీణ విద్యార్థులకు సువర్ణావకాశం




**పాపన్నపేట, వుదయం ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సీఎం కప్ క్రీడలు గ్రామీణ విద్యార్థులకు సువర్ణావకాశమని పాపన్నపేట ఎంపీడీఓ విష్ణువర్ధన్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం పాపన్నపేటలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ..ఈ పోటీల ద్వారా విద్యార్థుల లోని క్రీడా ప్రతిభను గుర్తించే అవకాశముందని,గ్రామాల లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్బంగా ఉపాధ్యాయులు ప్రభాకర్,రాజేందర్,నాగరాజు, రమేష్,రేణుక,కృష్ణకాంత్,మంగ నర్సింలు,అంజాగౌడ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థినులతో సీఎం కప్ ర్యాలీ



**అందోల్,వుదయం ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సీఎం కప్ క్రీడలు గ్రామీణ విద్యార్థిని విద్యార్థులకు గ్రామీణ విద్యార్థులకు సువర్ణావకాశమని మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రంలో మండల పరిపాలన అధికారి వేద ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సీఎం కప్ ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరైన వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి హాజరు కావడం జరిగింది.ఈకార్యక్రమంలో తహసిల్దార్ మల్లయ్య,ఎస్ఐ శంకర్ ఎంఈఓ అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి ,సర్పంచుల ఫోరం ఉపఅధ్యక్షురాలు సౌమ్య సురేష్ గౌడ్,ఉపాధ్యాయులు వివిధ గ్రామాల సర్పంచులు శశిధర్ రెడ్డి, హరికృష్ణ, వీరన్న పటేల్, శంకర్ నాయక్, రమ్య భూమిరెడ్డి, ఉప సర్పంచ్ కలాలి పాండు,మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బేతయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, సదానందం, రోషన్, చెన్నప్ప, షరీఫ్, ఆంజనేయులు, రేవంత్, నర్సింలు, సుధాకర్, సాయిలు,రాజునాయక్,నాయకులు కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి అగ్రపీఠం

# మహిళలకే

### మున్సిపల్ వార్డుల వార్.. ఖరారైన కొత్త రిజర్వేషన్లు

**ధర్మపురిలో 15 వార్డ్ లకు రిజర్వేషన్లు ఖరారు**

| | |
|---|---|
| 1 | ఓసీ జనరల్ |
| 2 | ఓసీ మహిళా |
| 3 | జనరల్ |
| 4 | బీసీ జనరల్ |
| 5 | బీసీ మహిళా |
| 6 | ఎస్సీ జనరల్ |
| 7 | ఎస్టీ జనరల్ |
| 8 | ఎస్సీ మహిళా |
| 9 | ఓసీ మహిళా |
| 10 | బీసీ జనరల్ |
| 11 | ఓసీ మహిళా |
| 12 | ఓసీ మహిళా |
| 13 | ఓసీ జనరల్ |
| 14 | బీసీ మహిళా |
| 15 | ఓసీ జనరల్ |



**ధర్మపురి, వుదయం ప్రతినిధి:** ఆధ్యాత్మిక క్షేత్రం ధర్మపురిలో ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వేడి మొదలైంది. మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియ కొలిక్కి రావడంతో ఆశావ హుల్లో ఉత్కంఠ నెలకొంది.ఏ వార్డు ఎవరికి దక్కుతుందో, ఏ సీటు గల్లంతవుతుందో అన్న టెన్షన్ గులాబీ, కాషాయ, హస్తం పార్టీల నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. జనాభా ప్రాతిపదికన, రొటేషన్ పద్ధతిలో అధికారులు రూపొందించిన కొత్త జాబితా ఇప్పుడు పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది.గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి రిజర్వేషన్లు గణనీయంగా మారాయి.మున్సిపాలిటీలోని మొత్తం 15 వార్డులకు సంబంధించి అధికారులు ప్రాథమిక నివేదికను సిద్ధం చేశారు. ప్రధానంగా బీసి, ఎస్సి జనాభా మరియు మహిళా రిజర్వేషన్ల కేటాయింపులో మార్పులు చోటుచేసుకోవడంతో సీనియర్ నేతలు తమ స్థానాలను కోల్పోయే ప్రమాదం కనిపిస్తోంది. ముఖ్యంగా జనరల్ నుంచి రిజర్వ్ కేటగిరీకి మారిన వార్డుల్లోని సిట్టింగ్ కౌన్సిలర్లు ఇప్పుడు సేఫ్ సీటు కోసం పక్క వార్డులపై కన్నేస్తున్నా రు. రిజర్వేషన్ల రొటేషన్ ప్రకారం ఈసారి కూడా మహిళల కు సింహభాగం దక్కే అవకాశం ఉంది. 50 శాతం రిజర్వేషన్ల నిబంధనతో దాదాపు 8 వార్డులు మహిళలకే కేటాయించారు.మున్సిపల్ ఛైర్పర్సన్ గా జనరల్ మహిళ కు కేటాయించారు.దీంతో పురుష అభ్యర్థులు తమ భార్యలను లేదా కుటుంబ సభ్యులను బరిలోకి దింపేందుకు సిద్ధమవుతున్నారు.ముసా యిదా జాబితా ఎస్సి కోటా జనాభా నిష్పత్తి ప్రకారం 2 వార్డులు (ఒకటి మహిళలకు కేటాయింపు).బిసి కోటా రొటేషన్ పద్ధతిలో కీలకమైన వార్డులు వెనుకబడిన తరగతులకు. జనరల్ సీట్లు మార్పుల చేర్పుల తర్వాత మిగిలిన వార్డుల్లో హోరాహోరీ పోరు తప్పేలా లేదు.రిజర్వేషన్ల ఖరారుతో ఆశావాహు లు కొంతమంది ఖుషీగా ఉంటే, మరికొందరు లబోదిబోమంటు న్నారు. ఏళ్ల తరబడి వార్డును నమ్ముకున్న నేతలకు రిజర్వేషన్ అడ్డంకిగా మారడంతో, అధిష్టానం వద్ద తమ గోడు వెళ్లబోసుకుంటు న్నారు. గెజిట్ నోటిఫికేషన్ వెలు వడక ముందే పైరవీలు మొదల య్యాయి.వార్డుల వారీగా పూర్తి జాబితా,అభ్యంతరాల స్వీకరణ త్వరలోనే మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉండ నుంది.

## పార్టీకి విధేయుడిగా ఉన్నాను

### కార్పొరేటర్ టికెట్ ఇవ్వాలని ఈటల రాజేందర్‌కి విజ్ఞప్తి





**మేడిపల్లి వుదయం ప్రతినిధి :** బోడుప్పల్ సర్కిల్ లోని పీర్జాదిగూడ డివిజన్ కార్పొరేటర్ టికెట్టు తమకు కేటాయించాలని శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ తో కలిసి పీర్జాదిగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు బండి. మహేష్ యాదవ్ మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి తమకు బోడుప్పల్ సర్కిల్ లోని పిర్జాదిగూడ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ నుండి ఈ పేద బీసీ బిడ్డ కి టికెట్ ఇచ్చి పోటీ చేసే అవకాశం కల్పించాలని ఈటల రాజేందర్ కి బండి మహేష్ యాదవ్ వినతిపత్రం అందజేశారు. దానికి ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించి పార్టీ పెద్దలతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని అన్నారని బండి మహేష్ యాదవ్ తెలిపారు.




## ప్రతి వాహనదారుడు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి

**వట్టిపల్లి , ఉదయం ప్రతినిధి:** జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల లో భాగంగా శనివారం పోతులబొగుడ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై లవ కుమార్ హాజరయ్యారు ఈ సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి మరియు మద్యం సేవించి వాహనం నడపరాదు మరి ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి ద్విచక్ర వాహనదారులు కారు నడిపే వాళ్ళు సీటు బెల్టు పెట్టుకోవాలి మన మీద ఆధారపడి ఉన్న కుటుంబాలు ఉంటాయి కావున ట్రాఫిక్ రూల్స్ అందరూ తప్పనిసరి పాటించాల్సిన అవసరం ఉంటుంది అదేవిధంగా ఇదే కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజు మాట్లాడుతూ చిన్నపిల్లలు వాహనం నడపరాదు అని నడిపే వాళ్ళు ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు నిండిన వాళ్ళు లైసెన్సు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుధాకర్ మరియు పోలీస్ సిబ్బంది ఉప సర్పంచ్ దత్తు నాయకులు మల్లికార్జున్ అభిబు శ్రీకాంత్ మాణిక్య నాగరాజ్ యాదయ్య శేఖర్ కృష్ణంరాజు రాజు నరేష్ అనిల్ తదితరులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

## నేడు సర్పంచ్, ఉపసర్పంచులకు సన్మానం

**నారాయణపేట , వుదయం ప్రతినిధి :** దామరగిద్ద మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ బలపర్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు ,ఉప సర్పంచులు ,వార్డు సభ్యులకు 18 ఆదివారం ఉదయం 1000 గంటలకు క్యాతన్ పల్లి గ్రామ పంచాయతీ దగ్గర సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ కావలి గోవిందు, మండల అధ్యక్షులు సుభాష్ లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితి గా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యస్.రాజేందర్ రెడ్డి హాజరై ఆయన చేతుల మీదుగా నూతనంగా గెలిచిన సర్పంచులకు ఉప సర్పంచులకు వార్డు సభ్యులకు ప్రతి ఒక్కరికి సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ,ఉప సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు కార్యకర్తలు పార్టీ కుటుంబసభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమమును విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఈదమ్మ మాందాతకు పట్టు వస్త్రాలు సమర్పణ



**వెల్దండ, వుదయం ప్రతినిధి :** మండల చెర్కూరు గ్రామంలో వెలిసిన ఈదమ్మ మాంధాత ఉత్సవాల లో భాగంగా శనివారం ఈదమ్మ మాంధాతకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడమ సత్యం రెడ్డి, పాపిశెట్టి రాము తో కలిసి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య వెంకటరెడ్డి నాగులు నాయక్ బాల్ చెన్నయ్య మాజీ ఉప సర్పంచ్ నరసింహ ముదిరాజ్ భీమయ్య గౌడ్ శేఖర్ ముదిరాజ్ మైసయ్య సందీప్ జంగిలి ఆనంద్ తోపాటు తదితరులు ఉన్నారు

## బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రోగ్రామ్



**గద్వాల , వుదయం ప్రతినిధి:** శనివారం రోజు గట్టు మండల కేంద్రంలోని మహిళా సమైఖ్య భవనం నందు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో
బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రోగ్రామ్ లో భాగంగా బాల్య వివాహాల నిర్మూల పైన సర్వీస్ ప్రొవైడర్స్ (పురోహితులు, ఖాజీలు పాస్టర్స్, ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్, టెంట్హౌస్ ప్రింటింగ్ ప్రెస్) అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల తహసీల్దార్ విజయ కుమారు సిడిపిఓ హేమలత హాజరైన మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్ కు అడ్డంకులు అని తెలిపారు, కావున బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితులలో ప్రోత్సహించ వద్దని అన్నారు,ముఖ్యంగా పెళ్ళిల ఏర్పాటులో ముందుగా తెలిసేదే మీకు అని, మీరు పెళ్లి ఏర్పాట్లు చేసేముందు పిల్లల వయస్సు ముందే ధ్రువీకరించుకోవాలని సూచించారు, లేని పక్షంలో అట్టి బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిగా శిక్షార్హులు అవ్వతారని హెచ్చరించారు, చైల్డ్ మ్యారేజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు మనమే కాలరాసినట్టు అవుతుందని తెలియ జేయడం జరిగింది. పిల్లలందరూ కూడా బడిలో ఉండాలని పెద్దలందరికీ కూడా పనిలో ఉండాలని తెలియజేయడం జరిగింది, నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదాన్ని అందరూ కూడా అమలు చేయాలని, మరియు పిల్లలందరూ ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు తెలియజేయడం జరిగింది, బాల్య వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒక లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఇవి రెండు కూడా ఉంటాయని చెప్పడం జరిగింది. బాల్య వివాహానికి సహకరించిన వారి పైన కూడా ఎఫ్ ఐ ఆర్ అవుతుందని తెలియజేయడం జరిగింది, పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్న 100,1098 కు కాల్ చేసి చెప్పండి అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమములో జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ, బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్, ఎస్ఐ శేఖర్ గౌడ్, ఎంపీవో రవి, ఎంఈఓ నల్లారెడ్డి, ఏపీఎం దేవదాస్,, చైల్డ్ లైన్ సూపర్వైజర్ దస్తగిరి పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం



**అలంపూర్ , వుదయం ప్రతినిధి :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోని జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్స వాలు ఈనెల 19 నుంచి 23 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఆలయ ఈవో దీప్తి జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే ఫిబ్రవరి 14 నుంచి 18 వరకు నిర్వహించు శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మహాశివరాత్రి మహోత్సవాలకు కూడా రావాల్సిందిగా కలెక్టర్ ను ఆలయ ఈవో ఆహ్వానించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**అందోల్, వుదయం ప్రతినిధి:** అతివేగం ,అజాగ్రత్తతో కారు నడుపుతూ రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ గ్రామం వద్ద 161 వ నేషనల్ జాతీయ రహదారిపైన శనివారం తెల్లవారుజామునజరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఇలా వున్నాయి పిట్లం వైపు నుండి హైదరాబాద్ వైపు అతివేగంతో వెళ్తున్న కారు అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకుపోగా అందులో ఉన్న గుడిపల్లి శ్రీధర్ రెడ్డి 29 కి బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ ఏఎస్ఐ గాలయ్య వివరాలు సేకరించి ప్రమాదంలో మృతి చెందిన గుడిపల్లి శ్రీధర్ రెడ్డి (29),గ్రామం హస్నాపూర్ ,మండలం పిట్లం,జిల్లా కామారెడ్డి కు చెందిన వ్యక్తిగా గుర్తించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి జిల్లా జోగిపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## విద్యనే విద్యార్థుల జీవితాన్ని మారుస్తుంది

### సీఎం రేవంత్ రెడ్డి





**మహబూబ్ నగర్ , వుదయం ప్రతినిధి :** సీఎం రేవంత్ రెడ్డి మహ బూబ్ నగర్ జిల్లా పర్యటన లో భాగంగా రూ"1284 కోట్లతో అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గంలోని చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, విద్యార్థులతో ముఖాముఖిగా ముచ్చటిం చారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ తన తొలి ప్రాధాన్యత అని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. విద్య ఒకటే మన జీవితాలను మారుస్తుందని అన్నారు. మీరు కష్టపడి చదివితే సాధించలేనిది ఏమి లేదని అన్నారు. భాష అనేది కేవలం కమ్యూనికేషన్ సాధన మాత్రమేనని వాక్యానించారు.భాషతో పాటు నాలెడ్జ్ ను కూడా పెంచుకోవాలని, ప్రభుత్వం దగ్గర పంచ దానికి భూములు లేవని తెలియజేశారు. ప్రభుత్వం పేదలకు నాణ్యమైన విద్య అందిస్తుందని, విద్య వల్లే పేదల బతుకులు మారతా యని, అందుకోసమే తాము ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు చిత్తశుద్ధి, పట్టుదల ఉండాలని, విద్య ఒక్కటే జీవితాలను మారు స్తుందని, చదువుకున్న వారికి సమాజంలోగౌరవం ఉంటుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, మంత్రి దామోదర రాజ నరసింహ, ఎంపి డికె అరుణ ఎమ్మెల్యేలు అనిరుధ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## మక్తల్ లో కోర్టు ప్రారంభం

### సంబరాల్లో మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్ , వుదయం ప్రతినిధి:** మక్తల్ పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ప్రారంభం అయిన సందర్బంగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సంబరాల్లో పాల్గొన్నారు. బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ ప్రజలతో పాటు మంత్రి జాతీయ జెండా పట్టుకొని టపాకాయలు కాల్చి సంబరాల్లో పాలుపంచుకున్నారు. మక్తల్ ప్రజల చిరకాల స్వప్నం సాకారం అయిన వేళ మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఏర్పాటు అయినప్పటి నుండి మక్తల్ ను నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించినప్పటికీ ఇక్కడ కోర్ట్ ప్రారంభం ఆలస్యమైందని, ఇన్ని ఏళ్ళ తర్వాత ఇప్పుడు కోర్ట్ కార్యకలాపాలు స్టార్ట్ కావడం సంతోషకరమన్నారు. 70 ఏళ్ళ తర్వాత మక్తల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా స్థానికుడే ఎన్నిక కావడంతోనే ఇది సాధ్యమైందని మంత్రిని ప్రజలు అభినందించారు. కోర్ట్ ప్రారంభానికి భవనం లేక పోవడం తో మంత్రి తన క్యాంపు కార్యాలయాన్ని ఇవ్వడం పట్ల నియోజకవర్గ ప్రజలు ప్రశంసల జల్లు కురిపించారు. కోర్ట్ ప్రారంభం సందర్భంగా హై కోర్ట్ సీనియర్ న్యాయవాది ప్రకాష్ రెడ్డి ద్వారా మంత్రి వాకిటి శ్రీహరి కోర్ట్ కు ఒక జ్ఞాపిక ను బహుకరించారు.



## నూతన సర్పంచ్ లకు శిక్షణ తరగతులు



**గద్వాల , వుదయం ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు గ్రామ పరిపాలన,అభివృద్ధిపై అవగాహన కల్పించడానికి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు పరిపాలనపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ శిక్షణలో పంచాయతీ రాజ్ చట్టం-2018, గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు సర్పంచ్‌ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని ఎర్రవల్లిలోని రెసిడెన్షియల్ 10వ పోలీస్ బెటాలియన్‌లో అయిదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనునట్లు తెలిపారు. మొదటి దశ (స్పెల్-I) శిక్షణ కార్యక్రమాలు మూడు బ్యాచులుగా జనవరి 19 నుంచి జనవరి 23 వరకు ఎర్రవల్లిలోని 10వ పోలీస్ బెటాలియన్‌లో నిర్వహిం చనునట్లు తెలిపారు. బ్యాచ్ 1 లో గద్వాల్ (28 గ్రామ పంచాయతీలు), కేటీ దొడ్డి (23 గ్రామ పంచాయతీలు) మండలాల నుంచి మొత్తం 51 గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు గంగా-1 హాల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. బ్యాచ్ 2 లో మల్దకల్ (25 గ్రామ పంచాయతీలు), గట్టు (27 గ్రామ పంచాయతీలు) మండలాల నుంచి 52 గ్రామ పంచాయతీలు గోదావరి-2 హాల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.బ్యాచ్ 3 లో ధరూర్ (28 గ్రామ పంచాయతీలు ),వడ్డేపల్లి (10 గ్రామ పంచాయతీలు), ఉండవెల్లి (15 గ్రామ పంచాయతీలు) మండలాల నుంచి 53 గ్రామ పంచాయతీలు కృష్ణ-3 హాల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఈ శిక్షణలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు రెండో దశ (స్పెల్-II) శిక్షణ కార్యక్రమాలు రెండు బ్యాచులుగా ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. బ్యాచ్ 1 లో అయిజ (28 గ్రామ పంచాయతీలు), ఇటిక్యాల (14 గ్రామ పంచాయతీలు), రాజోలి (11 గ్రామ పంచాయతీలు) మండలాల సర్పంచ్‌ల మొత్తం 53 మంది గంగా-1 హాల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. మనోపాడు (17 గ్రామ పంచాయతీలు),అలంపూర్ (14 గ్రామ పంచాయతీలు), ఎర్రవల్లి (15 గ్రామ పంచాయతీలు) మండలాల సర్పంచ్‌ల మొత్తం 46 మంది గోదావరి2 హాల్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .ఈ శిక్షణలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. సంబంధిత మండలాలకు చెందిన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు తప్పనిసరిగా హాజరై ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.



"దేశంలోని యువతరం బీజేపీ అభివృద్ధి నమూనాపై విశ్వాసాన్ని ఉంచుతోంది. అందుకు బీహార్, ఒడిషా, తాజాగా ముగిసిన ముంబై పౌర సంస్థల ఎన్నికలే ఉదాహరణ. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కూడా పరివర్తన అవసరం. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకమైన ఆయుష్మాన్ భారత్ ను కూడా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అడ్డుకుంటోంది. ఇటువంటి క్రూరమైన ప్రభుత్వానికి వీడ్కోలు పలకవలసిన సమయం ఆసన్నమైంది."

- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

## వే'మన'పద్యం

**చిక్కియున్న వేళ సింహంబునైనను**
**బక్క కుక్క కరచి బాధపెట్టు**
**బలిమిలేని వేళ పంతంబు చెల్లదు**
**విశ్వదాభిరామ! వినురవేమ!**



## సంపాదకీయం

# ట్రంప్ మెడలు వంచిందెవరు

ఇరాన్ మరో వెనెజులా కావడం తథ్యం అనుకున్నాం, మదురోకు పట్టిన దుర్గతే ఇరాన్ మత అధినేత అలీ ఖమేనేకి పడుతుందని భావించినవారంతా దిగ్భ్రాంతికి గుర్రై ఉంటారు.ఇరాన్ లో ఇస్లాం మత రాజ్యం అంతరించిపోయి ఒకప్పటి షా వారసుడు రెజా పహ్లావి పాలన మొదలు కానున్నదనే ఊహాగానాలు తాత్కాలికంగానైనా సద్దుమణిగాయి.ఇరాన్ లో నిరసనలు ఆగిపోయాయని,అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెనక్కి తగ్గాడన్న వార్తలు విస్తు గొల్పడం సహజం. ఇరాన్ లో ప్రజల నిరసనల హోరు తగ్గినందువల్ల, ఉరి శిక్షల అమలును ఇరాన్ ప్రభుత్వం మానుకొన్నందున తొందరపడదలచుకోలేదని వైట్ హౌస్ ప్రకటించింది. గతంలోకి వెళ్లి గమనిస్తే సకారణ దాడులకు సమకట్టడం అమెరికాకు అలవాటు లేదని బోధపడుయితుంది.ఐక్యరాజ్యసమితి అనుమతి, అంగీకారం లేకుండానే గతంలో గల్ఫ్ యుద్ధానికి, నిన్న వెనెజులాపైకి అమెరికా వెళ్లిన సంగతి విదితమే.ఇప్పుడు ఇరాన్ విషయం లో, గ్రీన్ లాండ్స్ పైన ప్రపంచ శాంతిని ఆశించి అమెరికా నిప్పులు కక్కుతున్నదని ఎవరైనా అనుకోగలరా? అక్కడి గల ఆయిల్,అపురూప ఖనిజాల కోసం,ఆయా దేశాల ఆర్థిక సౌష్టవాలను లూటీ చేయడానికి మాత్రమే అమెరికా అవసరమైతే పాశ్చాత్య మిత్రులను సైతం వెంటబెట్టుకొని దాడులకు వెళుతుంది. అటువంటి అమెరికా ఇప్పుడు ఇరాన్ ను దయదలచి వదిలేసిందనుకోవడం సరైనది కాదు.వాస్తవానికి ఇరాన్ అల్లర్ల అణచివేత క్రమంలో అక్కడి ప్రభుత్వం ఈ సారి 3,428 మంది ప్రదర్శనకారులను ఊచకోత కోసిందని చెబుతున్నారు.అందుచేత అమెరికా ఆగ్రహం మరింత గా కట్టలు తెంచుకోవాలే గాని చల్లబడడానికి అవకాశం లేదు. కాని ప్రస్తుతానికైనా ట్రంప్ వెనక్కి తగ్గాడన్నది నిజం.అందుకు ప్రధాన కారణం సౌదీ అరేబియానే అని అనుకోవాలి. ఆ ఒక్క దేశమే అయితే వేరు మాట.ఇరాన్ మీద యుద్ధం వద్దని కతర్, ఒమన్,తుర్కియే వంటి దేశాలు అమెరికాకు నచ్చ చెప్పాయని తెలుస్తున్నది. ఇరాన్ పై దాడికి తన గగన తలాన్ని వాడనివ్వబోనని ఇరాన్ ప్రకటించడం ముఖ్యమైన మలుపు. షియా వర్గానికి చెందిన ఇరాన్ సున్నీల సౌదీ అరేబియా చిరకాలంగా ఎదురెదురు ధ్రువాలుగా ఉన్నాయి. ఆ విధంగా అమెరికా కు అనుకులంగా సౌదీ, వ్యతిరేకంగా ఇరాన్ స్థిరపడిపోయాయి. అందుకు విరుద్ధంగా సౌదీ ఇప్పుడు ఇరాన్ తో చెట్టపట్టాలు వేసుకోడం, అమెరికా దూకుడును తగ్గించడం ఒక మంచి మలుపును సూచిస్తున్నది.

ఈ. మైత్రి వెనుక చైనా ఉన్న సంగతి తెలిసిందే. ఇలా ప్రాంతీయ కూటముల ఏర్పాటు ద్వారా ట్రంప్ దూకుడు ను అడ్డుకోగలిగితే ఏక ధ్రువ ప్రపంచానికి ప్రత్యామ్నా యంగా బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థ నెలకొన వచ్చు. ఇది సుదూర భవిష్యత్తులోనైనా సంభవం కావాలని ఆశిద్దాం.

## రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# గ్రీన్‌లాండ్‌కు మళ్లీ రెడ్ సిగ్నల్

అమెరికా జాతీయ భద్రతకు ఆర్కిటిక్ ప్రాంతం కీలకమని పునరుద్ఘాటిస్తూ, గ్రీన్‌లాండ్ విషయమై యుఎస్ నాటోతో చర్చలు జరుపుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ చేసిన ప్రకటనతో గ్రీన్‌లాండ్ భవిష్యత్తుపై మళ్లీ మేఘాలు అలుముకున్నట్టుగా అనిపించక మానదు. గ్రీన్‌లాండ్ విషయంలో నాటో మాతో కలిసి నడుస్తోంది అన్న సంకేతాలను ట్రంప్ ఇచ్చారు. గ్రీన్‌లాండ్ అన్నది మా జాతీయ భద్రతకు అత్యంత కీలకం - అది మాతో కలవకపోతే మా జాతీయ భద్రతలో అగాథం ఏర్పడుతుందంటూ ట్రంప్ వాదిస్తున్నారు.అయితే, తాను ప్రస్తావించిన సైనిక, భద్రతా చొరవల వివరాలను ఇవ్వకుండా, ఈ సమస్యపై కూటమితో చురుకుగా వాషింగ్టన్ పని చేస్తోందని ఆయన చెప్తున్నారు. నిజానికి కెనెడా, మెక్సికో, గ్రీన్‌లాండ్ సహా పలు దేశాలను అమెరికాలో కలిపేసుకోవాలన్న కోరికను ట్రంప్ ప్రకటించినప్పటికీ, అవి ప్రతిఘటించి, ట్రంప్‌కు ఎదురు తిరగడంతో ప్రస్తుతం వారి ప్రస్తావన ఆపేసిన ట్రంప్ తాజాగా గ్రీన్‌లాండ్ మీద పడ్డారు. చిన్నదైనా, కీలకమైన దేశం కావడం, లిథియమ్, యురేనియం, గ్రాఫైట్ వంటి ఖనిజ సంపదను పుష్కలంగా కలిగి ఉండడం, అక్కడ మంచు కరుగుతున్న క్రమంలో ఆసియా, యూరోప్ మధ్య ప్రయాణ సమయం తగ్గే అవకాశం ఉన్న రవాణా మార్గాలకు కేంద్రం. సరిగ్గా ఈ అంశాల కారణంగానే అగ్రదేశాల కళ్లు దానిపై ఉన్నాయి. అతి చిన్నది, కీలకమైనది కావడంతో ఎలాగైనా దానిని దక్కించుకోవాలని ట్రంప్ నానా తిప్పలు పడుతున్నారు.

### గ్రీన్‌లాండ్‌కు తోడ్పడుతున్న దేశాలపై సుంకాలు

గ్రీన్‌లాండ్‌కు సంబంధించి యుఎస్ ప్రయోజనాలను వ్యతిరేకించే దేశాలపై అధిక సుంకాలను విధించాలని తాను ఆలోచిస్తున్నట్టు శుక్రవారంనాడు ట్రంప్ ప్రకటించడం గమనార్హం. తాను గ్రీన్‌లాండ్‌తో కూడా అదే చేయవచ్చని ఆయన అన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో గతంలో జరిగిన సంభాషణను ప్రస్తావిస్తూ, ఫ్రాన్స్‌లో ఔషధ ధరలను పెంచడానికి 25 శాతం సుంకం విధించే ముప్పును ఆయన ఉదహరించారు. గ్రీన్‌లాండ్ విషయంలో తమ వైఖరిని సమర్థించని దేశాలపై నేను సుంకాలు విధించవచ్చు, ఎందుకంటే మా జాతీయ భద్రత కోసం గ్రీన్‌లాండ్ అవసరం అంటూ వైట్‌హౌజ్‌లో ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో ట్రంప్




పేర్కొన్న విషయం తెలిసిందే. అలాగే, డెన్మార్క్‌లో భాగమైన, స్వయంప్రతిపత్తి గల గ్రీన్‌లాండ్‌పై రష్యా లేదా చైనా తమ ప్రభావాన్ని పెంచుకోవడాన్ని నివారించేందుకు యుఎస్ ఆ దేశాన్ని తాము సంపాదించాలని ట్రంప్ గత వారం కూడా పునరుద్ఘాటించారు. అటు గ్రీన్‌లాండ్, ఇటు డెన్మార్క్ కూడా ఆ ప్రాంతాన్ని అమ్మే ప్రతిపాదనను తిరస్కరిస్తూ, ఆ ద్వీపంపై డానిష్ సార్వభౌమత్వాన్ని పునరుద్ఘాటించిన విషయాన్ని గుర్తు ఉంచుకోవాలి. ఈ క్రమంలో డానిష్ అధికారులు ఈ వ్యవహారంపై చర్చించేందుకు యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌ను, విదేశాంగ మంత్రి మార్కో రూబియోను గత బుధవారం వైట్‌హౌజ్‌లో కలుసుకున్నారు. సమావేశానంతరం, చర్చలు స్పష్టంగా, నిర్మాణాత్మకంగా జరిగాయని, కానీ ప్రాథమిక విభేధాలు మిగిలి ఉన్నాయని డానిష్ విదేశాంగ మంత్రి లార్స్ లోకే రాస్మస్సేన్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ట్రంప్ ప్రభుత్వం చేస్తున్న బెదిరింపుల గురించి డెన్మార్క్, గ్రీన్‌లాండ్ ప్రజలకు గల ఆందోళనలను చర్చించడానికి ద్వైపాక్షిక శాసనసభ్యుల బృందం శుక్రవారం కోపెన్‌హాగెన్‌కు చేరుకుంది.

### రాజీ కోసం అన్వేషణ

ఇదిలా ఉండగా చర్చల అనంతరం, ఈ విషయమై ముందుకు వెళ్లేందుకు ఒక సామాన్య మార్గాన్ని అన్వేషించేందుకు ఒక ఉన్నతస్థాయి వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేయాలని డెన్మార్క్, గ్రీన్‌లాండ్, యుఎస్ ఒక అంగీకారానికి వచ్చాయి. అయితే, ఈ బృందంలో ఎవరు భాగంగా ఉంటారో డానిష్ , గ్రీన్‌లాండ్ అధికారులు వివరించకపోవడమే కాక, ఇతర వివరాలను కూడా ఖచ్చితంగా చెప్పడం లేదు. డెన్మార్క్ గీసిన గీతలను గౌరవిస్తూ యుఎస్ భద్రతా ఆందోళనలనుపరిష్కరించడంపై ఈ బృందం దృష్టి పెట్టాలని ఆ దేశ విదేశాంగ మంత్రి అంటున్నారు. అది సాధ్యమా కాదా అన్న విషయం నాకు తెలియదని స్పష్టం చేస్తూ, ఆ వ్యాయామం నెలకొన్ని ఉద్రిక్తతలను తగ్గిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అంచనాలు తక్కువగా ఉండడంతో రాజీ ఎలా ఉంటుందనే విషయాన్ని ఆయన వివరించలేదు. ఈ చర్య కారణంగా ఇరు వర్గాలు ఒకరి గురించి ఒకరు మాట్లాడుకోవడం కాక ఒకరితో ఒకరు మాట్లాడుకునేలా చేస్తుందని, ఇది సరైన దిశలో వేస్తున్న మంచి అడుగు అని డానిష్ రక్షణ మంత్రి వ్యాఖ్యానించారు.

### సైనిక సంకేతాలు

ఒకవైపు వాషింగ్టన్ లో చర్చలు నడుస్తుండగానే, డానిష్ రక్షణ మంత్రిత్వ శాఖ నాటో మిత్రదేశాలతో కలిసి గ్రీన్‌లాండ్లో సైనిక ఉనికిని పెంచుకుంటున్నామంటూ ప్రకటించడం విశేషం. కోపెన్‌మాగన్‌కు సంఘీభావం ప్రకటిస్తూ, ప్రతీకాత్మకమైనవే అయినప్పటికీ స్పష్టమైన చర్యగా తక్కువ సంఖ్యలో సైనికులను పంపుతున్నట్టు ఫ్రాన్స్, జర్మనీ, నార్వే స్వీడన్ దేశాలు ప్రకటించాయి. ఒక ఆర్కిటిక్ ఎండ్యూరెన్స్ విన్యాసం కోసం ఏర్పాటు చేసిన నిఘా బృందంలో ఒక బ్రిటిష్ అధికారి భాగంగా ఉన్నారని యూకే తెలిపింది. దాదాపు 13 దళాలను పంపిన జర్మన్ రక్షణ మంత్రిత్వ శాఖ మాత్రం వి షయానికి కొంచెం ట్విస్ట్ ఇచ్చి ఆర్కిటిక్‌లో రష్యా, చైనా నుంచి ఉన్న ముప్పు నేపథ్యంలో భద్రతకు హామీ ఇస్తున్నామంటూ పేర్కొంది. ఇది తమ ఐక్యతకు బలమైన సంకేతంగా అది అభివర్ణించింది. ఈ సమయంలో ఐరోపా దళాలు సంకేతాత్మకమే అయినప్పటికీ, సమయం యాదృచ్ఛికం కాదు. అమెరికాకు రాజకీయ, సైనిక హెచ్చరికను పంపేందుకు ఈ మోహరింపు ఉపయోగపడుతుంది, అలాగే ఆర్కిటిక్ భద్రతను బలోపేతం చేయాలన్న విషయాన్ని గుర్తించినట్టు అవుతుందని విశ్లేషకులు అంటున్నారు. మొదట దీనిని స్నేహపూర్వక కృషి ద్వారా చేయాలే తప్ప అమెరికా వచ్చి, మా ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోకూడదని వారు అభిప్రాయపడుతున్నారు.

### నాటోతో చర్చలు

ఐరోపా కృషి డానిష్ నేతృత్వంలో జరుగుతున్నదే తప్ప నాటో ద్వారా సమన్వయం కావడం లేదు. ఎందుకంటే, నాటోపై అమెరికా ఆధిపత్యం ఉంది. కానీ, ఐరోపా మిత్రదేశాలు నాటోను కూడా ఈ ఘట్టంలో ఉంచాలని కోరుకుంటున్నాయి, చర్చలను ముందుకు తీసుకువెళ్లేందుకు క్షేత్ర స్థాయిలో ఒక స్పష్టమైన అవగాహనకు రావడమే కాదు, నాటోలో అంతర్గతంగా ప్రణాళికలు రూపొందించడం తమ లక్ష్యమని జర్మనీ పేర్కొంది. గ్రీన్‌లాండ్ విదేశాంగ మంత్రి ఆర్కిటిక్‌లో, చుట్టుపక్కల భద్రత గురించి చర్చించేందుకు నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రూతెవను బ్రుస్సెల్స్‌లో కలుసుకోనున్నారు. ఆర్కిటిక్ ప్రాంతంలో భద్రతను పెంచే మార్గాలను నాటో అధ్యయనం చేస్తోంది.

డి అరుణ

# బాలికలకు బాసట

సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలు వివక్ష పై ప్రజల్లో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో జాతీయ బాలికా దినోత్సవం జనవరి 24' 2008 నుండి కేంద్ర ప్రభుత్వం నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్ కేంద్ర ప్రభుత్వం 'మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖఆధ్వర్యంలోనిర్వహిస్తారు. "బాలికా దినోత్సవ సందర్భంగా" బాలికల సాధికారిత సమాజంలో బాలికల సంరక్షణ హక్కులు ఆరోగ్యం 'విద్య 'భద్రత సామాజిక ఎదుగుదల బాలికలకు 'బాలురతో సమానహక్కులు' సమాన అవకాశాలు స్వేచ్ఛ బాలికను గౌరవించడం అన్ని రంగాలలో బాలురతో సమానంగా అవకాశాలు ఇవ్వడం బాలికల పట్ల వివక్షతను తొలగించడం సాంఘిక 'ఆర్థిక సమానత్వ కల్పన 'జెండర్ సమానత్వం సామాజిక భద్రత మొదలగు అంశాల మీద అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపపట్టడం జరుగుతుంది. డపిల్ల అంటే "ఆడపిల్లనే" అనే సంస్కృతి సమాజంలొ నెలకొనడం బాలికల పాలిట శాపంగా పరిణమించింది. తల్లి గర్భంలో పెరుగుతున్నది ఆడ శిశువు అని తెలియగానే "భ్రూణ హత్యలకు" పాల్పడటం సర్వసాధారణమైంది. కుటుంబం నుండే ఆడపిల్ల నిర్లక్ష్యం పెంపకంలొ వివక్షతకు గురికావడం విచారకరం. కుటుంబం నుండి మొదలైన వివక్షత నిర్లక్ష్యం చిన్న చూపు అన్ని రంగాలలో నెలకొనడం వల్ల బాలికల అభివృద్ధికి వారి సాంస్కృతిక 'సాంఘీక ' ఆర్థిక 'సామాజిక వికాసానికి గొడ్డలిపెట్టుగాపరిణమించింది . సమస్యల విషవలయంలో చిక్కుకు పోయిన ఆడపిల్లల అభివృద్ధి సంక్షేమం ఆశించిన మేరకు జరుగలేదు. ఆడ పిల్లలను కించపరచడం సామాజిక రుగ్మతైంది. బాలికలకు విద్య వైద్యం ఆహారం చట్టబద్ధమైన హక్కు ఆరోగ్య సంరక్షణ సామాజిక భద్రత బాల్యవివాహాలు నుండి బాలికలకు విముక్తి కల్పించాలని ప్రవేశపెట్టిన అనేక చట్టాలు పథకాలు ఆశించిన ఫలితాలు సాధించలేదు . సమస్యలే ఆడపిల్లల ఆస్తులుగా అవమానాలు నిర్లక్ష్యం అనారోగ్యం వేతన వివక్ష వారికి ఆభరణాలుగా పరిణమించాయి. కేంద్ర ప్రభుత్వం 2015లో చేపట్టిన " "భేటీ బచావో బేటి పడావో' అనే పథకం ఆడపిల్లల అభివృద్ధికి వారి సాంఘిక ఆర్థిక వికాసం కోసం ప్రవేశ పెట్టిన పథకం రాష్ట్ర ప్రభుత్వాల అమలులో నిర్లక్ష్యం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదు. కేంద్ర మహిళా శిశు సంక్షేమ



మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2015 ఏప్రిల్ నుండి జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడానికి నేషనల్ గర్ల్స్ డెవలప్ మెంట్ మిషన్ కార్యక్రమ రూపకల్పన జరిగింది. బాలికల సంరక్షణ కొరకు ఆడపిల్లలకు షరతులతో కూడిన ధనలక్ష్మి పథకం' కిశోరి శక్తి యోజన సుకన్య 'స్వమృద్ధి యోజన పౌష్టి ఆహార పథకం మొదలగు పలు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుంది 1989వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల అంతర్జాతీయ ఒడంబడికను రూపొందించి సభ్య దేశాలలో ఆడపిల్లల సామాజిక ఆర్థిక సాంఘిక సాంస్కృతిక హక్కుల పరిరక్షణకు పూనుకున్నది. జనాభాలో నేటికీ 20 కోట్ల మంది మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నారు. వీరిని అక్షరాస్యులను చేసినప్పుడు మాత్రమే మహిళా సాధికారత సాధ్యమవుతుంది. రోజురోజుకీ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది ఇలాగే కొనసాగితే చాలా సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది 2011లో స్త్రీ పురుష నిష్పత్తి ప్రతి 1000 మంది పురుషులకు 940 మంది స్త్రీలు ఉన్నారు. ఇందులో ఆరు సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికలు ప్రతి వెయ్యి మంది బాలురకు 914 మంది మాత్రమే ఉన్నారు. దేశంలో 26.5శాతం బలవంతపు బాల్య వివాహాలు జరుగుతున్నాయి.ప్రపంచములో జరుగుతున్న 40 శాతం బాల్యవివాహాలు మన దేశములో జరుగుతున్నాయని "యూనిసెఫ్" వెల్లడించింది . మన దేశములో 40 శాతం బలవంతపు బాల్య వివాహాలు పశ్చిమబెంగాల్లో చోటుచేసుకోవడంగమనార్హం. ఆడపిల్లను మైనస్ గా భావించి మగ శిశువును ప్లస్ గా పరిగణించే మానసిక స్థితి సమాజంలో నెలకొనడం వల్ల పుట్టుకతోనే ఆడపిల్లల భ్రూణహత్యాలకు బలై వివక్షతకుగురిఅవుతున్నారు ★పేదరికం.అల్పపౌష్టి కాహారం★ బాలికలకు ఉన్నత విద్య సమస్యగా మారింది. నేటికీ 40 శాతం పైగా బాలికలు పదవ తరగతి కంటే ముందే బడి మానేస్తున్నారు బడి మానుకొని గ్రామాలలో వ్యవసాయ రంగంలో అసంఘటిత ప్రైవేట్ రంగంలో బాలకార్మికులుగా పనిచేస్తున్నారు. శ్రమ దోపిడీకి 'లైంగిక వివక్షతకు భిక్షాటనకు గురవుతూ తమ అమూల్యమైన బాల్య దశను పేదరికం' ఆకలి చావులు అల్ప పౌష్ఠికాహారం' అనారోగ్యానికి గురౌతున్నారని అనేక అధ్యయనాలల్లో తేలింది. .బాలికల భద్రత " లింగ నిష్పత్తి 'విద్య 'వైద్యం ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. బాలికలకు బాలురతో పాటు సమాన అవకాశాలు సమాన హక్కులు' స్వేచ్ఛ కల్పించాలి . .బాలికల అభివృద్ధియే లక్ష్యంగా జాతీయ విద్యా విధానంలో పలు పథకాలు ప్రవేశపెట్టడం బాలికలకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడం సమాన విద్యావకాశాల సాధనకు" ప్రతేక నిధిని" కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమైన చర్య. బాలికల హక్కుల రక్షణ భద్రత పౌరసమాజం సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ఆడపిల్లలను మగపిల్లలతో పోటీ పడేట్లు ప్రోత్సహించాలి .అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలి . ఆడపిల్లల అభివృద్ధి దేశాభివృద్ధిగా భావించాలి. దేశ ప్రగతి పురోగతిలో ఆడపిల్లలు మానవ వనరులుగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేయాలి. బడుగు బలహీన వర్గాల్లో బాలికలకు ఉచిత విద్య వైద్యం అందించాలి. సమాజంలో మహిళాల పట్ల గౌరవంఆర్థికస్థాయి.సామాజిక హోదా పెంచాలి.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
9440245771

# అవే స్థానాలు మళ్లీ అదే కేటగిరీకి

## స్థానిక సంస్థల కోటా ప్రహసనం

రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు, స్థానిక స్వపరిపాలనా వ్యవస్థల భవిష్యత్తుపై కూడా తీవ్రమైన ప్రభావం చూపించే అంశంగా మారింది. మున్సిపాలిటీల తొలి సాధారణ ఎన్నికల తరువాత మళ్లీ అదే స్థానాలు అదే కేటగిరీలకు రిజర్వ్ కావడం, ముఖ్యంగా మహిళల రిజర్వేషన్ల విషయంలో గత ఎన్నికల కేటాయింపులు తిరిగి పునరావృతం కావడం ప్రజాస్వామ్య స్ఫూర్తిపై గంభీరమైన చర్చకు దారితీస్తోంది. ఇది కేవలం సాంకేతిక లోపమా, లేక విధాన పరమైన ఆలోచనా లోపమా అన్న ప్రశ్న ఇప్పుడు సమాజం ముందున్న ప్రధాన అంశంగా నిలిచింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన ప్రధాన ఉద్దేశ్యం రాజకీయ ప్రతినిధిత్వాన్ని విస్తరించడం, చారిత్రకంగా వెనుకబడిన వర్గాలకు పాలనలో భాగస్వామ్యం కల్పించడం. భారత రాజ్యాంగంలోని 243వ అధికరణల ద్వారా పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఎస్సీ, ఎస్టీ, మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలనే స్పష్టమైన దిశానిర్దేశం ఉంది. ఆ తర్వాత రాష్ట్రాలు తమ సామాజిక పరిస్థితులను బట్టి బీసీలకు కూడా రిజర్వేషన్లు అమలు చేస్తున్నాయి. ఈ మొత్తం ప్రక్రియ వెనుక ఉన్న ఆత్మ, ఒకే వర్గం లేదా ప్రాంతానికి రాజకీయాధికారం పరిమితం కాకుండా, సమాజంలోని విభిన్న వర్గాలు పాలనా వ్యవస్థలోకి రావాలన్నదే. కానీ తాజా రిజర్వేషన్ల ఖరారులో అమలైన డ్రా విధానం ఆ ఆత్మను పూర్తిగా ప్రతిబింబించ లేక పోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక కేటగిరీకి స్థిరీకరించిన మొత్తం సీట్ల సంఖ్యను తీసుకుని, ఆ సంఖ్య ఆధారంగా అన్ని స్థానాలకు చిట్టీలు వేసి మహిళల స్థానాలను ఖరారు చేయడం సాంకేతికంగా సరైన విధానంగా కనిపించినప్పటికీ, గత ఎన్నికల అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల అనేక చోట్ల అదే స్థానాలు తిరిగి అదే కేటగిరీకి వెళ్లాయి. ముఖ్యంగా తొలి సాధారణ ఎన్నికల్లో మహిళలకు, ఎస్సీ, ఎస్టీ లేదా బీసీలకు కేటాయించిన సీట్లు ఈసారి కూడా అదే విధంగా రావడం గమనార్హం.

దీని ప్రభావం కేవలం రాజకీయ పార్టీల అభ్యర్థుల ఎంపికలకే పరిమితం కాదు. స్థానిక స్థాయిలో నాయకత్వ వికాసం ఒకే ప్రాంతం, ఒకే సామాజిక వర్గం, కొన్నిసార్లు ఒకే కుటుంబం చుట్టూ తిరుగుతుందన్న విమర్శలకు ఇది బలం చేకూరుస్తోంది. ప్రజాస్వామ్యంలో అధికార మార్పిడి మాత్రమే కాదు, అవకాశాల మార్పిడి కూడా అంతే కీలకం. ఒకసారి మహిళకు లేదా నిర్దిష్ట వర్గానికి అవకాశం ఇచ్చిన స్థానం మళ్లీ అదే వర్గానికే వస్తే, ఇతర ప్రాంతాలు లేదా వర్గాలు ఎన్నో ఏళ్ల పాటు రాజకీయ ప్రతినిధిత్వానికి దూరమయ్యే ప్రమాదం ఉంది. గత ఎన్నికల్లో మహిళలకు కేటాయించిన సీట్లను గుర్తించి, ఈసారి డ్రా ప్రక్రియలో వాటిని పక్కనపెట్టి మిగిలిన సీట్ల నుంచే మహిళా రిజర్వేషన్ నిర్ణయించి ఉంటే పరిస్థితి భిన్నంగా ఉండేదన్నది పలువురు విజ్ఞులు, ప్రాజ్ఞులు, ఎన్నికల వ్యవస్థపై అవగాహన ఉన్న విశ్లేషకుల అభిప్రాయం. అలా చేస్తే రిజర్వేషన్ సూత్రం విస్తృతంగా అమలయ్యేది. ప్రతి ఎన్నికకూ కొత్త ప్రాంతాల్లో మహిళలకు అవకాశం లభించేది. మహిళా నాయకత్వం ఒకే చోట కేంద్రీకృతం కాకుండా, విస్తృతంగా వికసించే అవకాశం ఉండేది.

గణాంకాల కోణంలో చూస్తే, అనేక మున్సిపాలిటీల్లో మొత్తం చైర్పర్సన్, మేయర్ స్థానాల్లో సగానికి మించినవి మహిళలకు కేటాయించబడ్డాయి. ఇది రాజ్యాంగ ఆదేశాల ప్రకారం ప్రశంసనీయం. అయితే ఆ సీట్ల భౌగోళిక పంపిణీ, గత ఎన్నికలతో పోలిస్తే ఎంత మారింది అన్నదే అసలు ప్రశ్న. కొన్ని మున్సిపాలిటీల్లో గత ఎన్నికల్లో మహిళలకు కేటాయించిన చైర్పర్సన్ స్థానాలు ఈసారి కూడా మహిళలకే రావడం వల్ల, అదే ప్రాంతంలో వరుసగా రెండోసారి లేదా మూడోసారి మహిళా రిజర్వేషన్ కొనసాగుతోంది. ఇది అక్కడి రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపడమే కాదు, ఇతర ప్రాంతాల్లో మహిళా నాయకత్వం ఎదగకుండా అడ్డుకుంటోంది.

ఇదే తరహాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా పునరావృతం కనిపిస్తోంది. జనాభా గణాంకాలు, సామాజిక నిర్మాణం కాలక్రమేణా మారుతున్నప్పటికీ, డ్రా విధానం పూర్తిగా గత కేటాయింపులను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో అదే వర్గానికి రిజర్వేషన్ కొనసాగుతోంది. దీని వల్ల అక్కడి రాజకీయ శక్తి సమీకరణలు ఒకే విధంగా స్థిరపడిపోతున్నాయి. ఇది ప్రజాస్వామ్య చలనం తగ్గడానికి దోహదం చేస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాజకీయ పార్టీల స్పందన కూడా ఈ చర్చను మరింత ఉద్ధృతం చేసింది. కొన్ని పార్టీలు తమ బలమైన స్థానాలు తిరిగి అదే కేటగిరీకి రిజర్వ్ కావడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. మరికొన్ని పార్టీలు, ముఖ్యంగా మహిళా లేదా బీసీ అభ్యర్థులను సిద్ధం చేసుకున్న పార్టీలు, దీనిని అవకాశంగా మలచుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే ఈ లాభనష్టాల లెక్కలకన్నా, వ్యవస్థాపరమైన లోపాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నది రాజకీయ విశ్లేషకుల వాదన.

ఇక్కడ మరో ముఖ్యమైన అంశం ప్రజల నమ్మకం. రిజర్వేషన్ డ్రా ప్రక్రియ చట్టబద్ధంగా, పారదర్శకంగా జరిగినప్పటికీ, దాని ఫలితాలు ప్రజలకు న్యాయంగా అనిపించకపోతే వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటుంది. ఒకే స్థానాలు పదేపదే అదే కేటగిరీకి వెళ్లడం వల్ల 'డ్రా ఉన్నా మార్పు లేదు' అన్న భావన ప్రజల్లో ఏర్పడే ప్రమాదం ఉంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆరోగ్యకరం కాదు.

విధాన పరంగా చూస్తే, రిజర్వేషన్ల ఖరారులో రెండు అంశాల మధ్య సమతుల్యత అవసరం. ఒకటి రాజ్యాంగ, చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటించడం. రెండవది సామాజిక న్యాయ స్ఫూర్తిని విస్తృతంగా అమలు చేయడం. ఇప్పటి వరకు అమలైన విధానం మొదటి అంశాన్ని బలంగా పాటించినప్పటికీ, రెండవ అంశంలో మరింత మెరుగుదల అవసరమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత కేటాయింపులను పూర్తిగా పక్కన పెట్టడం చట్టపరంగా సాధ్యం కాకపోయినా, కనీసం మహిళా రిజర్వేషన్ల విషయంలో 'రొటేషన్' సూత్రాన్ని మరింత కఠినంగా అమలు చేసే అవకాశం ఉందన్నది నిపుణుల సూచన.

భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండాలంటే, రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియలో కొన్ని స్పష్టమైన మార్గదర్శకాలు అవసరం. గత ఎన్నికల్లో మహిళలకు లేదా నిర్దిష్ట వర్గాలకు కేటాయించిన సీట్ల జాబితాను స్పష్టంగా గుర్తించి, వీలైనంతవరకు వాటిని తదుపరి డ్రాల్లో తప్పించాలి. పూర్తిగా తప్పించలేని పరిస్థితుల్లో, కనీసం పునరావృతం అయ్యే సీట్ల సంఖ్యను పరిమితం చేయాలి. జనాభా గణాంకాలు, సామాజిక మార్పులను తరచుగా నవీకరించి, వాటి ఆధారంగా రిజర్వేషన్ నమూనాలను సవరించాలి. మొత్తంగా రిజర్వేషన్ల ఖరారు ఒక పరిపాలనా ప్రక్రియ మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రాణం పోసే కీలక అంశం. సమాన అవకాశాలు, విస్తృత ప్రతినిధిత్వం, కొత్త నాయకత్వ వికాసం అనే లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుంటే, రిజర్వేషన్లు పునరావృతం కాకుండా విస్తృతంగా అమలయ్యే విధానాలే ప్రజాస్వామ్యానికి బలాన్ని ఇస్తాయి. తాజా అనుభవం ఈ దిశగా ఆలోచించాల్సిన అవసరాన్ని స్పష్టంగా గుర్తుచేస్తోంది. రాబోయే ఎన్నికల్లో అయినా ఈ లోపాలను సరిదిద్దుకుని, రిజర్వేషన్ల అసలైన ఉద్దేశ్యం అయిన సామాజిక న్యాయం నిజంగా ఫలించేలా విధాన నిర్ణయాలు జరగాలన్నదే ప్రజాస్వామ్యవాదుల ఆకాంక్ష.



సంగన భట్ల
9440595494



# జాతీయం-అంతర్జాతీయం



## మమతా బెనర్జీకి దయాదాక్షిణ్యాలు ఉండవ్

**పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై ప్రధాని మోడీ సీరియస్ కామెంట్స్**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పశ్చిమ బెంగాల్లో పర్యటించారు. హౌరాగౌహతి మధ్య నడిచే తొలి వందేభారత్ స్లీపర్ ట్రైన్‌ను పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీఅభివృద్ధి నిరోధకురాలు అని విమర్శించారు. బెంగాల్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. బెంగాల్ ప్రజలను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. టీఎంసీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని అన్నారు. పేదలు అంటే మమతా బెనర్జీకి దయాదాక్షిణ్యాలు లేవు అని రెచ్చిపోయారు. పేద రైతులను గాలికి వదిలేశారని అన్నారు. ఇదిలా ఉంటే.. మోడ్రన్ ఇండియాలో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక ఫీచర్లతో వందే భారత్ స్లీపర్ రైలును డిజైన్ చేశారు. 16 బోగీలు, 823 మంది ప్రయాణికులతో సుమారు 180 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుంది. ఇందులో అడ్వాన్స్‌డ్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. వేగం, సురక్షితం, మరిన్ని సదుపాయాలతో సుదూర ప్రయాణాలను సాగించనుంది. ఈ రైలుతో హౌరాగువాహటి (కామాఖ్య) మార్గంలో సుమారు 2.5 గంటల ప్రయాణ సమయం తగ్గుతుంది.

## వందే భారత్ స్లీపర్ ప్రారంభం

### ప్రధాని మోడీ పచ్చజెండా



భారత రైల్వే రంగంలో మరో సరికొత్త శకం మొదలైంది. దేశీయంగా తయారైన మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలును ప్రధాని నరేంద్ర మోడీ శనివారం పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్‌లోని హౌరా అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది. ప్రారంభోత్సవం సందర్భంగా ఈ రోజు మాల్డా టౌన్ నుంచి కామాఖ్య వరకు ఈ రైలు తన తొలి ప్రయాణాన్ని చేపట్టింది.

**తగ్గనున్న ప్రయాణ సమయం..**

ఈ స్లీపర్ రైలు అందుబాటులోకి రావడం వల్ల హౌరా గువాహటి మధ్య ప్రయాణ సమయం దాదాపు 6 గంటలు తగ్గనుంది. ఆరెంజ్, గ్రే రంగుల్లో మెరిసిపోతున్న ఈ రైలును బీఈఎంఎల్ సంస్థ ఐసీఎఫ్ సాంకేతికతతో రూపొందించింది. ఇందులో ప్రయాణీకులకు విలాసవంతమైన బర్త్‌లతో పాటు ప్రాంతీయ వంటకాలతో కూడిన మెరుగైన క్యాటరింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

**ఈశాన్య రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ..**

ప్రారంభ రోజైన నేడు కామాఖ్యహౌరా స్పెషల్ (02076) రంగియా, న్యూ జల్పాయ్‌గురి, మాల్డా టౌన్, కత్వా వంటి 13 ప్రధాన స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. మాల్దాకామాఖ్య స్పెషల్ (02075) ఏడు స్టేషన్లలో నిలుస్తుంది. ఈ రైలు కేవలం రవాణా వ్యవస్థనే కాకుండా, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ మధ్య కనెక్టివిటీని పెంచి, పర్యాటక రంగానికి కూడా ఊతమిస్తుందని రైల్వే వర్గాలు తెలిపాయి.

## రోడ్లను కమ్మేసిన పొగమంచు

**ప్రమాదాల్లో ఏడుగురి మృతి**




ఉత్తరప్రదేశ్‌ని పొగమంచు అతలాకుతలం చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా పొగమంచు తీవ్రంగా ఉండడంతో రోడ్డుపై ఏమి కనిపించక వాహనాలు ఎక్కడికక్కడ ఢీకొన్నాయి. దీంతో దాదాపు 7మంది ప్రాణాలు కోల్పోగా పెద్దఎత్తున ప్రజలు గాయపడ్డట్లు తెలుస్తోంది. ఉత్తర భారతాన్ని పొగమంచు కమ్మేసింది. శీతాకాలం కావడంతో దట్టమైన పొగమంచు రోడ్లపై అలుముకుంది. దీంతో ఉత్తరప్రదేశ్‌లోని 15 జిల్లాల్లో 40కి పైగా రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు అధికారులు తెలిపారు. వాహనాలు ఢీకోనడంతో వేరువేరు ప్రమాద ఘటనల్లో ఏడుగురు మృతిచెందగా 50 మందికి పైగా గాయాలైనట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో 100కు పైగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు తెలిపారు.

ఇదిలా ఉండగా జమ్మూకశ్మీర్‌లో అత్యంత కఠినమైన చలికాలం చిల్లైకలాన్ కొనసాగుతుంది. దీంతో కశ్మీర్ అంతటా ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీల్లోకి వెళ్లాయి. అత్యధికంగా షోపియాన్ ప్రాంతంలో 5.6 డిగ్రీలు, శ్రీనగర్ 4 డిగ్రీలు, గుల్మార్గ్ 4.2 డిగ్రీలు, సోనామార్గ్ 2.9, పహల్గామ్ 2.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో చలికాలం అత్యంత ఎక్కువగా ఉండే కాలాన్ని చిల్లైకలాన్ అంటారు. ఇది డిసెంబర్ 21న ప్రారంభమై జనవరి 30 వరకూ ఉంటుంది. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలలోకి వెళతాయి.

## బీజాపుర్‌లో ఎదురుకాల్పులు

**ఇద్దరు మావోయిస్టుల మృతి**



**చర్ల:** ఛత్తీస్‌గఢ్ బీజాపుర్ జిల్లాలోని జాతీయ ఉద్యానవనంలో మావోయిస్టులు, భద్రతాబలగాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఇప్పటివరకు ఇద్దరు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. ఇక్కడి నేషనల్ పార్క్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. దీంతో బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని ఆపరేషన్ చేపట్టాయి. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి.

మృతుల్లో మావోయిస్టు పార్టీ కీలక నేత పాపారావు (56) ఉన్నట్లు సమాచారం. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు అయిన అతడిపై రూ.40 లక్షల రివార్డు ఉంది. కొద్ది రోజుల క్రితం ఇదే అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతి చెందగా.. అందులో పాపారావు భార్య ఊర్మిల ఉన్నారు.

## పెట్రోల్ డబ్బులు అడిగినందుకు కారుతో తొక్కించి చంపారు

### బంగ్లాదేశ్‌లో మరో హిందువు దారుణ హత్య



బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండ ఆగడం లేదు. తాజాగా కారుతో తొక్కించి మరి మరో హిందువును పొట్టన పెట్టుకున్నారు. పెట్రోల్ బంక్ లో ఇందనం నింపుకుని డబ్బులు అడిగిన పాపానికి ఈ దారుణానికి పాల్పడినట్లు స్థానిక మీడియా శనివారం నివేదించింది. 30 ఏళ్ల రిపోన్ సహా అనే వ్యక్తి రాజ్‌బరిలోని గోలాండ మోర్ సమీపంలోని కరీం ఫిల్లింగ్ స్టేషన్‌లో పని చేస్తున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున పెట్రోల్ బంక్ లోకి ఒక బ్లాక్ కలర్ ల్యాండ్ క్రూయిజర్ వచ్చింది. బంగ్లాదేశ్ కరెన్సీ లో 5000 టాకా విలువైన ఇంధనాన్ని ఫిల్ చేయించుకున్నారు. అయితే డబ్బు ఇవ్వకుండానే వెళ్లి పోతుండగా ఆ వాహనాన్ని సహా ఆపేందుకు ప్రయత్నించగా ఆ డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా సహాను తొక్కించి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనలో సహా స్పాట్ లోనే చనిపోయాడు.

**వాహనం యజమానికి ఆ పార్టీతో లింకులు**

ఈ హత్యను రాజ్ బరి సదర్ పోలీసులు ధృవీకరించారు. ప్రమాదంగా కాకుండా మర్డర్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు. వాహనం యజమాని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ రాజ్ బరి జిల్లా యూనిట్ మాజీ కోశాధికారి అని తెలిపారు. వాహనంతో పాటు దాని యజమానిని అరెస్టు చేశామని వెల్లడించారు. కాగా ఈ ఘటన బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న హింసాకాండకు అద్దంపడుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కొందరు వేలం వేస్తే.. ఇంకొందరు అమ్మేశారు




నోబెల్ ప్రైజ్.. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకోవాలని ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది శాస్త్రవేత్తలు, రచయితలు కలలు కంటారు. ఈ అవార్డు అందుకోవడం అత్యంత గౌరవంగా భావిస్తారు. అలాంటి పురస్కారాన్ని వెనెజువెలా విపక్ష నేత మారియా కొరీనా మచాడో.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు ఇచ్చేశారు. దీంతో ఇదికాస్తా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే, వచ్చిన 'నోబెల్'ను వదులుకోవడం కొత్తేం కాదు. గతంలో పలువురు గ్రహీతలు అనేక కారణాలతో వాటిని వేలం వేయడం, విక్రయించడం వంటివి చేశారు. ఆ సందర్భాలేంటో చూద్దాం..!

2021లో రష్యా జర్నలిస్టు దిమిత్రి మురాటోవ్ నోబెల్ శాంతి బహుమతి అందుకున్నారు. అయితే, ఆ మరుసటి ఏడాదే దాన్ని ఆయన వేలం వేయగా.. రికార్డు స్థాయిలో 103.5 మిలియన్ డాలర్లు పలికింది. ఆ మొత్తాన్ని ఉక్రెయిన్ శరణార్థుల్లో ఉన్న చిన్నారుల సంక్షేమం కోసం యునిసెఫ్‌కు విరాళంగా ఇచ్చారు.

అమెరికా శాస్త్రవేత్త జాన్ నాష్ ఆర్థికశాస్త్రంలో నోబెల్ తీసుకున్నారు. ఆ అవార్డును 2019లో క్రిస్టీస్ ఆక్షన్ సంస్థ వేలం వేయగా.. 7,35,000 డాలర్లు పలికింది. ఈ మొత్తాన్ని జాన్ నాష్ పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్‌కు ఇచ్చేశారు.

1962లో అమెరికా శాస్త్రవేత్త జేమ్స్ డి.వాట్సన్ వైద్యశాస్త్రంలో నోబెల్ అందుకున్నారు. అయితే, శాస్త్రీయ పరిశోధనల కోసం విరాళాలు సేకరించే క్రమంలో ఆ పురస్కారాన్ని ఆయన విక్రయించగా.. రష్యాకు చెందిన బిలియనీర్ అలిషెర్ ఉస్మనోవ్ కొనుగోలు చేశారు. ఆ పురస్కారాన్ని అలిషెర్ తన వద్ద ఉంచుకోకుండా తిరిగి వాట్సన్‌కే ఇచ్చేశారు ఈ అవార్డు శాస్త్రవేత్త వద్ద ఉండటమే సరైందని నాడు బిలియనీర్ అన్నారు.

1939లో సోవియెట్ యూనియన్ ఫిన్‌లాండ్‌ను ఆక్రమించింది. ఆ సమయంలో ఫిన్‌లాండ్ ప్రజల కోసం విరాళాలు సేకరించేందుకు డెన్మార్క్ శాస్త్రవేత్తలు నీల్స్ బోర్, ఆగస్ట్ క్రోగ్ తమ నోబెల్ పురస్కారాలను వేలం వేశారు. ఈ వేలంలో అవార్డు కొనుక్కున్నవారు కొంతకాలం తర్వాత డెన్మార్క్ మ్యూజియంలకు వాటిని ఇచ్చేశారు.

నీల్స్ బోర్ కుమారుడు ఆగే బోర్ కూడా 1975లో ఫిజిక్స్‌లో నోబెల్ అందుకున్నారు. దాన్ని 2011లో వేలం వేశారు. అయితే, 2019లో ఆయనకు మరోసారి నోబెల్ దక్కడం విశేషం.

నాజీ సానుభూతిపరుడైన నార్వే రచయిత నట్ హామ్సన్‌కు 1920లో నోబెల్ సాహిత్య పురస్కారం దక్కింది. దాన్ని ఆయన రెండో ప్రపంచ యుద్ధం సమయంలో నాజీ జర్మనీ మంత్రి జోసెఫ్‌కు బహుమతిగా ఇచ్చేశారు.

అమెరికా పర్యటనలో ఉన్న మచాడో తన నోబెల్‌ను ట్రంప్‌నకు ఇచ్చిన సంగతి తెలిసిందే. వెనెజువెలా ప్రజల స్వేచ్ఛ కోసం కృషి చేస్తున్న ట్రంప్‌నకు ఇది గుర్తింపు అని ఆమె పేర్కొన్నారు. ఈ పరిణామాలపై నోబెల్ కమిటీ కూడా స్పందించింది. ఇలా తన పురస్కారాన్ని మరొకరికి ఇవ్వడం చట్టబద్ధం కాదని స్పష్టంచేసింది. నార్వే నోబెల్ ఇనిస్టిట్యూట్, నోబెల్ కమిటీ నిబంధనల ప్రకారం.. ఒకసారి నోబెల్ ప్రకటించిన తర్వాత..దాని రద్దు, బదిలీ చేయడం లేదా ఇతరులతో పంచుకోవడం కుదరదు. అయితే గ్రహీతలు తమ మెడల్ లేదా నగదు బహుమతిని ఏదైనా చేసుకునే స్వేచ్ఛ ఉంటుంది. కానీ, అధికారికంగా మాత్రం పురస్కారం వారి పేరు మీదే ఉంటుంది.

## యూఎస్‌కు పెట్టుబడులు తెచ్చేది భారత్

ప్రపంచ దేశాలతో అమెరికా సంబంధాలపై ఆ దేశ కాంగ్రెస్ సభ్యుడు, రిపబ్లికన్ పార్టీ నేత రిచ్ మెక్‌కార్మిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ కంటే భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవడం అవసరమని ట్రంప్ యంత్రాంగానికి సూచించారు. ఎందుకంటే అమెరికాకు పెట్టుబడులు తీసుకువచ్చేది భారత్ మాత్రమేనని..పాక్ కాదని అన్నారు. అంతేకాకుండా ప్రతిభావంతులైన వేలాది మంది నిపుణులను, ఉద్యోగులను భారత్ సరఫరా చేస్తోందన్నారు. దేశాభివృద్ధిలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. యూఎస్ కంపెనీలు కూడా భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయన్నారు. భారత్‌ను దూరం చేసుకుంటే అమెరికాకే నష్టమని వ్యాఖ్యానించారు.

అయితే రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించుకోమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎన్నిసార్లు హెచ్చరించినప్పటికీ భారత్ మాస్కో నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగిస్తుండడం ఆయనకు నచ్చట్లేదని మెక్‌కార్మిక్ పేర్కొన్నారు. అందువల్లే ట్రంప్ భారత్‌తో కఠినంగా వ్యవహరిస్తున్నారన్నారు. కానీ భారత ప్రధాని నరేంద్ర మోదీ వారి జాతీయ ప్రయోజనాల గురించి ఆలోచించి..చౌకగా లభించే రష్యా చమురును కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు.

## 'నన్ను చంపినా నేను ఆ యువకులతోనే ఉంటా'

**కాన్పూర్:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో షాకింగ్ ఘటన జరిగింది. ఓ యువకుడు తన భార్యను గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం పోలీస్ స్టేషన్‌కి వెళ్లి లొంగిపోయాడు. శనివారం ఉదయం ఈ ఘటన మహారాజ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కలకలం రేపింది. సార్... నేను నా భార్యను గొంతు నులిమి చంపేశా. ఆమె శరీరం ఇంట్లో దుప్పటిలో చుట్టి ఉంది" అని చెప్పాడు.

భార్యను హత్య చేసిన తర్వాత సచిన్ నాలుగు గంటల పాటు నగరంలో తిరిగాడు.. పారిపోవాలనుకున్నాడు. చివరికి లొంగిపోవాలని నిర్ణయించుకున్నాడని పోలీసులు తెలిపారు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని.. సంఘటనా స్థలానికి అతని భార్య శ్వేత మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఫతేహ్‌పూర్ జిల్లా మోహన్‌పూర్ గ్రామానికి చెందిన సచిన్, శ్వేత ప్రేమించుకున్నారు. కుటుంబ సభ్యులు అభ్యంతరం తెలపడంతో కోర్టులో పెళ్లి చేసుకున్నారు. మొదట సూరత్‌లో నివసిస్తూ సచిన్ ఫ్యాక్టరీలో పనిచేశాడు. నెలరోజుల తర్వాత కాన్పూర్‌కి వచ్చి గది అద్దెకు తీసుకుని, ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో భార్య ప్రవర్తనపై సచిన్‌కు అనుమానం కలిగింది. శ్వేత ఖాతాలో తరచూ డబ్బు జమ అవుతుండటంపై సచిన్ నిలదీశాడు. ఆమె తన అమ్మమ్మ పంపిందని చెప్పింది. ఎదురింట్లో ఉండే యువకులపై కూడా భర్తకు అనుమానం కలిగింది.

భార్య ప్రవర్తనపై నిగ్గు తేల్చడానికి సచిన్.. స్నేహితులతో పార్టీకి వెళ్తున్నానని.. ఇంటికి రానంటూ భార్యకు తెలిపాడు. కానీ తిరిగి వచ్చి గది తలుపు తెరిచి ఉండగా, భార్యతో పాటు ఇద్దరు యువకులు ఉన్నారు. దీంతో వారి మధ్య గొడవ జరిగింది. స్థానికులు 112 ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్‌కి కాల్ చేయడంతో పోలీసులు వారిని స్టేషన్‌కి తీసుకెళ్లారు. దంపతులను పోలీసులు కౌన్సెలింగ్ చేసి ఇంటికి పంపించారు.

ఇంటికి చేరుకున్న తర్వాత సచిన్‌కు భార్యతో గొడవ మరింత ముదిరింది. "నన్ను చంపినా నేను ఆ యువకులతోనే ఉంటాను" అంటూ శ్వేత బెదిరించిందని సచిన్ పోలీసులకు తెలిపాడు. దీంతో ఆగ్రహంతో ఆమెను గొంతు నులిమి చంపేసినట్లు పోలీసులకు తెలిపాడు.

## ఎటు చూసినా ఆందోళనలే

### ఇరాన్ పరిస్థితులను వివరించిన భారతీయులు



ఇరాన్ లో పరిస్థితులు క్షీణించడంతో అక్కడ చిక్కుకున్న భారతీయులను విదేశాంగ శాఖ సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చింది. తొలివిడతలో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి తర్వాత పలువురు భారతీయులు దిల్లీకి చేరుకున్నారు. అనంతరం వారు ఇరాన్‌లో పరిస్థితుల గురించి మీడియాతో మాట్లాడారు. ఇరాన్‌లో ఎక్కడ చూసినా ఆందోళనకారులే ఉన్నారని.. ఇంటి నుంచి బయటకు వచ్చే పరిస్థితులే లేవన్నారు. వీధుల్లో నిరసనకారుల మృతదేహాలు, ప్రజల హాహాకారాలతో పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు.

ఇంటర్నెట్ సదుపాయం నిలిపివేయడంతో తమ పరిస్థితిని కుటుంబసభ్యులకు వివరించే అవకాశం లేక తీవ్ర భయాందోళనకు గురయ్యామన్నారు. విదేశాంగశాఖ అధికారులను సంప్రదించడానికి కూడా వీలు కాలేదన్నారు. ఈ రెండు వారాలపాటు క్షణమొక యుగంలా గడిచిందన్నారు. తిరిగి భారత్‌కు వస్తామనుకోలేదని..ఇటువంటి క్లిష్టసమయంలో తమను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తమ వారి కోసం విమానాశ్రయానికి చేరుకున్న కుటుంబసభ్యులు మాట్లాడుతూ.. చాలా రోజులుగా తమ వారితో ఎటువంటి సంప్రదింపులు లేవన్నారు. ఇరాన్‌లో ఉద్రిక్తతల నేపథ్యంలో వారి పరిస్థితిపై తాము ఆందోళన చెందామని.. కానీ మోదీ ప్రభుత్వం చొరవతో తమ కుటుంబసభ్యులు తిరిగి వచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు. ఇరాన్‌లో ప్రస్తుతం 10 వేలమందికి పైగా భారతీయులు (విద్యార్థులు సహా) నివసిస్తున్నట్లు అంచనా. వివిధ ప్రాంతాల్లో ఉన్న వీరిని సంప్రదించేందుకు టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయ సిబ్బంది ప్రయత్నాలు చేస్తోంది. అనేక ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడం, మరికొన్ని ప్రాంతాల్లో అప్పుడప్పుడు పనిచేస్తుండడం ఇందుకు ఇబ్బందికరంగా మారినట్లు తెలుస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారిని చేరుకునేందుకు ఎంబసీ సిబ్బంది ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. అందుబాటులో ఉన్న మార్గాల్లో దేశాన్ని వీడాలని విదేశాంగ శాఖ వారికి సూచించింది. స్వదేశానికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్న వారిని సురక్షితంగా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటోంది.

## రిపబ్లిక్ డే అలర్ట్

**ఉగ్ర ముప్పుపై నిఘా వర్గాల హెచ్చరికలు**

ఈ ఏడాది గణతంత్ర వేడుకలను లక్ష్యంగా చేసుకొని దిల్లీలో దాడులకు ఉగ్ర సంస్థలు ప్రణాళికలు రచిస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా ఉన్న ఉగ్ర సంస్థలు రిపబ్లిక్ డే రోజున దిల్లీ సహా దేశంలోని ప్రముఖ నగరాల్లో దాడులకు ప్రయత్నించవచ్చని తెలిపాయి. దేశ అంతర్గత భద్రతను దెబ్బతీసేందుకు ఖలిస్థానీ, ఇతర రాడికల్ హ్యాండ్లర్లు స్థానిక గ్యాంగ్‌స్టర్లను ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నాయి. హరియాణా, పంజాబ్, దిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్‌లలో ఉగ్రనెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపాయి. గతేడాది దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు జరిగిన నేపథ్యంలో.. నిఘా వర్గాల హెచ్చరికలపై అధికారులు అప్రమత్తమయ్యారు. దిల్లీ సహా ఇతర ప్రముఖ నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని అన్నిరాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేశారు.

## నా బంగ్లాను కూల్చిన వారిని ప్రజలు వెళ్లగొట్టారు: కంగనా రనౌత్



మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. ముఖ్యంగా బృహన్ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌లో అతిపెద్ద పార్టీగా అవతరించింది. దీనిపై భాజపా ఎంపీ, నటి కంగనా రనౌత్ ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా గతంలో ముంబయిలోని ఆఫీసు కూల్చివేత ఘటనను గుర్తుచేసుకుంటూ ఉద్ధవ్ ఠాక్రే పార్టీపై విమర్శలు గుప్పించారు. "బీఎంసీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించడం చాలా గొప్ప విషయం. గతంలో నన్ను (ఆఫీసు కూల్చివేతను ఉద్దేశిస్తూ) వేధించిన వారిని, నా బంగ్లాను కూల్చేసిన వారిని, మహారాష్ట్ర నుంచి వెళ్లిపోవాలని నన్ను బెదిరించిన వారిని... ఇప్పుడు రాష్ట్రమే వదిలేసింది. మహిళలపై ద్వేషభావం ఉన్న బంధుప్రీతి మాఫియాకు ప్రజలు సరైన చోటు చూపించారు" అని కంగనా రనౌత్ దుయ్యబట్టారు. 2020లో ముంబయిలోని బాంద్రాలో గల కంగనా రనౌత్ కార్యాలయంలో కొంత భాగాన్ని అప్పటి బీఎంసీ అధికారులు అక్రమ కట్టడం పేరుతో కూల్చేశారు. దీనిపై అప్పట్లో ఆమె ముంబయి కోర్టును ఆశ్రయించగా.. అధికారుల తీరుపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. "బీఎంసీది కక్ష సాధింపు చర్యలాగే కన్పిస్తోంది. కంగనాను బెదిరించేందుకే ఆమె కార్యాలయాన్ని కూల్చినట్లుగా స్పష్టంగా తెలుస్తోంది. ఈ చర్యలను తక్షణమే ఆపాలి. నటికి జరిగిన నష్టాన్ని బీఎంసీనే పూడ్చాలి" అని కోర్టు ఆనాడు తీర్పు వెలువరించింది.

బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్య కేసు దర్యాప్తు గురించి నాడు కంగనా రనౌత్ మాట్లాడుతూ..మూవీ మాఫియా కంటే ముంబయి పోలీసులంటేనే భయంగా ఉందని పేర్కొన్నారు. అవి కాస్తా రాజకీయ దుమారం రేపాయి. దీంతో శివసేన నేతలు, నటికి మధ్య కొన్ని రోజుల పాటు మాటల యుద్ధం సాగింది. ఆ సమయంలో ఈ కూల్చివేత చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది.



## పురుషులకు సైతం ఫ్రీ బస్!

### ఏఐడీఎంకే సంచలన ఎన్నికల హామీలు ప్రకటన

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమరానికి ఏఐడీఎంకే ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది. ఇవాళ పార్టీ వ్యవస్థాపకుడు ఎంజీ రామచంద్రన్ 109వ జయంతిని పురస్కరించుకుని, పార్టీ ప్రధాన కార్యాలయంలో నివాళులర్పించిన అనంతరం పళనిస్వామి ఐదు కీలక హామీలను ప్రకటించారు. మేనిఫెస్టో కమిటీ పర్యటనలు పూర్తికాకముందే ప్రజల్లోకి వెళ్లేందుకు కీలక నిర్ణయాలు వెల్లడించారు.

**పురుషులకు ఉచిత బస్సు ప్రయాణం**

ప్రస్తుతం మహిళలకు అందుతున్న ఉచిత సిటీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని పురుషులకు కూడా వర్తింపజేస్తామని ప్రకటించారు. దీనివల్ల సామాన్య, మధ్యతరగతి పురుషులపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. అలాగే 'మగళిర్ కులవిళక్కు' పథకం కింద ప్రతి కుటుంబంలోని మహిళా యజమానికి నెలకు రూ. 2,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తామన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని వారికి ప్రభుత్వమే స్థలం ఇచ్చి కాంక్రీట్ ఇళ్లు, పట్టణాల్లో బహుళ అంతస్తుల అపార్ట్మెంట్లు నిర్మించి నిరుపేదలకు పంపిణీ చేస్తామన్నారు. ఎస్సీ సామాజిక వర్గాల్లో కొత్తగా పెళ్లైన జంటలకు ప్రత్యేకంగా ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.

**అమ్మ టూ వీలర్ స్కీమ్**

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని 150 రోజులకు పెంచుతామని హామీ ఇచ్చారు. అమ్మ టూ వీలర్ స్కీమ్ కింద 5 లక్షల మంది మహిళలకు ద్విచక్ర వాహనాల కొనుగోలుపై రూ. 25,000 సబ్సిడీ అందిస్తామని వెల్లడించారు.

**మా పథకాన్ని డీఎంకే కాపీ కొట్టింది**

రాష్ట్రం ఇప్పటికే అప్పుల్లో ఉండగా ఇన్ని ఉచిత పథకాలు ఎలా సాధ్యమని మీడియా ప్రశ్నించగా.. పళనిస్వామి అందుకు ధీటుగా స్పందించారు. ప్రస్తుత డీఎంకే ప్రభుత్వానికి పరిపాలనా దక్షత లేదని. తాము అధికారంలో ఉన్నప్పుడు కరోనా కష్టకాలంలో కూడా ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా నడిపినట్లు తెలిపారు. సరైన ప్రణాళిక, పరిపాలనా సామర్థ్యం ఉంటే ఇవన్నీ సాధ్యమేనని అని ఆయన స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో తాము రూ. 1,500 ఇస్తామని చెబితే, డీఎంకే దాన్ని కాపీ కొట్టిందని, కానీ ఇప్పుడు తాము మరింత మెరుగైన పథకాలతో ప్రజల ముందుకు వస్తున్నామని పళనిస్వామి తెలిపారు. మేనిఫెస్టో కమిటీ నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని భారీ పథకాలను ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.

## ఆ పెన్సిల్ గీతలు ఎంత తప్పో నేటితరానికి తెలియాలి

### 'దేశ విభజన'పై సుధామూర్తి



**జైపుర్:** దేశ చరిత్ర, ముఖ్యంగా దేశ విభజనకు దారితీసిన పరిస్థితులను నేటితరం పిల్లలు తప్పనిసరిగా అర్థం చేసుకోవాలని రాజ్యసభ ఎంపీ, ప్రముఖ రచయిత్రి సుధామూర్తి అన్నారు. దేశ విభజన జరగడం తప్పని, భవిష్యత్తులో అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. రాజస్థాన్‌లో జరుగుతోన్న జైపుర్ సాహిత్య వేడుకలో సుధామూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ విభజనపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.

"నీకు చరిత్ర తెలియకపోతే.. భవిష్యత్తును అర్థం చేసుకోలేవు. దేశ విభజన నాటి పరిస్థితులు గుర్తొస్తే.. ఆ పరిణామాల గురించి నేటితరానికి తెలియజేయాలని నేను చాలాసార్లు అనుకున్నా. భారత సంప్రదాయాలు, భాషల గురించి ఏమీ తెలియని ఓ వ్యక్తి పెన్సిల్ (నాటి వైస్రాయ్‌ను ఉద్దేశించి) తీసుకుని గీత గీసి.. ఇవి మీ సరిహద్దులని చెప్పారు. ఆ విభజన కారణంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వలస వెళ్లిన వారి గురించి ఆలోచిస్తే చాలా బాధగా ఉంటుంది. ఓసారి నేను పాకిస్థాన్‌కు వెళ్లినప్పుడు అక్కడి మ్యూజియంకు వెళ్తే విదేశీయురాలినని ఎక్కువ ఛార్జ్ చేశారు. ఒకప్పుడు అది మన అఖండ భారతంలోని భాగమే కదా.. ఇప్పుడు సరిహద్దుల కారణంగా విదేశమైందన్న ఆలోచన నన్ను చాలా బాధ పెట్టింది" అని సుధామూర్తి గుర్తుచేసుకున్నారు.

"ఈ భూమి, మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ ఊరికే రాలేదన్న విషయాన్ని ఇప్పటి పిల్లలకు చెప్పాలనుకుంటున్నా. మన పూర్వీకులు ఎంతో కష్టపడి వాటిని సాధించారు. ఎంతోమంది ఇళ్లను కోల్పోయినా..సంకల్ప బలంతో వారి జీవితాలను పునర్ నిర్మించుకున్నారు. దేశ విభజన కోసం ఆనాడు తీసుకున్న ఓ తప్పుడు నిర్ణయం ఎన్నో తరాలపై ప్రభావం చూపిస్తోంది" అని సుధామూర్తి వివరించారు. ఈ విషయాలన్నీ యువతరానికి తెలియజేసేందుకు 'ది మ్యాజిక్ ఆఫ్ ది లాస్ట్ ఇయర్‌రింగ్స్' పుస్తకాన్ని రాసినట్లు తెలిపారు. తన మనవరాలు అనౌష్క శర్మను ఆధారంగా చేసుకునే ఈ పుస్తకంలోని ప్రధాన పాత్రను తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు.

# ఆలయ అభివృద్ధికి పాటుపడతా

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**కరీంనగర్, వుదయం :**



తిమ్మాపూర్ మండలం అల్గునూర్ గ్రామంలోని శ్రీగంగమ్మ-కట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధికి పాటుపడతానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. ఎస్డీఎఫ్ కింద 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించినగంగమ్మ-కట్టమైసమ్మ గుడి ప్రహరీ గోడను శనివారం ఆయన ప్రారంభించారు.
అనంతరం 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. గ్రామప్రజలు కూడా ఆలయ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అంతేకాకుండా గ్రామానికి సంబంధించిన సమస్యలు తన దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గంగమ్మ కట్టమైసమ్మ గుడి చైర్మన్ గోదుమ వెంకన్న, ధర్మకర్తలు పాశం బాలయ్య, వెంకర్ల నగేష్,జి.కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,
మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, పార్టీ జిల్లా కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది లక్ష్మి నారాయణరెడ్డి, కంది అశోక్ రెడ్డి, కాలువ మల్లేశం, కాత కొమురయ్య, చిందం కిష్టయ్య, దాసరి నాగేందర్, ముంజ శ్రీకాంత్, పాశం కిరణ్, ఐతం మహేశ్, నర్సింగాపూర్ సర్పంచ్ పెరుక రవీందర్, మహాత్మానగర్ సర్పంచ్ సంపత్, ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం కులసంఘాలను మోసం

- ఓట్ల కోసం కులసంఘాలను మోసం చేస్తున్న మంథని ఎమ్మెల్యే...
- కుల సంఘ భవన నిర్మాణాల్లో కుల వివక్ష చూపించిండు
- మంథని దాటి రాష్ట్రాన్ని మోసం చేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్
- ప్రజల్లో చైతన్యం వచ్చే వరకు పోరాటం చేస్తూనే ఉంటా
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, వుదయం :**
ఎన్నికలు వస్తేనే అభివృద్ధి పనులు గుర్తుకు వచ్చే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఈసారి ఓట్ల కోసం కుల సంఘాలను మోసం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అక్టోబర్ మాసంలో కుల సంఘాలకు భవనాలు మంజూరు చేశానంటూ పాలాభిషేకాలు చేయించుకున్న మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ ఆ భవనాలకు జనవరి 12న శంఖుస్థాపనలు చేశారని అన్నారు. అయితే మంథని పట్టణంలోని పోచమ్మ గుడి వద్ద మేర, పూసల, స్వర్ణకార, కుమ్మరి, నాయి బ్రాహ్మణ కుల సంఘాలకు ఒకే చోట భవన నిర్మాణాల కోసం శిలాఫలకాలు వేసి శంఖుస్థాపన చేశారని, అయితే ఆ ప్రాంతమంతా వాగు ఒడ్డున ఉందని, ముంపుకు గురయ్యే ప్రాంతంలో కులసంఘ భవనాలు నిర్మించడం ఏంటని ప్రశ్నించారు. బఫర్ జోన్, నాలా నద్దీ ప్రాంతాల్లో నిర్మించిన నిర్మాణాలను తొలగిస్తున్న క్రమంలో ఇక్కడ భవనాలు నిర్మిస్తామ న డ ంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సాధారణంగా టెండర్లు పూర్తయి సైట్ ఆధీనంలోకి వచ్చి కాంట్రాక్ట్ చేతికి సైట్ అందిన తర్వాతనే శిలాఫలకాలు వేసి శంఖుస్థాపనలు చేస్తుంటారని, ఒక్కోసారి కాంట్రాక్ట్ వచ్చి సైట్ ఆదీనంలోకి రాకపోసే క్యాన్సల్ అయ్యే ప్రమాదం కూడా ఉంటుందని ఆయన వివరించారు. కానీ ఇక్కడ ఏమీ లేకుండానే కేవలం టెండర్లు పిలిచి శంఖుస్థాపనలు చేసి కుల సంఘాలను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మోసం చేశాడని అన్నారు. అంటే వాగు ఒడ్డున ఉన్న కులసంఘా భవనాలన్నీ వాగులో కొట్టుకుపోవాలన్నదే ఆయన ఆలోచననా అని ప్రశ్నించారు. అంతేకాకుండా ఈ కులసంఘ భవనాలు గ్రామస్థాయిలోనా లేక మండల స్థాయిలోనా నియోజకవర్గ స్థాయిలోనా అనేది ఏదీ చెప్పడం లేదని, స్పష్టత లేకుండా కుల సంఘాలకు శిలాఫలకాలు వేసి ఆ సంఘాల్లో లొల్లి పెట్టించడమే మంథని ఎమ్మెల్యే ఆలోచన అని ఆయన అన్నారు. పోచమ్మగుడి ప్రాంతంలో భవనాలు నిర్మించాలంటే ముందుగా వాగుకు సీసీవాల్స్ కట్టి రక్షణ ఉందని తేలిన తర్వాతనే శంఖుస్థాపనలు చేయాల్సి ఉండగా ఆ దిశగా చేయలేదన్నారు. ఓట్లు వస్తనే ఇవన్నీ మంథని ఎమ్మెల్యేకు గుర్తుకు వస్తాయని, రెండేళ్ల కాలంలో కులసంఘ భవనాలు ఎందుకు గుర్తుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. కేవలం ఓట్లు మాత్రమే దుద్దిళ్ల కుటుంబానికి కావాలని, ప్రజలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని తేలిందన్నారు. అంతేకాకుండా బీద కులాలన్నింటిని ఊరి బయటపడేసి వాళ్లకు కావాల్సిన కుల సంఘాలకు మాత్రం మంథనిలో చోటు ఇచ్చారని, అంటే ఇక్కడ కులవివక్ష చూపినట్లే కదా అని అన్నారు. కాపు కుల సంఘానికి కూచిరాజ్‌పల్లి వద్ద కేటాయింపు చేశారని ఆయన వివరించారు. కులాలు లేవని అంటూనే వివక్ష చూపిస్తున్నాడని ఆయన అన్నారు. ఇప్పటికే 420హమీల చైర్మన్‌గా మంథని నియోజకవర్గాన్ని దాటి రాష్ట్రాన్ని మోసం చేస్తున్నాడని, రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ పక్కన చేరి రాష్ట్రం దాటి దేశాన్ని సైతం మోసం చేస్తాడని ఆయన విమర్శించారు. శిలాఫలకాలు వేసినవన్నీ కుల సంఘాల భవనాల కోసం కాదని అవన్నీ ఓట్ల సంఘ భవనాలని ఆయన ఎద్దేవా చేశారు. సమాజం మేల్కొనే వరకు ప్రజలను అప్రమత్తం చేయడంలో అలసత్వం వహించకుండా నా పాత్రను పోషిస్తానని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్ర ఖజానాలో పైసాలేవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓవైపు మొత్తుకుంటుంటే నగర అభివృద్ధి సంస్థ పేరిట నిధులు ఎలా కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే బిల్లులు రాక ఎంతో మంది కాంట్రాక్టర్‌లు పనులు మధ్యలోనే ఆపేస్తున్నారని ఆయన వివరించారు,. ఇప్పటికైనా కుల సంఘాల నాయకులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మాటలకు మోసపోవద్దని, ఈనాడు శిలాఫలకాలు వేసి మున్సిపల్ ఎన్నికల పూర్తయ్యాక మిమ్మల్ని పట్టించుకోడని,
మళ్లీ ఎన్నికలు వచ్చాకనే మరోరూపంలో వచ్చి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తాడని తెలిపారు. మోసాలకు మారుపేరు అబద్దాలకు నిలువెత్తు సాక్ష్యం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అని ఆదారాలతో సహ ఈ సమాజం ముందు చూపుతున్నానని, మనం ఎప్పటి వరకు చైతన్యవంతులం కామో అప్పటి వరకు ఓట్ల కోసం మోసం చేస్తూనే ఉంటాడని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## మహారాష్ట్ర కార్పొరేషన్ ఎన్నికల్లో
# బీజేపీ కూటమి ఘన విజయం



**వుదయం , సిద్దిపేట:**
మహారాష్ట్రలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కూటమి అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించిన సందర్భంగా సిద్దిపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు కసనగొట్టు సంతోష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో సిద్దిపేట మున్సిపాలిటీని కూడా బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా బీజేపీ వైపు ప్రజల దృష్టి మరింత బలపడిందని ఆయన అన్నారు. మహారాష్ట్రలో మొత్తం 29 మేయర్ స్థానాలకు గాను 26 స్థానాలను బీజేపీ కూటమి గెలుచుకోవడం ప్రధాని నరేంద్ర మోడీ సమర్థ నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. హిందుత్వం దేశమంతటా బలంగా నిలిచిందని, ఇది ప్రజల విశ్వాసానికి ప్రతీకగా మారిందని తెలిపారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని సిద్దిపేట పట్టణ నడిబొడ్డున బస్టాండ్ సమీపంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీజేపీ దేశవ్యాప్తంగా విజయాలు సాధిస్తుందని, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడులో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
అలాగే సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుండ్ల జనార్ధన్, ఉమాపతి, తోడుపునూరి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు బొడ్డు సునీల్, సంతోష్, గందే సంతోష్, దేవేందర్, ఎర్వ గణేష్, బోగి శ్రీనివాస్, బందారం కనకరాజు, సత్తన్న చెంది, టీ. శ్రీనివాస్, యాదగిరి, వీరారెడ్డి, కార్తీక్, వెంకట్రావు, ప్రశాంత్, భాను, ప్రణయ్, సాగర్, ప్రసాద్, ఎల్లం, చెప్పయాల రాజు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# 20న ధర్మపురికి డిప్యూటీ సీఎం భట్టి రాక

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, వుదయం :**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ నెల 20వ తేదీన ధర్మపురిలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.హెలిప్యాడ్ ఏర్పా టు,సభా ప్రాంగణం తదితర ఏర్పాట్లపై అధికారులకు కీలక సూచనలు చేశారు.ఈ సంద ర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ధర్మపురి నియో జకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పర్యటనలో భాగంగా పలు కీలక పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం రూ. 200 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన.గోదావరి నది కలుషితం కాకుండా రూ. 17 కోట్లతో నిర్మించే సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్టిపి) పనులకు శంకుస్థాపన,పట్టణ సుందరీకరణ టిఎఫ్ఐడి నిధులు రూ.15 కోట్లతో ఇప్పటికే చేపట్టిన వివిధ పనుల ప్రారంభోత్సవం.ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్ల మార్పు,కొత్త స్తంభాల ఏర్పాటు కోసం రూ. 4 కోట్లు మంజూరు.పట్టణంలోని అన్ని కుల సంఘ భవనాల నిర్మాణం కోసం రూ. 2 కోట్లు కేటాయింపు.ధర్మపురిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యా ర్థులు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం సానుకూ లంగా స్పందించిందని మంత్రి గుర్తు చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.ఉప ముఖ్యమంత్రి పర్యటనను,సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరా వాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ శాఖ లఅధికా రులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికల
# రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి

**వుదయం , సిద్దిపేట:**



రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, హుస్నాబాద్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మరియు చెర్యాల మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియ శనివారం విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమాన్ని సిద్దిపేటలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐడీఓసీ) మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి అధ్యక్షతన నిర్వహించారు.జిల్లాలోని ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన ఈ రిజర్వేషన్ ప్రక్రియ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మున్సిపాలిటీలో మొత్తం స్థానాల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. మహిళా రిజర్వేషన్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్‌లను కూడా డ్రా పద్ధతిలో పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు.రిజర్వేషన్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా, శాంతియుతంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు భరోసా

## మంత్రి అడ్లూరి చేతుల మీదుగా రెట్రో ఫిట్టెడ్ స్కూటీ పంపిణీ

**ధర్మపురి ,వుదయం:**



దివ్యాంగుల సంక్షేమానికి ప్రభు త్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని నేరెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద దివ్యాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన రెట్రో ఫిట్టెడ్ స్కూటీని సర్పంచ్ బాలా గౌడ్ తో కలిసి మంత్రి లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శారీరక వైకల్యం కలిగిన వారు స్వయం సమృద్ధి సాధించేలా వాహనాలను అందిస్తున్నట్లు తెలిపారు.
అనం తరం లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు రవాణా సౌకర్యం కల్పించినందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో నాయకులు సంగనభట్ల దినేష్, జైసుబుక్, గోవిందపల్లి సర్పంచ్ లలిత రాజేశం,గ్రామ శాఖ అధ్యక్షుడు పురంశెట్టి మల్లేశం, గోవిందపల్లె-నేరెళ్ల మాజీ ఎంపీటీసీ ఇంద్రాల మల్లేశం పాల్ వార్డు సభ్యులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నా రు.

# కొత్తగట్టు జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కరీంనగర్ ,వుదయం:**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని శ్రీ మత్స్యగిరీంద్రస్వామి వారి జాతర పోస్టర్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు.
శనివారం ఆయన ఆలయ సన్నిధిలో ఈ పోస్టర్ ను ఆలయ చైర్మన్ కోరం రాజిరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ.సుధాకర్, ఆలయ అర్చకులు శేషం మురళీధరస్వామి,ధర్మకర్తలు రామగిరి తిరుమల, ఎం.లక్ష్మణ రావు, మీస రవీందర్, తాడిచెర్ల తిరుపతి, కె.రత్నం, ఎడ్ల తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వాగౌడ్, హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, పార్టీ నాయకులు తాడిచర్ల తిరుపతి, కవ్వ పద్మ, గట్టు తిరుపతి, గొట్టె మధు తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతి ద్వారా
# మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

కరీంనగర్ కలెక్టర్ డాక్టర్ పమేలా సత్పతి.

**కరీంనగర్ ,వుదయం :**




లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందన్నారు.ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చొప్పదండి హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో, కరీంనగర్ కార్పొరేషన్ లో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫోల్ దేశాయ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ప్రతిభ పురస్కారం
## కవి దేవులపల్లి రమేశ్‌కు

**వుదయం , సిద్దిపేట :**



నంగునూరు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కవి, రచయిత దేవులపల్లి రమేశ్ జాతీయ ప్రతిభ పురస్కారానికి ఎంపికయ్యారు. మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో అతిథి ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న రమేశ్, సాహిత్య రంగంలో చేస్తున్న అక్షర సేవలు, సాహితీ-సాంస్కృతిక తపన, సృజనాత్మక రచనా ప్రతిభను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, ప్రాచీన కవుల వారసులచే నిర్వహించ బడుతున్న సాహితీ-సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా ఈ జాతీయ ప్రతిభ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు.ఈ మేరకు శ్రీశ్రీ కళావేదిక మేనేజింగ్ డైరెక్టర్ డా. కత్తి మండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, ప్రపంచ తెలుగు సంస్కృతిక కళావేదిక ప్రతినిధులు అధికారికంగా ప్రకటించారు. ఈ నెల 21వ తేదీ బుధవారం విజయవాడలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో దేవులపల్లి రమేశ్‌కు జాతీయ ప్రతిభ పురస్కారం ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా దేవులపల్లి రమేశ్ మాట్లాడుతూ, తనకు ఈ గౌరవాన్ని అందించిన సాహితీ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. సాహిత్యమే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులో మరింతగా సమాజ హితానికి ఉపయోగపడే రచనలు చేయడానికి ఈ పురస్కారం ప్రోత్సాహంగా నిలుస్తుందని అన్నారు. రమేశ్‌కు లభించిన ఈ అరుదైన గౌరవంపై పలువురు సాహితివేత్తలు, కవులు,
రచయితలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## కుమారస్వామి కుటుంబానికి యూత్ , మహిళా సంఘం అండగా!



**రాయపర్తి వుదయం :**
మండలం,వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన సుదగాని కుమారస్వామి అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబానికి వెంకటేశ్వరపల్లి యూత్ , వెంకటేశ్వర మహిళా సంఘం అండగా నిలిచి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి యూత్ పదివేలు, మహిళా సంఘం పదివేలు ఆర్థిక సహాయం అందించారు.
అందించినవారు
వెంకటేశ్వర పల్లి యూత్ అధ్యక్షులు నకిరేటి ప్రవీణ్, ఉపాధ్యక్షులు కొనుకటి సతీష్, కోశాధికారి కొనుకటి భరత్, సి ఎ పెదగాని సరిత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మత్తులో అధికారులు
# విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

- మీకెంత సంబంధిత శాఖ అధికారుల తీరు..?
  ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ

జయశంకర్ **భూపాలపల్లి ,వుదయం :**



మహాదేవపూర్ మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగుతున్న సంబంధిత శాఖ అధికారులు మత్తులో ఉంటున్నారా లేక మాకెంతో మీకెంత అనే రీతిలో వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారా అని అధికారుల తీరుపై మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ శనివారం ఒక ప్రకటనలో ఆరోపిస్తూ వెల్లడించారు మహాదేవపూర్ మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాప్ లపై నియంత్రణ లేకపోవడం విచ్చలవిడిగా వాడకు ఒక్క బెల్ట్ షాపు వల్ల యువత పూర్తిగా మత్తుకు బానిసై చెడు వ్యసనాలకు దగ్గరవుతూ యువత జీవితాలని ఆగం చేసుకునే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మండల కేంద్రంలో నడుస్తున్న బెల్ట్ షాపులపై సంబంధిత శాఖ ఎందుకు మౌనంగా ఉన్నదని కేవలం సేల్స్ కోసం జనాలని మత్తుకు అలవాటు చేసే విధంగా ఆ శాఖ వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని పూర్తిగా బెల్ట్ షాపులను నిర్మూలించాలని తద్వారా యువతను రక్షించేవారు అవుతారని అన్నారు
బెల్ట్ షాపుల నిర్వహణపై చర్యలు తీసుకోకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ పూర్తిగా బెల్ట్ షాపులకు విరుద్ధమని మండలంలో విచ్చలవిడి బెల్ట్ దందాకు ముగింపు పలకాలని మత్తులో ఉన్న సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనులపై కరపత్రాల పంపిణీ

## తాము చేసిన అభివృద్ధి పనులే పార్టీ అభ్యర్థుల విజయానికి దోహదపడతాయి



**రామకృష్ణాపూర్,వుదయం**
క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లోని 20 వ వార్డులో మాజీ కౌన్సిలర్ బోయినపల్లి అనిల్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ఆదేశానుసారం కరపత్రాల పంపిణీ చేయడం జరిగిందనీ తెలిపారు.20వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహించడం జరిగిందనీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాజా రమేష్, పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్,ఆత్మకూరి మహేందర్, రెడ్డమ్మ, మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, రెవెల్లి ఓదెలు, జిలకర మహేష్, పారిపెల్లి తిరుపతి కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుంగతుర్తి రోడ్డు ప్రమాదంలో టీచర్ మృతి



**తుంగతుర్తి :** సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గం అరవపల్లి వద్ద జరిగిన కారు ప్రమాదంలో ఇద్దరు టీచర్లు దుర్మరణం చెందారు. మరో ఇద్దరు హెడ్‌మాస్టర్లు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. శనివారం నల్గొండ నుంచి ఐదు గురు ఉపాధ్యాయులు కారులో తుంగతుర్తిలోని పాఠశాలకు రోజులాగనే బయల్దేరారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉండగా, ఇద్దరు పురుషులు ఉన్నారు. వీరు వెళ్తున్న కారు అరవపల్లి వద్దకు రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కస్తూర్బా పాఠశాలలు ఎస్‌వోగా పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు కల్పన అక్కడికక్కడే మృతి చెందగా.. రావులపల్లి హెడ్‌మాస్టర్‌గా పనిచేస్తున్న పోరెడ్డి గీతారెడ్డి, తుంగతుర్తి హెడ్‌మాస్టర్ అల్వాల ప్రవీణ్, అన్నారం హెడ్‌మాస్టర్ అల్వాల సునీత తీవ్ర గాయాలు కాగా.. డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గీతారెడ్డి కూడా మరణించారు.

# కోర్టు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుంది

**మక్తల్ జనవరి17(వుదయం ప్రతినిధి)**



కోర్టు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుందని ప్రజలు సుఖ సంతోషంగా ఉండేందుకు కృషి చేస్తుందని హైకోర్టు న్యాయమూర్తి, నారాయణపేట అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అనిల్ కుమార్ జూకంటి అన్నారు. శనివారం మక్తల్ లో జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మరో హైకోర్టు న్యాయమూర్తి మాధవి లత తోపాటు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మక్తల్ యజ్ఞ స్థలమని గుడ్ గవర్నెన్స్ ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. నారాయణపేట, మక్తల్ మోడల్ కోడ్ కావాలన్నారు. న్యాయ మూర్తి మాధవి లతో మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉన్నారని కోర్టు అందరికీ న్యాయం చేస్తుందని తెలి పారు. నారాయణపేట జిల్లా శాంతియుతంగా ఉంటుందని కోర్టుకు యువ న్యాయవాదులు రావాలన్నారు. మంచి ప్రాక్టీస్ నేర్చుకోవాలని సాంకేతికంగా ఉపయోగించుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. 2019 ముందు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైన గత రెండు సంవత్సరాలుగా మంత్రి సహా య సహకారాలతో మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో మెడికల్, కళాశాల ఆసు పత్రి, రూ.200 కోట్లతో సమీకృత పాఠశాల మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే ఇంది రమ్మ ఇల్లు నిర్మాణంలో టాప్ టెన్ లో ఉన్నామని కలెక్టర్ అన్నారు. ఎస్ ఎస్ జి గ్రూపుల సహకారంతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడంతో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మక్తల్ లో కోర్టు ఏర్పాటు చేయడం పట్ల కోస్గి నారాయణపేట్ మక్తల్ ప్రజలకు మరింత చేరువైందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ సేషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు, నారాయణపేట ఇంచార్జీ ఎస్పీ టి. శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, న్యాయవాదులు దత్తాత్రేయ మక్తల్, దేశాయి ప్రకాశ్ రెడ్డి, న్యాయవాదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పై బురద చల్లుతున్నా అలంపూర్ బిఆర్ఎస్ నాయకులు

**అలంపూర్ జనవరి 17 (వుదయం ప్రతినిధి)**



జోగులాంబ గద్వాల జిల్లా అల్లపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుపడు తున్న బిఆర్ఎస్ నాయకులు అల్లపూర్ అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పై విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు నేషనల్ హైవే ఎన్ హెచ్ 44 పై జరుగుతున్న పనులు చేస్తున్న భ్రమర కంపెనీ లోకల్ జెసిపి ఓనర్ చేసుకున్న ఒప్పందంపై వారిద్దరి మధ్య తేడా వస్తే మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ దగ్గరికి వచ్చిన జెసిపి ఓనర్ కు ఇవ్వ వలసిన పైసలపై సంపత్ కుమార్ భ్రమరా కంపెనీ యజమానితో జేసీబీ ఓనర్ అయిన భాషకు 8 లక్షల రూపాయలు ఇవ్వాలని చెప్పినందుకు దాన్ని కాస్త ఎనిమిది కోట్లు చేసి గుమస్తా తెలంగాణ పత్రికలో ప్రచురించి మాజీ ఎమ్మెల్యే పై బురద చల్లుతున్నారు నిజంగా బిఆర్ఎస్ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రండి మీ బడా నాయకులు ఆక్రమించుకున్న భూదానప్లాట్ ఏమిటో నిరూపిస్తాం అని అన్నారు అల్లంపూర్ శాసనసభ్యులు ఒక్కరోజు కూడా అల్లంపూర్ అభివృద్ధి గురించి కానీ ఓటు వేయించి గెలిపించిన ప్రజలని గాని వారికి కావాల్సిన వస్తువులపై ఒక్కరోజు కూడా అసెంబ్లీలో మాట్లాడానికి వీలు కాదు కానీ అల్లంపూర్ నియోజకవర్గం అభివృద్ధి కొరకుకృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను విమర్శించడం నీకు తగదన్నరు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తెలంగాణ సీతరామిరెడ్డి గ్రంథాలయం చైర్మన్ నీలి శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ వల్లూరు సర్పంచ్ రవి ప్రకాష్ మాస్టర్ షేక్షావలి చారి ఇస్మాయిల్ మహమ్మద్ సిరాజ్ అడ్డాకుల రాము ప్రగటూరు గోపాల్ జగన్మోహన్ నాయుడు వెంకటేష్ బైలాపురం రమణ క్యాతూర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు సన్మానం

**వెల్దండ జనవరి 17 (వుదయం ప్రతినిధి)**

మండల కేంద్రంలోని మల్లికార్జున దేవాలయంలో శనివారం గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ సంజీవ యాదవ్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ యాదవులు సంఘం నాయకులు ముఖ్య అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర శీను, వెంకటయ్య, వార్డు సభ్యులు ఆనంద్, కొండల్, తో పాటు అమర్నాథ్ యాదవ్ సాయిలు. సాయిబాబా, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ సివిల్ జడ్జి కి స్వాగతం పలికిన పేట కలెక్టర్

**నారాయణపేట టౌన్ జనవరి17 (వుదయం ప్రతినిధి)**



మక్తల్ జూనియర్ సివిల్ జడ్జి కం జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ భవన ప్రారంభోత్సవానికి నారాయణపేటకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి నారాయణపేట అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అనిల్ కుమార్ జూకంటి, హైకోర్టు న్యాయమూర్తి మాధవి దేవి కు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఇంచార్జి ఎస్పీ శ్రీనివాసరావు, న్యాయవాదులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక అతిథి గృహంలో వారికి పూలబోకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం న్యాయమూర్తులు కోర్ట్ కాంప్లెక్స్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# సీఎం సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డికి ఘన సన్మానం

**వెల్దండ జనవరి 17 (వుదయం ప్రతినిధి)**



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి శనివారం మండల కేంద్రంలోని సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి నివాసానికి విచ్చేసిన సందర్భంగా కృష్ణారెడ్డిని సాదరంగా ఆహ్వానం పలికి భూపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఏన్నం కృష్ణారెడ్డి, శశి పాల్ రెడ్డి లు శాలువాలు కప్పి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య ముదిరాజ్ తదితరులున్నారు.

# ఆర్కిటెక్చర్ కోర్సు, కెరీర్ అవకాశాలపై అవగాహన

**సంగారెడ్డి జిల్లా, రుద్రారం**



ఆర్కిటెక్చర్ విద్య, కెరీర్ అవకాశాల గురించి ఇంటర్మీడియెట్ విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతో, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ) డిసెంబర్ 2025 నుంచి జనవరి 2026 వరకు పలు ఔట్ రీచ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది.మదీనగూడలోని జెన్ సిస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్చరల్ మోడల్స్, డ్రాయింగులు, ముఖాముఖి ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. అలాగే ఆచరణాత్మక, సృజనాత్మక అన్వేషణను ప్రోత్సహించే మందల ఆర్ట్ వర్కుషాపును కూడా నిర్వహించారు. మొత్తం 168 మంది జెన్ సిస్ విద్యార్థులు, ఎనిమిది మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తరు వాత, శ్రీ స్వామినారాయణ గురుకుల్ నుంచి దాదాపు 250 మంది విద్యా ర్థులు, శ్రీ చైతన్య బాలురు (వివిధ సెషన్లలో 300, 500, 300 మంది), బాలికల (855 మంది) కోసం వరుస ఔట్ రీచ్ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు విశ్వవిద్యాలయ ప్రాంగణ అభవాలను, ఆర్కిటెక్చర్ విద్యపై ఆచరణాత్మక అవగాహనను, డిజైన్ ఆలోచనను పెంపొందించడంతో పాటు విభిన్న కెరీర్ అవకాశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాలన్నింటినీ గీతం ఆర్కిటెక్చర్ అ ధ్యాప కులు ఆర్.అభిషేక్ కుమార్ సింగ్, ఆర్.స్నిగ్ధ రాయ్ సమన్వ యం చేశారు. ఇవన్నీ గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ యొక్క విద్యాపరమైన అవగాహన, కెరీర్ మార్గదర్శనం పట్ల నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదు.

# ఎస్ఐఎస్ఎఫ్-2026కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..

## విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను పరిశీలించిన విద్యాశాఖ డైరెక్టర్

**సంగారెడ్డి, కొల్లూరు:**



రాష్ట్రం, జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేసేలా సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ – 2026 నిర్వహణకు అన్ని విధాల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈనెల 19 నుంచి రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్–2026 ఏర్పాట్లను శనివారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గాడియం స్కూల్ ప్రాంగణమంతా కలియతిరిగి సైన్స్ ఫెయిర్‌కు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు.ప్రధానంగా ఎంట్రెన్స్, ఎగ్జిట్ మార్గాలు, సూచిక బోర్డుల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్లు, భద్రతా చర్యలు, వసతి సౌకర్యాలు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు, ఉపాధ్యాయులు, అతిథులకు అవసరమైన వసతి, భోజనం, రవాణా ఏర్పాట్లపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సౌత్ ఇండియా నలుమూలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, అతిథులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలన్నారు. ఎగ్జిబిట్లను ప్రదర్శించేందుకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని స్పష్టం చేశారు.సైన్స్ ఫెయిర్‌ను తిలకించేందుకు వచ్చే సందర్శకులకు కూడా సులభంగా చేరుకునేలా, స్పష్టమైన సూచికలు, భద్రతా చర్యలు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన అన్ని కమిటీల సభ్యులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన వసతి, భోజనం, రవాణా, భద్రత, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్, తాగునీరు తదితర విభాగాల కమిటీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ఆరు రాష్ట్రాల నుంచి పాల్గొననున్న విద్యార్థులు ఆనందంగా, ఉల్లాసంగా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, నోడల్ అధికారి లింబాజీ, ప్రింట్ & మీడియా కమిటీ కన్వీనర్ ఎండీ జాకీర్ హుస్సేన్ మండల విద్యాశాఖ అధికారులు, నాగేశ్వర్ నాయక్, రాములు, విద్యాసాగర్, విజయ కుమార్, వెంకట్ నర్సిములు, అనురాధ వివిధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం చైర్మన్ గూడెల్లి ని సన్మానించిన కవ్వంపల్లి

**మానకొండూర్, జనవరి17 (వుదయం ప్రతినిధి)**



బెజ్జంకి మండల సర్పంచుల ఫోరం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గూడెల్లి శ్రీకాంత్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానించారు. ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో శనివారం జరిగిన బెజ్జంకి మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచుల సమావేశంలో గూడెం గ్రామ సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్ ను సర్పంచుల ఫోరం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోగా, శ్రీకాంత్ కు ఎమ్మెల్యే శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గె దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, శానగొండ శ్రావణ్ కుమార్, సర్పంచులు బైర మానస– దాచారం, ముక్కిస కవిత– లక్ష్మీపూర్, గాజె రవళి– బెజ్జంకి ఎక్స్ రోడ్,జెట్టి రమేశ్–నర్సింహులపల్లె, ఎ(క్రాల జాన కి– గాగిల్లాపూర్ ,పులి రమేశ్ వడ్లూరు, ఎలా విజ య బేగ ంపేట , జంగిలి లక్ష్మి– రేగుల ప ల్లి, గుర్రాల అనురాధ ముత్తన్నపేట, గండికోట సురేష్ తలారివానిపల్లి, శానగొండ స్వరూప చీలాపూర్, ఇంగల లక్ష్మణ్–రాంసాగర్, సింగిరెడ్డి రాజిరెడ్డి పోతారం, కర్రావుల స్వప్న పెరుకబండ తదితరులు పాల్గొన్నారు.

# బంజరుపల్లిలో 'నిఘా' నేత్రం 5 సీసీ కెమెరాలను ప్రారంభించిన హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్

**హుస్నాబాద్ (వుదయం) జనవరి 17**



హుస్నాబాద్ మండలం బంజరుపల్లి గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు రక్షణ కవచాల్లా పనిచేస్తాయని హుస్నాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బంజరుపల్లి గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన 5 సీసీ కెమెరాలను ఎస్ఐ లక్ష్మారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. సీసీ కెమెరాల నిఘా వల్ల నేరగాళ్లలో భయం పెరుగుతుందని, ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు నిందితులను త్వరితగతిన గుర్తించేందుకు పోలీసులకు ఇవి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. సొంత ఖర్చుతో కెమెరాలు ఏర్పాటు చేసుకున్న బంజరుపల్లి గ్రామస్తులను ఆయన అభినందించారు.ఇదే స్ఫూర్తితో ప్రతి గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిఘా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని వ్యాఖ్యానించారు.గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ప్రవేశ మార్గాల్లో కెమెరాలు ఉండటం వల్ల 24 గంటల నిఘా సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాల్లో కొత్తవారు లేదా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున చేరికలు

**అలంపూర్ జనవరి 17 (వుదయం ప్రతినిధి)**



జోగులాంబ జోల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో కథ పంచాయతీ ఎన్నికల సమయంలో మొదలైన కాంగ్రెస్ పార్టీలోకి వరుసల జోరు ఇంకా కొనసాగుతూనే ఉంది అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆలోచనలు పరిపాలన విధానాలు నచ్చి పెద్ద ఎత్తున నియోజకవర్గంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరడం జరుగుతుంది ఇదే సమయంలో శనివారం రోజు వడ్డేపల్లి మండలం జక్కిరెడ్డిపల్లె గ్రామం నుంచి బి ఆర్ ఎస్ నాయకులు ఆంజనేయులు, చిన్న శ్రీను రెడ్డి సూరి ,బాబు,బేసన్న ,గోపాల్ తదితరులు జక్కిరెడ్డిపల్లి గ్రామ నాయకుడు అంజి ,ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ "కార్యక్రమం, డాక్టర్ మాధుర్య మెడికల్ ఆఫీసర్

**గద్వాల జనవరి 17 ఉదయం ప్రతినిధి**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల పట్టణం దేవేందర్ నగర్ కాలనీలో అంగన్వాడి కేంద్రం నందు పిపి యూనిట్ డి ఎం హెచ్ ఓ డాక్టర్. సంధ్య కిరణ్ మై ఆదేశాల మేరకు డాక్టర్.జి.రాజు ప్రోగ్రాం ఆఫీసర్ టీబీ ఆధ్వర్యంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ "కార్యక్రమం, డాక్టర్ మాధుర్య మెడికల్ ఆఫీసర్ పరిధిలో ఈరోజు శనివారం పీపీ యూనిట్ ఈ కార్యక్రమంలో భాగంగా టీబి హై రిస్క్ పాపులేషన్ ను స్క్రీనింగ్ నిర్వహిం చబడినది 60 సంవత్సరాల పైబడిన వారు అండర్ వెయిట్ వారు పొగ త్రాగువారు మరియు మద్యపానం సేవించువారు ఓల్డ్ టీబీ పేషెంట్స్ హై రిస్క్ ఏరియాలో ఉన్నవారికి, రక్తపోటు మరియు డయాబెటిక్ ఉన్నవారికి గుర్తించి వారికి ఎక్సరే పరీక్షలు ,టీబి స్ఫూటుం, బిపి మరియు ఇతర రక్త పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో డిస్టిక్ టీబి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాదిక్, టి బి హెచ్ వి హెల్త్ సూపర్వైజర్ శేఖమ్మ, ఏఎన్ఎం సుజాత, స్వర్ణలత,టిబి అలర్ట్ ఇండియా టీం డిపిసి వెంకటేశ్ , ఎక్సరే కోఆర్డినేటర్ ఉదయ్, అంగన్వాడీ టీచర్లు రాధిక, నాగశేషమ్మ , ఆయా పావని, ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి..ఎంపీ డీకే అరుణ

**మహబూబ్ నగర్ జనవరి17 (వుదయం ప్రతినిధి)**



పాలమూరు అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు. పాలమూరు అభివృద్ధి కోసం వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకు స్థాపనకు సీఎం రేవంత్ రెడ్డి శనివారం హాజరయ్యారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ స మావేశ ంలో ఎంపీడీకే అరుణ మాట్లాడుతూ పాలమూరు జిల్లా బిడ్డగా, రాష్ట్ర సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి పైన పాలమూరు జిల్లా అభివృద్ధి పైన పెద్ద బాధ్యత ఉందని అ న్నారు. గ తంలో ఎవరు సీఎంగా ఉంటే వారి జిల్లా అభివృద్ధి చేసుకున్నారు తప్ప మహబూబ్ నగర్ జిల్లా,కరువు జిల్లా అభివృద్ధిని ఎవరు పట్టించుకోలేదు అన్నారు.పాలమూరు జిల్లా అభివృద్ధి లక్ష్యంతో ప్రాజెక్టులు తెచ్చుకోవడం జరిగింది అని ఉద్యమసమయంలో పాలమూరు ఎంపీగా గెలిచిన కేసీఆర్.. సీఎం అయ్యాక పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయలేదని పాలమూరు జిల్లాను పట్టించుకోలేదు అని గుర్తు చేశారు.వెనుకబడిన పాలమూరు జిల్లాకు నీళ్ళు ఇవ్వాలంటే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తోనే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని మంత్రిగా పట్టుబట్టి జీవో తెచ్చామన్నారు.తామేదో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తీసుకువచ్చినట్లు.. తామే పూర్తి చేసినట్లు బి ఆర్ ఎస్ ప్రజలను మోసం చేసిందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జూరాల నీళ్ళు తీసుకునేలా ఉన్న అప్రోచ్ టేకప్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ని ఎంపీ కోరారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా తప్పకుండా సహాయ సహకారాలు అందించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి వచ్చిన ఈ అవకాశాన్ని వంద శాతం ఉపయోగించుకొని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనీ ఆమె కోరారు.

# సింగరాయ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**హుస్నాబాద్, జనవరి17 (వుదయం ప్రతినిధి)**



హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గం కోహెడ మండలంలో గల సింగరాయ కొండపై గల సింగరాయ ప్రతాపరుద్ర లక్ష్మీనరసింహస్వామి జాతర నేడు వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ప్రకృతి ప్రసాదించిన అందమైన కొండల మధ్య కొలువై భక్తుల కొంగుబంగారంగా పిలవబడే లక్ష్మీ నరసింహ స్వామిని ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి మెదక్, హైదరాబాద్ జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, మహా రాష్ట్ర నుండి లక్షలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు సౌక ర్యం, భక్తులు స్వామివారిని ప్రశాంత వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని అన్నా రు. తూర్పు నుండి పడమరకు ప్రవ హించే నదులలో మాఘమాస స్నానా లు చేయడం వల్ల కలిగే ఆధ్యాత్మిక ప్రయోజనాలతో పాటు అడవులు, కొండల నుండి ప్రవహించే మోయతుమ్మెద వాగులో ఔషధ గుణాలు గల నీటిలో స్నానం చేయడం మరియు ఆ నీటితో పండగ సందర్భంగా వండే ప్రత్యేకమైన శాఖాహార వంటకం చిక్కుడుకాయ, టమాట, వంకాయ కూరను భుజించడం వలన ఆరోగ్యకరమైన అనేక ప్రయోజనాలు కలుగుతాయని ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

# విద్యార్థులకు 'అరైవ్ అలైవ్' అవగాహన పోటీలు

## కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా బహుమతుల ప్రధానోత్సవం

**కరీంనగర్, జనవరి17(వుదయం ప్రతినిధి)**



ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించి, రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగం గా ఈరోజు కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ప్రత్యేక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం గురించి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కరీం ఉల్లాఖాన్ గారు మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై చిన్నతనం నుండే అవగాహన ఉండాలనే ఉద్దేశంతో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులకు వ్యాసరచన మరియు రంగోలి (ముగ్గుల) పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.రోడ్డు భద్రత అంశంపై వ్యాస రచన మరియు ట్రాఫిక్ సిగ్నల్స్, నిబంధనలను ప్రతిబింబించేలా రంగోలి పోటీలు నిర్వహించారు. నగరంలోని వివిధ పాఠశాలల నుండి సుమారు 200 మంది విద్యార్థులు ఉ త్సాహ ంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలను ఎంపిక చేసి, వారికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటించడమే కాకుండా, తమ తల్లిదండ్రులకు మరియు ఇరుగు పొరుగు వారికి కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడమే పోలీసుల లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ విభాగం సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాఘ అమావాస్య కు.. కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**వుదయం ప్రతినిది పాపన్నపేట, జనవరి 17:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. ఆదివారం మాఘ అమావాస్య పురస్కరించుకొని ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో దేవాదాయ శాఖ, పోలీస్, వైద్య,పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. శనివారం మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ఏడుపాయల గోకుల్ ఫంక్షన్ హల్ లో సిబ్బంది కీ తగు సూచనలు చేశారు. జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ హెల్త్ క్యాంపు లో మాత్రలను పరిశీలించి సిబ్బందికీ తగు సూచనలు చేశారు. ఆలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. స్నాన జల్లులు, బారికేడ్లు, విద్యుత్ దీపాలు ఏర్పాట్లు చేశారు. సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు.

# తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన టీఆర్పీ శ్రేణులు

**భూపాలపల్లి జనవరి 17 వుదయం ప్రతినిధి**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లాలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని అమృత వర్షిణి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అక్కడ నివసిస్తున్న వృద్ధులు తీన్మార్ మల్లన్న ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మారి ప్రజలకు మరింత సేవ చేయాలని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. అనంతరం భూపాలపల్లి జిల్లా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లను పంపిణీ చేసి మానవతా సేవను చాటారు.తదుపరి భూపాలపల్లి టౌన్‌లోని అంబేద్కర్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి, పార్టీ నాయకులతో కలిసి నినాదాలు చేస్తూ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తీన్మార్ మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఎల్లవేళలా ప్రజల సేవకే తాము అంకితమని, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభ్యున్నతి కోసం తీన్మార్ మల్లన్న నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ గడపగడపకు పార్టీ నినాదాన్ని తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎస్పీకే సాగర్, జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, బండి సునీల్, సుంకరి సందీప్, జింకల శ్రీను, రొద్ద శ్రీనివాస్, అనంతుల సంపత్ బొట్టు, అశోక్, సంతోష్, రంజిత్, నవీన్, సమ్మయ్య, సాయి రాజేందర్, శ్రీధర్, రాంబాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి లో సర్పంచ్ లకు శిక్షణ తరగతులు

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 17(వుదయం జిల్లా ప్రతినిధి):**



నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ లకు రేపటినుండి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రవీంద్రనాథ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు శిక్షణ తరగతులు జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర బాలికల వసతి గృహాల్లో ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతాయని తెలిపారు శిక్షణ తరగతులు మూడు విడతలుగా నిర్వహిస్తున్నట్లు మొదటి విడతగా జిల్లాలోని భూపాలపల్లి ఘన్పూర్ కొత్తపల్లి గోరి రేగొండ మహాదేవపూర్ రెండవ విడుద చిట్యాల మొగుళ్లపల్లి టేకుమట్ల కాటారం మూడో విడతగా మాహముత్తారం మల్హార్ పలిమెల మండలాల సర్పంచ్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు శిక్షణ తరగతులకు హాజరయ్యే సర్పంచులు తమ తమ ఆధార్ కార్డు ఆధార్ కార్డు లింక్ అయినా మొబైల్ నెంబర్ గల ఫోన్లు తమతో పాటు తీసుకురావాలని తెలిపారు ఈ మేరకు మండలంలోని గ్రామాల కార్యదర్శులు తమ సర్పంచ్లు శిక్షణ తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# క్రీడలు ఐక్యతకు చిహ్నం..తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్

**రాయపర్తి వుదయం ప్రతినిధి):**



గ్రామీణ క్రీడలు గ్రామస్తులకు ఐక్యతకు విద్యార్థినీ విద్యార్థులకు చిహ్నమని మండల తహసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీడీవో గూగులోతు కిషన్ నాయక్ ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు.శనివారం ముఖ్యమంత్రి కప్ క్రీడలలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నుంచి బస్టాండ్ వరకు క్రీడాకారులు అధికారులు తహసిల్దార్, ఎంపీడీవో, ఎస్సై, ఎంఈఓ కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్, ఎంపీడీవో, ఎస్సై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం కప్పు క్రీడల ఉత్సవాల్లో భాగంగా గ్రామస్థాయి మండల, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయిల వరకు ఆటల పోటీలు కొనసాగుతాయని తెలుపుతూ, ఇట్టి క్రీడాల పోటీలలో ఆసక్తిగల విద్యార్థులు యువత పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని మండల యువత కు విద్యార్థులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, ఫిజికల్ డైరెక్టర్స్ కొమ్ము శ్రీనివాస్, సమ్మయ్య, నరేష్, రమేష్, అన్వర్, రామ్మూర్తి, పంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు దగ్గరగా న్యాయ సేవలు అందించడమే నా ప్రధాన లక్ష్యం..

**వర్ధన్నపేట వుదయం ప్రతినిధి:**



వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని పాత మున్సిపాలిటీ భవనాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నిర్మలా గీతాంబ తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు పరిశీలించారు. ప్రభుత్వం మంజూరు చేసిన మున్సిఫ్ కోర్టును తాత్కాలికంగా ఈ భవనంలో ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా, సకాలంలో అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న చిన్న న్యాయ సమస్యల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే న్యాయం పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.న్యాయ వ్యవస్థ ప్రజలకు మరింత దగ్గర కావడం ప్రజాస్వామ్యానికి బలమని, మున్సిఫ్ కోర్టు ఏర్పాటు వర్ధన్నపేట ప్రాంత అభివృద్ధిలో మరో కీలక ముందడుగుగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రక్రియకు సహకరించిన జిల్లా న్యాయ విభాగ అధికారులు, సంబంధిత ప్రభుత్వ అధికారులకు ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్, కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుధీర్, పోలీస్ ఎసిబి నర్సయ్య, తో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోసి ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు ఎండీ అయూబ్

**వరంగల్, జనవరి 17 (వుదయం జిల్లా ప్రతినిధి) :**



వరంగల్ నగరంలోని 41వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ పథకం లబ్ధిదారు శైదాది బేగం నివాసాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎండీ అయూబ్ ముగ్గు పోసి శుభారంభం చేశారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పాలన సాగిస్తోందని తెలిపారు. హౌసింగ్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషితో ఇందిరమ్మ వంటి గృహ నిర్మాణ పథకాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు, పేదల పక్షపాతి మంత్రి కొండా సురేఖ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందే విధంగా నిరంతరం కృషి చేస్తున్నారని అయూబ్ తెలిపారు. ప్రజల జీవితాల్లో భద్రత, గౌరవం, అభివృద్ధి తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

# లారీ ఓనర్స్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షునిగా ఓడేటి భరత్ రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 17(వుదయం జిల్లా ప్రతినిధి):**




మహాదేవపూర్ మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం మహాదేవపూర్ మండల కేంద్రంలో గౌరవ అధ్యక్షుడు వెన్నపు రెడ్డి మహేష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో లారీ ఓనర్స్ సంఘం మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఓడేటి భరత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రత్నం సాయి కిరణ్, కార్యదర్శి చేకుర్తి వెంకటేష్ కోశాధికారి వెన్నపు రెడ్డి దేవేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఓడేటి భరత్ రెడ్డి మాట్లాడుతూ లారీ ఓనర్స్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.సమస్యలను పరిష్కరించే దిశగా కార్యవర్గంతో కలిసి సభ్యుల సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ చిటికేసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ వార్డు సభ్యుని తల్లి మృతి

## మృతదేహంపై పూలమాల వేసిన మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు

**ఖానాపురం, జనవరి 17 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని ధర్మారావు పేట గ్రామ మాజీ వార్డు సభ్యుడు భాషబోయిన ఐలయ్య తల్లి భాషబోయిన వీరమ్మ (70) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్ మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్రాజు వెంకన్న, నాయకులు మేకల కుమారస్వామి, వెన్ను సమ్మయ్య, కత్తాల వెంకటేశ్వర్ రావు, పోతారాజు కర్ణాకర్, పెరమండ్ల సత్యం, సురేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసమే గ్రామసభ సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య



**జయశంకర్ భూపాలపల్లి జనవరి 17(వుదయం జిల్లా ప్రతినిధి):**

ఎడపల్లి గ్రామ అభివృద్ధి కోసమే గ్రామ సభ నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య అన్నారు శనివారం మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామపంచాయతీ అవారణలో సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య అధ్యక్షతన గ్రామసభలో జరిగింది గ్రామ అభివృద్ధి, శానిటేషన్, తాగునీటి సమస్యలు, వెలుగు పథకాలు, విద్యా సదుపాయాలు, అంగన్‌వాడీ సేవలు, పశువైద్యం, రైతుల సంక్షేమం లాంటి కార్యక్రమాలు తదితర అంశాలపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోతేనీలరాణి సాంబయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్దే మా లక్ష్యం అని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని దానిలో భాగంగానే గ్రామసభ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్, జీపీఓ బౌతు రాజశేఖర్, కరెంట్ లైన్ మెన్ షౌకత్ అలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమంజరి, ఇంచార్జి ఫీల్డ్ అసిస్టెంట్ సల్ల రాజశేఖర్, ఉపాధ్యాయురాలు సింధు ప్రియా, జ్యోతి ,అంగన్వాడీ టీచర్లు కుమ్మరి జ్యోతి, కుమ్మరి లక్ష్మి , సిఎ కుమ్మరి భారతి తోపాటు గ్రామపంచాయతీ పాలక వర్గం గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాకతీయ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

**ఖానాపురం, జనవరి 17 (వుదయం ప్రతినిధి):**




మండలంలోని ధర్మరావు పేట గ్రామ కాకతీయ యూత్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాకతీయ యూత్ అసోసియేషన్ కమిటీ బాధ్యులు తెలిపారు. కాకతీయ యూత్ అసోసియేషన్ కమిటీ నూతన అధ్యక్షుడు ఓడపెల్లి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి చేపూరి శరత్,ఉపాధ్యక్షుడు అలువాల భువన్, సహాయ కార్యదర్శి చిగుర్ల భరత్, కోశాధికారి ధోనికెల చంద్రప్రకాష్,గేమ్స్ సెక్రటరీ బుద్దె వెంకటేష్,ముఖ్య సలహాదారులు ఊరుగొండ శివ, లెంకలపల్లి కుమార్, మర్రిపెళ్ళి వెంకటేష్, లెంకలపల్లి రవి, కెళ్ళపు నవీన్, నాగెల్లి సందీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు

**రాయపర్తి వుదయం ప్రతినిధి:**



జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు ఎస్సై ముత్యం రాజేందర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం రాజేందర్ విద్యార్థులకు రోడ్డు భద్రత విషయంలో పాటించాల్సినటువంటి నియమాలు హెల్మెట్ ఉపయోగించి ద్వి చక్ర వాహనం నడపడం, కార్ సీట్ బెల్ట్ పెట్టుకోవడం, ద్విచక్ర వాహనంపై ఇద్దరు మాత్రమే ప్రయాణించడం, మద్యం సేవించి వాహనం నడపవదు మొదలగు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తూ ఇవి పాటించకుండా ప్రమాదాల పాలై మరణించిన సంఘటనలు తెలియపరుస్తూ ప్రతి విద్యార్థి తమ యొక్క తల్లిదండ్రులకు ఈ అవగాహన కలిగించి ప్రమాదాల పాలు కాకుండా తల్లిదండ్రులకు తెలుపమని జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మలత, ఉపాధ్యాయులు రాంరెడ్డి, ఆచార్య, సత్యనారాయణ, రఘు, శ్యాంసుందర్ శ్రీదేవి స్వామి, భోజ్యా నాయక్, శివకృష్ణ, అనితారాణి, రాజు,రమ విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచి వెంకన్నకు ఘనంగా సన్మానం

**ఖానాపురం, జనవరి 17 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని ధర్మారావుపేట గ్రామ నూతన సర్పంచ్ మాద్రాజు వెంకన్నను ధర్మ పరపతి సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి బొకే అందించి ఘనంగా సన్మానించినట్లు ధర్మా పరపతి సంఘం తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ పరపతి సంఘం అధ్యక్షుడు కోదాటి మోహన్రావు, ఉపాధ్యక్షుడు సుంకర్నేని శరత్ బాబు, కార్యదర్శి తండ రమేష్, సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు పెంచాల సుబోధన్ రావు, మాజీ అధ్యక్షుడు కోరే శ్రీనివాస్, కమిటీ ముఖ్య సభ్యులు కన్నెబోయిన రమేష్, అటికే బీరయ్య, గంద్రరాజు, చిడిమీళ్ల మోహన్ రెడ్డి, కోడిమల సురేష్, గుండా రవి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 17 (వుదయం జిల్లా ప్రతినిధి):**




మహదేవపూర్ జడ్పీహెచ్ఎస్ బాలుర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పి.చిరంజీవి, బి.వినయ్ కుమార్ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ నెల 4వ తేదీన పెద్దపల్లి జిల్లాలోని ట్రినిటి పాఠశాల లో పెద్దపల్లి జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన చిరంజీవితోపాటువినయ కుమార్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెలలో 17వ తేదీ నుండి 20వతేది వరకు మహబూబాబాద్ జిల్లాలో జరుగే ఖో ఖో టౌర్నమెంట్ లో పాల్గొంటారు అని అన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయుల బృందం అభి నందించినట్లు తెలిపారు.

# హలో ఉద్యమ కళాకారుడా చలో ఇందిరా పార్క్ పోస్టర్ ఆవిష్కరణ

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 17(వుదయం జిల్లా ప్రతినిధి):**




తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల సాధనకై ఈనెల జనవరి 20న ఇందిరా పార్కు ధర్నా చౌక్ హైదరాబాదులో తలపెట్టిన తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్షను విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యమ కళాకారుల పోరు దీక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యమ కళాకారుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జన్నె యుగేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన కోసం తమ ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి తెలంగాణ సాధించుకున్నాం. అయినప్పటికీ ఉద్యమ కళాకారులకు ఎలాంటి ఉపాధి లేకుండా నిరాశ్రయులుగా, దీనస్థితిలో బతుకుతున్నారు అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో సాంస్కృతిక సారధిలో 1000 ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 20వ తేదీన తలపెట్టిన పోరు దీక్షను విజయవంతం చేయాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఉద్యమ కళాకారులందరూ మరియు 33 జిల్లాల కళాకారులందరూ ఈ పోరు దీక్షలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు సెగ్గెం శ్రావణ్ , ఏ. రాజేష్, జె.రాజా సదవాల్, ఎం మధుకర్, ఈ సమ్మరాజ్, జి రాజశేఖర్, కొనుకుంట్ల సంధ్యారాణి, తిక్క నిర్మల, జె రాజేశ్వరి, ఏ శోభ, మంద సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి వుదయం ప్రతినిధి:**



మండలం, మొరిపిరాల గ్రామానికి చెందిన నాలి సుగుణమ్మ, కోలన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజ్జి వెంకన్న తల్లి గజ్జి సోమక్క, మిట్టపల్లి జగన్నాథం, గాజుల కొమురయ్య, వంగాల జాన్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సర్పంచులు పెద్దగోని నాగరాజ్, వంగాల ఎల్లమ్మ యాకయ్య కలిసి పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వీరి వెంట పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ ,మండల నాయకులు రెంటాలా గోవర్ధన్ రేడ్డీ, మందాటి సుదర్శన్ రేడ్డి,బాలు నాయక్ తండా సర్పంచ్ భూక్యా సమ్మయ్య ,మండల పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మేరా కళ్యాణ్★,కొలన్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ మునిగాల శ్రీధర్, రాయపర్తి టౌన్ ఉపసర్పంచ్ మచ్చ రమేష్,భాస్కర్,యూత్ నాయకులు చెడుపాక వెంకట్,నేతవత్ అశోక్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంగా వెళ్లే లారీ పట్టివేత

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 17(వుదయం జిల్లా ప్రతినిధి):**

అతివేగంగా వెళ్లే లారీని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు మహాదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు యాదాద్రి బోనగిరి జిల్లా, నారాయణ పూర్ మండలం, మర్రి బాయ్ తండా గ్రామానికి చెందిన మెగావత్ రామ్ చరణ్ అనే లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా హై స్పీడ్ తో, లారీని నడిపినందుకు అతడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ



**జయశంకర్ భూపాలపల్లి జనవరి 17(వుదయం జిల్లా ప్రతినిధి):**

మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామంలో వార్డు సభ్యులు మారలేని రాజయ్య, మారవేణి మౌనిక రాజశేఖర్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు ఈ షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడం లక్ష్యంగా తమ వంతుగా టీ షర్టులు సాయం చేసినట్లు పేర్కొన్నారు క్రీడాకారులు తమ లక్ష్యాలను ఉంచుకొని విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శంభు లింగేశ్వరుని మాస కళ్యాణోత్సవం



**మేళ్లచెరువు/ హుజూర్నగర్, వుదయం ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసినటువంటి శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానము నందు మాస కళ్యాణోత్సవం సందర్భంగా తెల్లవారుజామున స్వామివారికి మహాన్యాస రుద్రాభిషేకం మరియు అర్చనలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామివారికి కళ్యాణం నిర్వహించడం జరిగింది.ఈ కళ్యాణ మహోత్సవంలో బిరా రియాలిటీ పోషం వీరారెడ్డి పద్మ దంపతులు,శివాలయ కార్యనిర్వహణ అధికారి నాగేశ్వ శంభిరెడ్డి దంపతులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరపడం జరిగినది.తదనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు మరియు పూజారులు కొంకపాక శివ విష్ణువర్ధన శర్మ, కొంకపాక శివ ధనుంజయ శర్మ, దేవాలయ సిబ్బంది కొండారెడ్డి, నరసింహారెడ్డి, నవీన్, శ్యాం సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చీకటి సూర్యుడు 'పనికర లింగయ్య'



**వుదయం, నల్లగొండ జిల్లా:** పేదల జీవితాలలో వెలుగులు నింపిన చీకటి సూర్యుడు పనికర లింగయ్య అని ఎంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వరి కుప్పల వెంకన్న అన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,నకిరేకల్ మాజీ సమితి అధ్యక్షుడు, ఎంసిపిఐయు నల్లగొండ జిల్లా నాయకుడు పనికర లింగయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని "గురజాల గ్రామంలో" ఏర్పాటుచేసిన 40 ఫీట్ల విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్షతన జరిగిన సభలో వరికుప్పల వెంకన్న మాట్లాడుతూ.... పేదరికంపై పోరాటం చేసిన కామ్రేడ్ పనికర లింగయ్య జీవితం భావితరాలకు ఆదర్శమని అన్నారు.

హరిజన కుటుంబంలో జన్మించిన లింగయ్య...చిన్నతనం నుండి నిరక్షరాస్యత, ఆకలి చావులు, పేదరికం, దౌర్జన్యాలను, నిర్బంధాలను ఎదిరించి అనగారిన కులాలను, దళితులను సంఘటిత పరిచి వారిలో ఆత్మ స్థైరాన్ని నింపి భూస్వామ్య జమీందారు, జాగిర్దారులకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లింగయ్య కుమారుడు పనికర కృష్ణ కోడలు విజయ నిర్మల, గురజాల గ్రామ సర్పంచ్ ఎర్ర రోజా సుధాకర్ , ఉపసర్పంచ్ ముత్యాల ఉపేందర్ , సిపిఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య , వార్డు సభ్యులు కోక లింగయ్య , కోక రవి , వెంపటి సైదులు, నిమ్మన గోటి యాదయ్య , నిమ్మన గోటి వేణు , పనికర సైదులు , మాజీ సర్పంచ్ నన్ను బోతు అంజయ్య, మాజీ ఎంపిటిసి కోక యాదయ్య , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోక సాయి , సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బైరబోయిన వెంకన్న , కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గూని వెంకటయ్య , గ్రామ పెద్దలు దాసరి వీరస్వామి , కోక సైదులు, కోక హరిబాబు,ఉమ్మల్ రెడ్డి దేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన దారా యుగంధర్



**దమ్మపేట, వుదయం ప్రతినిధి :** దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి లో శనివారం దమ్మపేట మండలం బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు మరియు ఆర్యవైశ్య సంఘం నాయకుడు దారా యుగంధర్ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా దారా యుగంధర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సన్మానించారు దారా యుగంధర్ తో పాటు వచ్చిన పలువురు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు, దమ్మపేట మండలంలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను వినతి పత్రం ద్వారా అందించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అన్ని సమస్యలను పరిష్కరిస్తాని దమ్మపేట మండలం అభివృద్ధిలో నెంబర్ వన్ గా ఉండేటట్టుగా లక్ష్మన్ మంత్రి తుమ్మల వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అశ్వారావు పేట మరియు సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

# బహిరంగ సభకు మేము సైతం



రేపు జరిగే సీపీఐ బహిరంగ సభకు భారీ జనసమీకరణ భాగంలో ఈరోజు 51వ డివిజన్ లో ఇంటి ఇంటి ప్రచారం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని ప్రజలు అందరూ బహిరంగ సభకు పిల్లలు, పెద్దలు మేము సైతం అంటూ రావాలని కోరుతూ సీపీఐ జిల్లా సభ్యులు జాల నరసింహారావు కోరారు ఈ కార్యక్రమంలో జాల పుల్లయ్యా, కె అనసూర్య, ఏ శ్రీను, డి సాయి క్రిష్ణ, s మణి, కె శరణ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు పూర్తి చేయాలి



**ఖమ్మంవుదయం బ్యూరో, జనవరి 17:** పెండింగ్ నగర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఖమ్మం 9వ డివిజన్ రోటరీనగర్ లో 35 లక్షలతో 400 మీటర్ల మేరకు నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని కొత్తగా చూసిన వారు చాలా మార్పు వచ్చినట్లు గమనిస్తున్నారని, పారిశుద్ధ్యం చాలా ఇంప్రూవ్ అయిందని అన్నారు. కార్పోరేషన్ పరిధిలో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు మిగిలి ఉన్న 4 నెలల సమయంలో కార్పోరేటర్లు పూర్తి చేయించుకోవాలని మంత్రి సూచించారు.

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులను చేస్తున్నామని, మనం చేపట్టే పనులు నాలుగు కాలాల పాటు ఉపయోగపడే విధంగా నాణ్యతతో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో ప్రారంభించిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు స్థానిక కార్పొరేటర్లు బాధ్యత తీసుకోవాలని, నష్టపోతున్న పేదలకు ప్రత్యామ్నాయంగా ఇండ్లు, స్థలాలు ఇస్తామని మంత్రి తెలిపారు.

టీ.డీ.ఆర్. విధానం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. రోడ్డు విస్తరణ వల్ల వ్యాపారాలు పెరుగుతాయని, మన ఆస్తులకు విలువ వస్తుందని అన్నారు. సైడ్ డ్రైయిన్స్ మీద ఫుట్ పాత్ పనులు పూర్తి చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు చేయాలని అన్నారు.

నగరంలో చేపట్టిన రోప్ వే, వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అన్నారు. లకారం నిర్వహణలో లోపాలు ఉన్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని వీటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 35 లక్షల రూపాయల వ్యయంతో సిసి డ్రైయిన్ నిర్మాణ పనులు చేపట్టామని, వీటితో పాటు అవసరమైన పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. 9వ డివిజన్ లో విద్యుత్ స్తంభాల తరలింపు కోసం ఎన్.పి.డి.సి.ఎల్. కు చెల్లింపులు పూర్తి చేసామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మునిసిపల్ ఇంజనీర్లు, ఎన్పిడిసిఎల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొంటున్నారు

# అధికారులు సమన్వయంతో చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రవి**

**హనుమకొండ, వుదయం జిల్లా ప్రతినిధి :** గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని అదనపు కలెక్టర్ నెమురుగొమ్ముల రవి అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ రవి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థుల చే జాతీయతా భావం పెంపొందించే సాంస్కృతిక కార్యమాల ఏర్పాటు, అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ సేవాపురస్కారాల విషయంలో ఉత్తమ సేవలు, పారామీటర్స్లో సాధించిన ప్రగతిని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై ప్రసంగ పాఠం తయారు చేసేందుకు నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. పోలీసు శాఖ, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్, కలెక్టరేట్ల వద్ద వేదిక డెకరేషన్, మార్చ్ ఫాస్ట్, స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, సీటింగ్ ఏర్పాట్లు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు బారికేడింగ్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మెడికల్ క్యాంప్ ఏర్పాటు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు జనరేటర్ ఏర్పాటు, మున్సిపల్ శాఖచే విద్యుదీకరణ, త్రాగునీరు, శానిటేషన్, ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి రవి, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్, జిల్లా పంచాయితీ అధికారి లక్ష్మీ రమాకాంత్, విద్య, వైద్య, విద్యుత్, పోలీసు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# గృహజ్యోతి పేదల పాలిట వరం



**మధిర, వుదయం ప్రతినిధి :** ఖాజీపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం విద్యుత్ శాఖ డిఈ బండి శ్రీనివాస్,సర్పంచ్ ఆయేషా కమాల్ ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ ఆయేషా కమాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండింటిలోనూ పరుగులు తీస్తూ పేద ప్రజలకు అనేక వరాలు అందించిందని అందులో గృహజ్యోతి పథకం పేర్కొనదగినదిగా తెలియజేశారు. ఈ పథకం ద్వారా అనేక పేదకుటుంబాలు లబ్ధిపొందుతున్నాయని,దీని వలన పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి అనురాధ ఏఈ మైథిలి ఎస్ఎల్ ఐ సత్యనారాయణ, లైన్మెన్ బాబు సాహెబ్ లైన్మెన్ నాగరాజు, లైన్మెన్ కృష్ణ, ఉపసర్పంచ్ అక్మల్ గ్రామ పెద్దలు షాహిద్, సూహెబ్,గృహజ్యోతి పథకం లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరిద్దాం ప్రమాదాలకు దూరంగా ఉందాం




**కోదాడ , వుదయం :**
రోడ్డు భద్రతపై బైక్ ర్యాలీని ఎంవీఐ జిలానీ జెండా ఊపి ప్రారంబించారు. కొదాడ పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ మాట్లాడొద్దని సూచించారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో ప్రయాణించడం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని తెలిపారు.

ఈ బైక్ ర్యాలీ కొదాడ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా సాగి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించింది. ర్యాలీలో పాల్గొన్న ద్విచక్ర వాహనదారులు "డ్రైవింగ్‌లో సెల్‌ఫోన్ వినియోగం వద్దు", "హెల్మెట్‌తోనే భద్రత" వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ జి.ఆర్. చరణ్ పాల్గొన్నారు. రవాణా శాఖ సిబ్బంది, స్థానిక యువత పెద్ద సంఖ్యలో ఈ బైక్ ర్యాలీలో భాగమయ్యారు.

ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు.

# అభివృద్ధి విధాత భట్టి విక్రమార్క



**మధిర, వుదయం ప్రతినిధి :** మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా మధిర పట్టణానికి 15 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు 18 వ డివిజన్ లడక బజార్ నందు కల్వర్టర్ల నిర్మాణానికి మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగా హనుమంతరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర పట్టణ అభివృద్ధికి మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం కోసం ఇప్పటికే వందల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి పాత భవనాల స్థానంలో నూతన భవనాలు నిర్మించడం జరుగుతుంది అన్నారు. పట్టణం అభివృద్ధి చెందాలంటే మల్లు భట్టి విక్రమార్క తోనే సాధ్యమని అత్యవసర పనుల నిమిత్తం15 కోట్ల రూపాయల తో కల్వర్టర్లు నిర్మాణం,సైడ్ డ్రైన్ లు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో మున్సిపాలిటీ మొత్తం సిమెంట్ రోడ్లు ,వరద కాలువలు,సైడ్ డ్రైనేజీల కోసం మల్లు భట్టి విక్రమార్క భారీ ప్రణాళిక రచించారని మున్సిపాలిటీలోని ప్రజలు ప్రతి ఒక్కరూ మల్లు భట్టి విక్రమార్కకి మద్దతుగా నిలబడి రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని అఖండ విజయంతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ అధ్యక్షుడు షేక్ జహంగీర్,డివిజన్ ఇన్చార్జులు దుంప వెంకటేశ్వర రెడ్డి, కొప్పుల గోవిందరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల కాశీ విశ్వేశ్వరరావు,మునుగోటి వెంకటేశ్వరరావు ,నిడమనూరు వంశీకృష్ణ,బాహటం వనజ,గుండె మెడ పావని,నల్లబత్తుల శ్రీదేవి, గుండెమెడ బాలాజీ, బాహాటం శ్రీనివాసరాజు,బొడ్డు నాగేశ్వరరావు, మేకల ఉపేంద్ర,తలుపుల వెంకటేశ్వర్లు ,మాగం ప్రసాద్, బండారి నరసింహారావు డివిజన్ కమిటీ మహిళలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 2.80 కోట్లతో అభివృద్ధి పనులు





**మధిర, వుదయం ప్రతినిధి:** మధిర మున్సిపాలిటీ మడుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మడుపల్లి గ్రామంలో 2.80 కోట్ల రూపాయలతో 5, 6, 7 వార్డులలో సిసి రోడ్లు,హిందూ స్మశాన వాటిక,ఎస్సీ స్మశానవాటికలు,అంతర్గత రోడ్లు మరియు రైతు వేదిక అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడంతో మడుపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మడుపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. మరియు 5, 6 ,7 వార్డుల ఇన్చార్జులు వార్డు అధ్యక్షులు.ఈ కార్యక్రమంలో మడుపల్లి గ్రామ ప్రజలు మరియు మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతి ద్వారా వార్డులు ఖరారు




**ఖమ్మం, వుదయం బ్యూరో :** లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 5 మున్సిపాలిటీ ల్లో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇంచార్జి కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సత్తుపల్లి, మధిర, ఏదులాపురం, వైరా, కల్లూరు మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సెక్షన్ డిటి అన్సారీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తమ్మారం ప్రజలతో మాట్లాడిన ఎస్పీ నర్సింహ



**హుజూర్నగర్/సూర్యాపేట , వుదయం :** చింతలపాలెం పోలీస్ స్టేషన్ పరిధి తమ్మారం గ్రామంలో శుక్రవారం రోజు జరిగిన దాడి ఘటనకు సంబంధించి గ్రామస్తులతో, బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి నడుచుకోవాలని చట్టంపై నమ్మకం కలిగి ఉండాలని అన్నారు దానికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన కేసులు నమోదు చేశామని శిక్షలు పడేలా పటిష్టంగా పనిచేస్తామని తెలిపారు, చట్టం పై నమ్మకం ఉంచి సహనంతో ఉండాలని ప్రతీకారంతో పరస్పరం దాడులు చేసుకోవద్దని సూచించారు. నిందితులు ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని వారికి త్వరలో శిక్షలు పడేలా కఠినంగా దర్యాప్తు చేస్తామని అన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

ఎస్పీ వెంట కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐ సందీప్, పరమేష్, నవీన్, సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులకు స్టేషనరీ బహుకరణ



**కోదాడ , వుదయం:** కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేశారు పూర్వ విద్యార్థులు.తమ స్నేహితుడు పున్నా వీరబాబు వర్ధంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ పాఠశాల హెచ్ ఎం ఓసుకుల రామారావు చేతులమీదుగా అందించి భవిష్యత్తులో విద్యార్థులు పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు.

# సర్పంచ్ అప్పారావుకు సన్మానం

**కోదాడ , వుదయం :** కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యశ్వంత్ శనివారం సిబ్బందితో కలసి సన్మానించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పూర్తిస్థాయి వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. అనంతరం ఆశా వర్కర్లకు అప్పారావు చీరలు పంపిణీ చేశారు.

# విలేఖరి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వుదయం, నల్లగొండ:** నల్లగొండ జిల్లా,శాలిగౌరారం మండల ఈనాడు విలేఖరిగ దాదాపు 20 సంవత్సరాలు పైగా పనిచేసిన తాళ్లూరు వెంకన్న కొన్నిరోజుల క్రితం అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది. వెంకన్న కుటుంబానికి శాలిగౌరారం పంచాయతీ కార్యదర్శుల సంఘం తరఫున ఆర్థిక సహాయం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శుల సంఘ అధ్యక్షులు చింత నరేందర్ , గౌరవాధ్యక్షులు కె ఎన్ చారి , ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, విజయ్ , వేమారెడ్డి, వెంకన్న ,ప్రవీణ్, మహేష్ ,పరమేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు 'తుమ్మల' రైతుల్లో కొత్త వెలుగులు!



**దమ్మపేట , వుదయం ప్రతినిధి :** ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా ఉన్న దమ్మపేట మండలం, నేడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దూరదృష్టితో పామాయిల్ సాగుకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. శుక్రవారం తన నాగుపల్లి గ్రామంలో పర్యటించిన మంత్రి, సామాన్య రైతు బిడ్డలా మిత్రులతో కలిసి ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా రైతులు సాధిస్తున్న అద్భుత ప్రగతిని చూసి ఆయన పులకించిపోయారు.

రైతే రాజు.. అది తుమ్మల మార్క్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో పామాయిల్ రైతులకు నేడు కనకవర్షం కురుస్తోంది. పామాయిల్ సాగును ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లిన ఆయన, రైతులకు మేలైన మొక్కలు మరియు సబ్సిడీలు అందేలా వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. దీని ఫలితంగా నేడు రైతులకు ఎకరాకు సుమారు రూ. 1,30,000 నుంచి రూ. 1,50,000 వరకు నికర ఆదాయం లభిస్తోంది. ఒక జిల్లా కలెక్టర్ జీతం కంటే మన రైతుల సంపాదన ఎక్కువగా ఉండాలన్నదే నా ఆశయం అని ఆయన ఈ భేటీలో పేర్కొన్నారు.ఎన్ని ఉన్నత పదవులు అలంకరించినా, తన మూలాలను మర్చిపోని మంత్రి నాగుపల్లిలో తన చిన్ననాటి స్నేహితులతో కలిసి గడిపారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూనే, రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి మా కోసం చేసిన కృషి వెలకట్టలేనిది అని ఆయన అందించిన ప్రోత్సాహం వల్లే నేడు మా పిల్లల భవిష్యత్తుకు భరోసా దొరికింది అని నాగుపల్లి గ్రామస్థులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ ఆత్మీయ సంభాషణలో ఒక ఆసక్తికర విషయం చర్చకు వచ్చింది. మంత్రి పాత మిత్రులు మాట్లాడుతూ.. తమ ప్రాంతంలో పామాయిల్ తోటను ఎకరాకు రూ. 1,30,000 చొప్పున కౌలుకు ఇచ్చామని, ఆ లెక్కన ఒక రైతు తన 15 ఎకరాలకు సంవత్సరానికి ఏకంగా 19 లక్షల 50 వేల రూపాయల ఆదాయం వచ్చిందని వివరించారు.

# సీఎం కప్ టార్చ్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే




**దమ్మపేట , వుదయం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎంకప్ క్రీడా పోటీల సందర్భంగా క్రీడాకారుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రారంభించారు ముందుగా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి టార్చ్ ర్యాలీని ప్రారంభించారు అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో ఆతరువాత అశ్వారావుపేట మండలం తిరుమలకుంట మామిళ్లవారిగూడెం గ్రామపంచాయతీల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు యువతను శారీరకంగా మానసికంగా బలంగా తీర్చిదిద్దుతాయన్నారు గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలు యువకులు క్రీడల వైపు ఆసక్తి చూపించి రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలన్నారు సీఎం కప్ లాంటి పోటీలు గ్రామీణ ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఈ అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమం త్వరలో నిర్వహించనున్న మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎన్నికలకమిషన్ రిజర్వేషన్లు ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వార్డు కౌన్సిలర్ ఎన్నికల విధివిధానాలు రిజర్వేషన్ విధానం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు.

# శాఖాహారులకు ప్రొటీన్లు ఎలా ?

మాంసాహారులకు గుడ్లు, చికెన్, మటన్... వంటివాటి నుంచి మాంసకృత్తులు సమృద్ధిగా అందుతాయి.



భారతీయ వైద్య పరిశోధనా మండలి(ఐసీఎమ్ఆర్-ఎన్ఐఎన్)సిఫారసుల ప్రకారం 19-50 ఏళ్ల సాధారణ మహిళలకు 46-50 గ్రా. వరకూ ప్రొటీన్ అవసరమట. అదే జిమ్ వర్కవుట్లు చేసే ఆడవాళ్లు వారి శరీర బరువుని బట్టి 66-110 గ్రా. వరకూ తీసుకోవచ్చని ఓ అంచనా. బలమైన ఎముకలు, రోగనిరోధకశక్తి, గర్భధారణ సమయంలో శిశువు అభివృద్ధి, రుతుక్రమం సాఫీగా సాగడం... ఇవన్నీ ప్రొటీన్ మీద ఆధారపడి ఉంటాయి. అయితే, చాలామంది మహిళలు రోజూ తగినంత ప్రొటీన్ తీసుకోవడం లేదనేది ఆరోగ్య నిపుణుల ఆందోళన. ప్రొటీన్ ఎందులో ఉంటుంది... పెసరపప్పు, సెనగలు, మినపప్పు, పాలు, పాల సంబంధిత ఉత్పత్తులు అంటే పెరుగు, పనీర్ వంటివాటిల్లో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. సోయాబీన్స్ నుంచి ఒక రోజుకు అవసరం అయిన మాంసకృత్తుల్లో 72 శాతం పొందవచ్చు. అయితే, ఇందుకోసం మనం ఆహారంలో కనీసం 30 గ్రాములైనా సోయాబీన్స్‌ని చేర్చుకోవాలి. నువ్వులూ, అవిసె గింజలూ, గుమ్మడిగింజల్లో ఏదో ఒక రకాన్ని పెద్ద చెంచా చొప్పున ఆహారంలో చేర్చుకున్నా మంచిదే. వీటి నుంచి రోజువారీ అవసరాల్లో 30 శాతం మాంసకృత్తులు శరీరానికి లభిస్తాయి. పిస్తా, జీడిపప్పులతో పోలిస్తే బాదం నుంచి మాంసకృత్తులు అధికం. అలాగని వీటిని మరీ ఎక్కువ తీసుకోవాల్సిన అవసరం లేదు. రోజూ ఓ పది గింజల్ని నానబెట్టుకుని తిన్నా చాలు. ఇక, మొక్కజొన్నలో మాంసకృత్తులు అధికం. సగం పొత్తు తిన్నా... తగినన్ని మాంసకృత్తులు లభిస్తాయి. వేరుసెనగ చట్నీ, పీనట్ బటర్‌ల నుంచి కూడా కావలసినన్ని ప్రొటీన్లు అందుతాయి.

# వేడి ఆవిర్లు తగ్గించే వెల్లుల్లి..!



వెల్లుల్లికి వంటింటి ఔషధంగా పేరు. ఘాటైన వాసనతో పాటు శక్తిమంతమైన యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలెన్నో దీన్లో ఉంటాయి. ఇది ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. అవేంటంటే... రోజూ వెల్లుల్లిని ఆహారంలో భాగం చేసుకుంటే పెద్ద పేగు క్యాన్సర్ ముప్పు తగ్గుతుందట. ఇది కొలెస్ట్రాల్ స్థాయిల్ని నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. శీతకాలంలో వచ్చే శ్వాసకోస సమస్యల్నే కాదు... రోగాలను అడ్డుకునే ఇమ్యూనిటీని వెల్లుల్లి బలపరుస్తుంది. ఇందుకు ఇందులోని అల్లిసినే కారణమట. ఇది ఎముకల బలం తగ్గడాన్ని నివారిస్తుంది. మగవాళ్లతో పోల్చితే మహిళల్లో నిద్రలేమి సమస్యలు, కీళ్ల నొప్పులూ ఎక్కువే. వీటి నుంచి వెల్లుల్లి ఉపశమనం కలిగిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు... మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజన్ లోపం వల్ల వచ్చే సమస్యల్నీ తగ్గిస్తుంది. ముఖ్యంగా వేడి ఆవిర్లు, మూడ్ స్వింగ్స్ అదుపులో ఉంటాయి.

# మీది జిడ్డు చర్మమా?

జిడ్డు చర్మతత్వంతో చాలామంది అసౌకర్యానికి గురవుతుంటారు. కానీ ఈ రకమైన చర్మతత్వం వల్ల కొన్ని ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు నిపుణులు. సాధారణంగా ఈ తరహా చర్మతత్వం ఉన్నవారు తమ చర్మాన్ని పొడిగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ క్రమంలోనే జిడ్డును తగ్గించే క్రీములు వాడడం, పౌడర్ సాయంతో చర్మం పొడిగా కనిపించేలా చేయడం.. వంటివి చేస్తుంటారు. కానీ, దీనివల్ల తమ సమస్యను వారు మరింత పెంచుకుంటున్నట్లే అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో జిడ్డు చర్మతత్వం కలిగిన వారికి ఉండే కొన్ని అపోహలు, వాటి వెనకున్న వాస్తవాలేంటో తెలుసుకుందాం రండి..

'అసలే చర్మం జిడ్డుగా ఉంది... దీనికి తోడు సన్‌స్క్రీన్ రాసుకుంటే ఇంకా జిడ్డుగా తయారవుతుంది'ని కొంతమంది సన్‌స్క్రీన్ రాసుకోవడం మానేస్తారు. కానీ ఇది సరికాదు. సన్‌స్క్రీన్ వాడకపోతే సూర్యకాంతిలోని అతినీలలోహిత కిరణాల ప్రభావం నేరుగా చర్మంపై పడుతుంది. తద్వారా చర్మం నల్లబడడం, ముడతలు పడడం వంటి సమస్యలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే సన్‌స్క్రీన్ తప్పనిసరిగా రాసుకోవాలి. ఇది అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడకుండా అడ్డుగోడగా నిలుస్తుందంటున్నారు నిపుణులు. జిడ్డు చర్మం ఉన్న వారిలో చాలామంది తమ చర్మం సహజసిద్ధమైన నూనెల్ని ఉత్పత్తి చేస్తున్నప్పుడు బయటి నుంచి మాయిశ్చరైజర్ అందించాల్సిన అవసరమేముందని అనుకుంటారు. కానీ ఇది పొరపాటు! ఎలాంటి చర్మానికైనా మాయిశ్చరైజర్ రాయడం తప్పనిసరి. అయితే ఆయిలీ స్కిన్ ఉన్నవారు మాత్రం ఆయిల్ బేస్డ్ కాకుండా నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌ని ఎంచుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు.. ఇది అప్లై చేయడానికి ముందుగా టోనర్‌తో చర్మాన్ని శుభ్రపరుచుకుని ఆ తర్వాత మాయిశ్చరైజర్‌ని రాసుకోవాలి. దీనివల్ల చర్మానికి తగిన పోషణ అందడమే కాదు.. జిడ్డుగా కనిపించకుండానూ ఉంటుం



దంటున్నారు నిపుణులు. జిడ్డు చర్మతత్వం ఉన్న వారు తమ చర్మం ఉత్పత్తి చేసే అధిక నూనెల్ని పౌడర్‌తో కవర్ చేసుకోవాలనుకుంటారు. అయితే దీనివల్ల సమస్యకు తాత్కాలిక పరిష్కారం దొరికినా.. ఈ పౌడర్ చర్మ రంధ్రాలను మూసేయడం వల్ల మొటిమల సమస్య వచ్చే అవకాశం ఉంటుందట. ఫలితంగా చర్మం మరింత జిడ్డుగా మారుతుందట. అందుకే పౌడర్‌ని ఉపయోగించడం కంటే సహజమైన ఉత్పత్తులను ఉపయోగించి జిడ్డుదనాన్ని కాస్త తగ్గించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

చురుకుదనాన్ని పెంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే తులసి, అల్లం, పసుపు... వంటివి ఆహారంలో భాగం చేయాలి. గోరువెచ్చని నీరు తాగాలి. చల్లని పదార్థాలకు దూరంగా ఉండాలి.

# చక్కని ఆరోగ్యం

## డెలివరీ తర్వాత బరువు తగ్గాలంటే..!

ప్రసవానంతర సమస్యల్ని దూరం చేయడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వ్యాయామం చేస్తూ.. క్యాలరీలు తక్కువగా, పోషకాలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాల్ని డైట్‌లో చేర్చుకుంటే ప్రసవానంతరం త్వరగా బరువు తగ్గచ్చట! ప్రసవం తర్వాత శరీరం శక్తిని కోల్పోయి పూర్తిగా బలహీనపడుతుంది. అయితే ఈ శక్తిని తిరిగి కూడగట్టుకోవాలంటే.. వ్యాయామం చక్కటి మార్గం అంటున్నారు నిపుణులు. వ్యాయామం చేసే క్రమంలో ఎండార్ఫిన్లు, డోపమైన్, సెరటోనిన్.. వంటి హ్యాపీ హార్మోన్లు శరీరంలో విడుదలవుతాయి. ఇవి శరీరంలో శక్తిని పెంచడంతో పాటు ప్రశాంతతను అందిస్తాయని చెబుతున్నారు. బిడ్డకు జన్మనిచ్చాక నిద్రలేమి, అలసటతో తీవ్రమైన ఒత్తిడి ఎదురవుతుంటుంది. అయితే విభిన్న వ్యాయామాలు, యోగా, ధ్యానం.. వంటివి ఒత్తిడిని తరిమికొట్టి మానసిక ప్రశాంతతను అందిస్తాయి. ఇలా ప్రశాంతంగా ఉండడం వల్ల బిడ్డ ఎదుగుదలకు పరోక్షంగా మేలు జరుగుతుందని చెబుతున్నారు నిపుణులు. గర్భధారణసమ యంలో దృఢంగా ఉంచడానికి కొన్ని వ్యాయామాలు ఎలా మేలు చేస్తాయో.. ప్రసవానంతరం కూడా కొన్ని వర్కవుట్లు తిరిగి పూర్వపు స్థితికి తీసుకురావడంలో సహకరిస్తాయి. ముఖ్యంగా డెలివరీ తర్వాత అధిక బరువును తగ్గించుకోవడం, పొట్ట తగ్గించుకోవడంలో ఇవి మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. బిడ్డ పుట్టాక కొంతమంది తల్లులు నిద్రలేమి సమస్యను ఎదుర్కొంటుంటారు. ఇలాంటి వాళ్లు వ్యాయామాలు చేయడం వల్ల సుఖంగా నిద్ర పట్టే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. సుఖ ప్రసవమైనా, సిజేరియన్ అయినా..



డెలివరీ అయిన ఆరు వారాల తర్వాతే వ్యాయామం మొదలుపెట్టమని సలహా ఇస్తుంటారు వైద్యులు. అయినా ఈ క్రమంలో ముందు ఓసారి డాక్టర్ వద్ద ఆరోగ్య పరిస్థితిని సమీక్షించుకున్నాకే ఎక్సర్‌సైజ్ ప్రారంభించడం మంచిది. అలాగే దీన్ని బట్టే మీరు ఎలాంటి వ్యాయామాలు చేయచ్చో కూడా చెబుతారు. సాధారణంగా బ్రిస్క్ వాకింగ్, ఈత, యోగా, సైక్లింగ్, పిలాటిస్, తక్కువ తీవ్రత ఉండే ఏరోబిక్ వ్యాయామాలు, పరుగు-జాగింగ్.. వంటివి ప్రసవానంతర సమస్యల నుంచి త్వరగా కోలుకునేందుకు తోడ్పడతాయంటున్నారు నిపుణులు. అలాగే ఒకేసారి ఎక్కువ సమయం వ్యాయామాలు చేయకుండా.. క్రమంగా కొంత సమయాన్ని పెంచుకుంటూ పోవడం మంచిదంటున్నారు నిపుణులు.

## నిద్రకూ ఓ ప్రయాణం..!

పని ఒత్తిడి, ఉరుకుల పరుగుల జీవనశైలి, స్క్రీన్ సమయం పెరగడం... ఇవన్నీ నిద్రకు ఆటంకం కలిగించేవే. దాంతో ఆరోగ్యకరమైన నిద్రవేళలకు దూరమవుతున్న వారే ఎక్కువ. ఇలా నిద్రలేమితో బాధపడుతున్న వారిలో మహిళలే అధికమట. జెన్ జీలు, మిలీనియల్ అమ్మాయిలు కూడా ఈ జాబితాలో చేరిపోతున్నారు. ఈ సమస్య నుంచి బయటపడటానికే 'స్లీప్ టూరిజా'న్ని ఎంపిక చేసుకుంటున్నారీ తరం అమ్మాయిలు. ప్రశాంతంగా నిద్రపోవడానికే ఈ ప్రయాణాలు. అందుకు తగినట్లే ఏర్పాట్లు కూడా ఉంటాయట. ప్రత్యేకంగా డిజైన్ చేసిన స్లీప్ సూట్స్, సౌండ్ ప్రూఫ్ గదులు, అరోమాథెరపీ, నిద్ర పట్టడానికి



మసాజ్, వ్యాయామ సెంటర్లు అందుబాటులో ఉంటాయట. అలానే నిద్రలేమి సమస్యకు కారణాలు తెలుసుకుని చికిత్స అందించేందుకు వైద్యులూ ఉంటారట. అవసరమైతే ఐస్‌బాత్, శాండ్, సౌండ్ థెరపీలూ అందిస్తారట. ఇదివరకు విదేశాల్లో మాత్రమే అందుబాటులో ఉండే ఈ విధానం... ఇప్పుడు టైర్-1,2 నగరాలకూ విస్తరిస్తోంది. స్లీప్ సెంటర్లూ పెరుగుతున్నాయట. అవసరం అయితే ప్రయత్నించి చూడండి.

## అందుకే.. వీటికి దూరంగా..!

మధుమేహం ఉన్నవారితో పాటు, అధిక బరువు తగ్గాలనుకునే కొంతమంది చక్కెరకు బదులుగా కృత్రిమ తీపి పదార్థాలను తీసుకుంటుంటారు. అయితే ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కృత్రిమ తీపి పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని కృత్రిమ తీపి పదార్థాల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కొన్ని పదార్థాల్లో అయితే అసలు క్యాలరీలే ఉండవు. అందుకే కొంతమంది తమ ఫిట్‌నెస్ కాపాడుకోవడానికి, బరువు తగ్గడానికి ప్రయత్నించే వారు కూడా కృత్రిమ తీపి పదార్థాలను తమ ఆహారంలో భాగం చేసుకుంటారు. అయితే ఆరోగ్యకరమైన బరువు ఉండాలంటే శరీరానికి అవసరమైన నిర్ణీత క్యాలరీల విషయంలో రాజీ పడకూడదంటున్నారు నిపుణులు. కృత్రిమ తీపి పదార్థాలు సహజసిద్ధంగా లభించే పదార్థాలను ఎప్పటికీ భర్తీ చేయలేవు. కాబట్టి క్యాలరీలు తగ్గించాలనుకునే వారు.. సహజంగా లభించే ప్రత్యామ్నాయ పదార్థాలను ఉపయోగించడమే మంచిదంటున్నారు నిపుణులు.



ఆహార పదార్థాల్లాగే కృత్రిమ తీపి పదార్థాలు కూడా అందరికీ పడకపోవచ్చు. కొంతమందిలో వీటిని తీసుకోవడం ద్వారా కడుపుబ్బరం, జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వీలైనంతవరకు వీటికి దూరంగా ఉండడమే మంచిదంటున్నారు. అలాగే ప్రత్యేకించి మధుమేహ రోగులు కృత్రిమ తీపి పదార్థాలను వాడే విషయంలో సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

## చలికి చురకపెట్టే..

శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తుందీ ప్రాణాయామం. అందుకే చలికాలంలో చేయాలి. మ్యాట్‌పైన పద్మాసనంలోనో, వజ్రాసనంలోనో లేదంటే మామూలుగానో కూర్చోండి. నడుమును నిటారుగా ఉంచి ఫొటోలో చూపినట్లు ఎడమచేతి వేళ్లను చిన్ ముద్రలో ఉంచండి. ఇప్పుడు కుడిచేతి చూపుడు, మధ్య వేళ్లను మడిచి మిగిలిన వేళ్లను చాపి ఉంచండి... దీన్నే విష్ణు ముద్ర అంటారు. కుడి నాసికా రంధ్రాన్ని మూయడానికి బొటనవేలినీ, ఎడమ నాసికా రంధ్రాన్ని మూయడానికి ఉంగరం, చిటికెన వేళ్లనూ ఉపయోగిస్తాం. సూర్య భేదన ప్రాణాయామంలో ముందుగా ఎడమ నాసికా రంధ్రాన్ని మూసి ఉంచి కుడి వైపు నుంచి శ్వాస తీసుకోవాలి. ఇప్పుడు బొటనవేలితో కుడి నాసికా రంధ్రాన్ని కూడా మూసి ఉంచి ఉండగలిగనంతసేపు ఉండి, ఆపై ఎడమవైపు నుంచి ఉంగరం, చిటికెన వేళ్లను తీసి గాలిని పూర్తిగా వదిలేయండి. ఇలా చేస్తే ఒక రౌండ్ పూర్తి అయినట్లు. ఇలా ప్రతిసారీ గాలిని కుడివైపు నుంచి తీసుకొని, ఎడమవైపు నుంచి పూర్తిగా విడిచిపెట్టాలి. ఇలా కొన్నిసార్లు చేయాలి. బీపీ, గుండె జబ్బులు, మూర్ఛవ్యాధి, అలర్జీ, జ్వరంతో ఉన్నప్పుడు ఈ ప్రాణాయామం చేయరాదు. చలికాలంలో బద్ధకాన్ని వదిలిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, దగ్గు, కఫ దోషాలను అదుపు చేస్తుంది. జీర్ణశక్తినీ,



## ఆహారం విషయంలో ఈ పొరపాట్లు వద్దు!

అసలే చలికాలం.. ఎండ తక్కువగా రావడంతో సరిపడా 'డి' విటమిన్ శరీరానికి అందదు. చల్లటి వాతావరణం కారణంగా వ్యాయామాలు చేయడానికి శరీరమూ సహకరించదు. వీటికి తోడు ఆకలేయదు.. దాహమూ కాదు. ఇవన్నీ రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. ఇవే కాదు.. ఈ కాలంలో తీసుకొనే ఆహారం విషయంలో తెలిసో తెలియకో చేసే కొన్ని పొరపాట్లు కూడా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరిస్తున్నారు. ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇంతకీ ఏంటా పొరపాట్లు? వాటిని సరిదిద్దుకొనే మార్గాలేంటో తెలుసుకుందాం రండి.. ఆహారాన్ని వృథా చేయడం ఇష్టం లేక ఉదయం మిగిలినవి రాత్రికి, రాత్రి మిగిలినవి మరుసటి రోజు తినడం చాలామందికి అలవాటు. కొంతమంది చలికాలంలోనూ ఇలాగే చేస్తుంటారు. కానీ ఇది ఆరోగ్యకరం కాదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ కాలంలో జీర్ణశక్తి తక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో ఒక పూట మిగిలినవి మరో పూట తినడం వల్ల అరుగుదల శక్తి మరింతగా తగ్గిపోతుందట! తద్వారా అవి జీర్ణం కాక కడుపుబ్బరం, గ్యాస్ట్రిక్, వికారం, వాంతులు.. వంటి సమస్యలు తలెత్తే



ప్రమాదం ఉంటుందట! అందుకే ఈ కాలంలో ఏ పదార్థం తీసుకున్నా వేడివేడిగా తీసుకోవడమే శ్రేయస్కరం అంటున్నారు నిపుణులు. సాధారణంగానే చలికాలంలో జీర్ణశక్తి మందగిస్తుంటుంది. దీనికి తోడు ఈ చలికి ఉదయాన్నే నిద్ర లేచి వ్యాయామం చేయాలనిపించదు. తద్వారా బరువు తగ్గే ప్రక్రియకు ఆటంకం కలుగుతుంది. కాబట్టి ఇలాంటి సమయంలో నెయ్యిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మరింత బరువు పెరుగుతాం అనుకుంటారు కొందరు. ఈ ఆలోచనతోనే దాన్ని పూర్తిగా పక్కన పెట్టేస్తుంటారు. కానీ ఇది పొరపాటు అంటున్నారు నిపుణులు. ఎందుకంటే మంచి కొవ్వులు అధికంగా ఉండే నెయ్యి కడుపు నిండిన భావనను కలిగిస్తుందట. తద్వారా చిరుతిండ్ల పైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే ఇది ఆహారపు కోరికల్ని తగ్గించి శరీరంలో పేరుకుపోయిన కొవ్వుల్ని కరిగించేందుకు సహకరిస్తుంది. ఈ రెండు ప్రయోజనాలూ బరువు పెరగకుండా అదుపులో ఉంచుకునేందుకు దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు. అందుకే ఏ కాలమైనా టీస్పూన్ నెయ్యిని తీసుకోవడం ఆరోగ్యకరం అని చెబుతున్నారు. శీతాకాలంలో వాతావరణం సహజంగానే పొడిగా ఉంటుంది. దీనికి తోడు దాహం వేయట్లేదని కొంతమంది నీళ్లూ సరిగ్గా తాగరు. ఫలితంగా శరీరం డీహైడ్రేట్ అవడం, చర్మం పొడిబారడం.. వంటి సమస్యలొస్తాయి. అయితే ఇలాంటి సమయంలో కొంతమంది అదే పనిగా స్నాక్స్, ప్రిజర్వేటివ్స్ కలిపిన పదార్థాలు.. వంటివి తీసుకుంటారు. వీటిలో కొన్నిటిని నీటి శాతం పూర్తిగా తొలగించి తయారుచేస్తుంటారు. ఇలాంటి పొడి పదార్థాలు ఈ కాలంలో తీసుకోవడం వల్ల శరీరం మరింత డీహైడ్రేట్ అవుతుంది.. చర్మం ఎక్కువగా పొడిబారుతుంది. అందుకే ఈ కాలంలో ఇలాంటి వాటికి దూరంగా ఉండాలంటున్నారు నిపుణులు. ఈ చల్లటి వాతావరణంలో వేడివేడిగా టీ, కాఫీ తాగితే ఆ హాయే వేరుగా ఉంటుంది కదూ! అయితే కొంతమంది వీటిని అమితంగా తీసుకుంటుంటారు. ఫలితంగా ఇందులోని కెఫీన్ శరీరాన్ని డీహైడ్రేట్ చేసి నిద్ర సమయాలకు అంతరాయం కలిగిస్తుందట. అలాగే ఇది శరీరంలో నీటిని నిలుపుకొనే సామర్థ్యాన్ని తగ్గించి మూత్రవిసర్జనను పెంచుతుందట. దీనివల్ల కూడా శరీరం డీహైడ్రేట్ అయి అలసట దరిచేరుతుంది. కాబట్టి ఈ సమస్యలేవీ ఎదురుకాకుండా జాగ్రత్తపడాలంటే.. టీ, కాఫీలు మితంగా తీసుకోవడంతో పాటు కావాలంటే మధ్యమధ్యలో తులసి, అల్లం, దాల్చినచెక్కతో తయారుచేసిన పానీయాలు తాగడం మేలంటున్నారు నిపుణులు. శీతాకాలం పండగల సీజన్ కూడా! క్రిస్మస్, సంక్రాంతి.. ఇలా పండగలన్నీ వరుస పెట్టి వస్తుంటాయి. ఇలాంటి ప్రత్యేక సందర్భాల్లో స్వీట్లు, కేక్స్, చాక్లెట్స్.. వంటివి తెగ లాగించేస్తుంటాం. ఇదీ సరికాదంటున్నారు నిపుణులు. చక్కెరలు అధికంగా ఉండే ఈ పదార్థాలు రోగనిరోధక శక్తిని తగ్గించడంతో పాటు అలసటగా అనిపించేలా చేస్తాయట. వివిధ వ్యాధులు, ఇన్ఫెక్షన్లతో పోరాడే తెల్లరక్తకణాలను నాశనం చేస్తాయట. అందుకే చలికాలంలో స్వీట్లు తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. అలాగే ఆయా తీపి పదార్థాల తయారీలో చక్కెరకు బదులుగా బెల్లం, ఖర్జూరాలు, తేనె.. వంటివి వాడడం ఉత్తమం అంటున్నారు.

# పీఎఫ్ డబ్బులు తీసుకునే కష్టాలకు చెక్..




దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 8 కోట్ల మంది ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇఖఈ) సభ్యులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పేందుకు రెడీ అయింది. పీఎఫ్ ఖాతాల నుంచి డబ్బులు ఉపసంహరించుకునే ప్రక్రియను మరింత వేగవంతం, సులభతరం చేయాలనే లక్ష్యంతో యూపీఐ ఆధారిత విత్‌డ్రా విధానాన్ని ప్రవేశప కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ కొత్త విధానం 2026 ఏప్రిల్ నాటికి అమల్లోకి రానుంది. ప్రస్తుతం ఈపీఎఫ్ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవాలంటే క్లెయిమ్ ఫారమ్‌లు సమర్పించడం, ఆధార్–బ్యాంకు లింకింగ్, ధృవీకరణ వంటి అనేక దశలను పూర్తి చేయాల్సి వస్తోంది. ఈ ప్రక్రియకు సాధారణంగా కొన్ని రోజులు, కొన్ని సందర్భాల్లో వారాలు కూడా పడుతోంది. అయితే యూపీఐ ఆధారిత వ్యవస్థ అమల్లోకి వస్తే ఈ మొత్తం ప్రక్రియ చాలా సులభంగా మారనుంది. సభ్యులు తమ పీఎఫ్ ఖాతాకు అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు యూపీఐ పిన్ ఉపయోగించి నేరుగా డబ్బులు బదిలీ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ కొత్త విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఈపీఎఫ్‌వో ప్రస్తుతం తన ఐటీ మౌలిక సదుపాయాల్లో కీలక మార్పులు చేస్తోంది. అవసరమైన సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్, భద్రతా ప్రమాణాల అమలు, బ్యాంకులు–యూపీఐ నెట్‌వర్క్‌తో సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. దీని వల్ల పీఎఫ్ క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ సమయం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఈపీఎఫ్‌వో ఆటో–సెటిల్‌మెంట్ విధానాన్ని ప్రవేశపెట్టి సభ్యులకు మరింత సౌలభ్యం కల్పిస్తోంది. అనారోగ్యం, విద్య, వివాహం, గృహ నిర్మాణం వంటి అవసరాల కోసం చేసే పాక్షిక ఉపసంహరణ క్లెయిమ్‌లను మూడురోజుల్లోనే పరిష్కరిస్తున్నారు. ఈ విధానంలో గరిష్ట పరిమితిని గతంలో ఉన్న రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచడం ద్వారా సభ్యులకు మరింత ఆర్థిక స్వేచ్ఛను కల్పించారు. అలాగే.. పీఎఫ్ పాక్షిక ఉపసంహరణ నిబంధనలను కూడా ఈపీఎఫ్‌వో సరళీకరించింది. గతంలో ఉన్న 13సంక్లిష్ట నియమాలను తొలగించి, వాటిని మూడు సులభమైన కేటగిరీలుగా విభజించింది. దీని వల్ల సభ్యులు తాము అర్హత కలిగిన మొత్తాన్ని సులభంగా అర్థం చేసుకుని విత్‌డ్రా చేసుకునే అవకాశం ఏర్పడింది. కొత్త నిబంధనల ప్రకారం.. సభ్యులు తమ ఇఖఈ ఖాతాలో ఉన్న అర్హత బ్యాలెన్స్‌లో 100 శాతం వరకు ఉపసంహరించుకునే అవకాశంఉంటుంది. అయితే, దీర్ఘకాలిక ఆర్థిక భద్రత దృష్ట్యా కనీసం 25 శాతం మొత్తాన్ని ఖాతాలో కొనసాగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే పీఎఫ్ ఖాతాపై ప్రస్తుతం 8.25 శాతం వడ్డీ రేటు వర్తిస్తుండటంతో పాటు చక్రవడ్డీ ప్రయోజనాలు కూడా అందుతాయి.

# స్మార్ట్‌ఫోన్‌లు మరింత ప్రియం?

ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ధరలు మరింత పెరగనున్నాయి. స్మార్ట్‌ఫోన్, టివి, ల్యాప్‌టాప్ తదితర ఉత్పత్తుల ధరలు వచ్చే రెండు నెలల్లో భారీగా పెరగొచ్చని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థల నుంచి మెమొరీ చిప్స్‌కు భారీగా డిమాండే పెరగడమే ఇందుకు కారణం. ఇప్పటికే స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్ ధరలు పెరిగాయి. టెలివిజన్ (టివి) కంపెనీలు కూడా ధరలు పెంచే కసరత్తులో ఉన్నాయని ఓ ఆంగ్ల చ్చని అంచనా వేసింది. 'వివో, నథింగ్ వంటి సంస్థలు తమ స్మార్ట్‌ఫోన్ ధరలను రూ.3,000 నుంచి రూ.5,000 వరకు పెంచాయి. సామ్‌సంగ్ వంటి కంపెనీలు పరోక్షంగా ఖర్చులు తగ్గించుకోవడానికి క్యాష్‌బ్యాక్‌లు, డిస్కౌంట్లను నిలిపివేశాయి. మెమొరీ ధరలు మరింత పెరిగే అవకాశం ఉండడంతో స్మార్ట్‌ఫోన్ కంపెనీలు ఆ మేరకు ధరల పెంపు చేపట్టవచ్చు.' అని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ డైరెక్టర్ తరుణ్ పథక్ పేర్కొన్నారు.



డియా కథనం ప్రచురించింది. 2025 డిసెంబర్ త్రైమాసికంలో మెమొరీ చిప్స్ ధరలు ఏకంగా 50 శాతం మేరకు ఎగిశాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. జనవరి–మార్చి త్రైమాసికంలో మరో 40–50 శాతం పెంపు ఉంటుందని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ అంచనా వేసింది. ఏప్రిల్–జూన్‌లో మరో 20 శాతం వరకు పెరగొ మెమరీ చిప్‌ల ధరలు 2026లో మరియు ఆ తర్వాతి ఏడాది కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. కొత్తగా ఆవిష్కరించే ఫోన్‌లలో ఆయా కంపెనీలు ఈ ధరల పెరుగుదలను సర్దుబాటు చేసినప్పటికీ.. ధర పెంచకుండా ఉండటానికి డిస్‌ప్లే వంటి ఇతర భాగాల నాణ్యతలో కంపెనీలు రాజీ పడవచ్చని తరుణ్ తెలిపారు.

# అమ్మకాలు లేక టెస్లా కార్ల ధరల తగ్గింపు




ప్రపంచ కుబేరుడు ఎలన్‌మస్క్‌కు చెందిన టెస్లా కార్లకు భారత్‌లో డిమాండ్ సన్నగిల్లింది. డెలివరీలు లేక దిగుమతి చేసుకున్న కార్ల నిల్వలు పెరిగిపోవడంతో ఏమి చేయలో తెలియక ఎలాగోలా అమ్ముకోవడానికి భారీ డిస్కౌంట్లను ప్రకటిస్తోంది. అమ్మకాలు ఊహించిన స్థాయిలో లేకపోవడంతో ఆ కంపెనీ విక్రయిస్తోన్న మోడల్ 'వై' పై ఏకంగా రూ.2 లక్షల వరకు డిస్కౌంట్ అందిస్తోన్నట్లు వెల్లడించింది. స్టాక్‌ను క్లియర్ చేసేందుకు ఈ మార్గాన్ని ఎంచుకుంది. గతేడాది టెస్లా 300 మోడల్ వై కార్లను దిగుమతి చేసుకోవగా.. అందులో మూడోవంతు కార్లు కూడా విక్రయం కాలేదు. కొన్ని నెలలుగా షోరూమ్‌లకే పరిమితమయ్యాయి. దీంతో ఈ కార్లను ఎలాగైనా విక్రయించాలని రూ.2 లక్షల వరకు వివిధ రూపాల్లో డిస్కౌంట్లు అందిస్తోందని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. భారత్‌లో ఈ మోడల్ ధరను రూ.60 లక్షలుగా నిర్ణయించింది. ఇదే ధరలో ఇతర లగ్జరీ కంపెనీల్లో మంచి మోడళ్లు లభించడంతో వినియోగదారులు అటువైపు మొగ్గు చూపుతున్నారు. ఇటీవల అంతర్జాతీయంగా టెస్లాను చైనా ఆటోమొబైల్ దిగ్గజం బివైడి అధిగమించింది. గడిచిన ఏడాది 2025 విక్రయాల్లో మొదటిసారిగా టెస్లాను బివైడి వెనక్కి నెట్టింది. ప్రపంచంలోనే అత్యధిక విద్యుత్ వాహనాలను విక్రయించిన సంస్థగా బివైడి రికార్డ్ సృష్టించింది. 2025లో గ్లోబల్‌గా టెస్లా 16.3 లక్షల యూనిట్లను డెలివరీ చేసింది. ఇది గత ఏడాదిలోని 17.3 లక్షల యూనిట్లతో పోలిస్తే 8.6 శాతం తగ్గుదల. మరోవైపు 2025లో బివైడి ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు 28 శాతం పెరిగి 22.6 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి.

## బిజినెస్

# మరింత వేగంగా ఫిర్యాదుల పరిష్కారం: ఆర్‌బిఐ




బ్యాంకింగ్ సేవల్లో ఎదురయ్యే సమస్యలు, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మరింత సమర్థంగా, వేగంగా మార్చేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకులతో పాటు, ఇతర నియంత్రిత సంస్థల ఖాతాదారుల ప్రయోజనాలు కాపాడటమే లక్ష్యంగా 'రిజర్వ్ బ్యాంక్–సమగ్ర అంబుడ్స్‌మన్ పథకం –2026'ను తీసుకురానుంది. ఇందు కోసం 'రిజర్వ్ బ్యాంక్– అంబుడ్స్‌మన్ స్కీం 2025'కు కొన్ని సవరణలతో ముసాయిదాను శుక్రవారం విడుదల చేసి, ప్రజల అభిప్రాయాలు కోరింది. ఇవి కూడా వచ్చాక, క్రోడీకరించి, నిబంధనలు ఖరారు చేస్తుంది. కొత్త పథకం 2026 జులై 1 నుంచి అమల్లోకి రానుంది. ఫిర్యాదిదారులకు తక్కువ ఖర్చుతో, వేగవంతమైన పరిష్కారాన్ని అందించడమే దీని ప్రధాన లక్ష్యమని ఆర్‌బీఐ పేర్కొంది. విచారణలు క్లుప్తంగా ఉంటాయని, ఇవి సాధారణ సాక్ష్యాధారాల నిబంధనలకు లోబడి ఉండవని స్పష్టం చేసింది. ఈ బాధ్యతలను నిర్వహించేందుకు ఆర్‌బీఐ తన అధికారుల నుంచి ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్, ఆర్‌బీఐ డిప్యూటీ అంబుడ్స్‌మన్‌లుగా నియమిస్తుంది. సాధారణంగా వీరి నియామక కాలపరిమితి ఒకేసారి మూడేళ్ల వరకు ఉంటుంది. ఫిర్యాదుల స్వీకరణ, పరిశీలన కోసం ఆర్‌బీఐ ఒకటి లేదా పలు చోట్ల సీఆర్‌పీసీ (సెంట్రలైజ్డ్ రిసీప్ట్ అండ్ ప్రాసెసింగ్ సెంటర్)లు ఏర్పాటు చేయనుంది. వినియోగదారులు తమ ఫిర్యాదులను ఆన్‌లైన్ ద్వారా సులభంగా సమర్పించే వీలుంటుంది. నూతన విధానంలో వివాదానికి సంబంధించిన మొత్తంపై గరిష్ఠ పరిమితి విధించలేదు. అంబుడ్స్‌మన్ లేదా డిప్యూటీ అంబుడ్స్‌మన్ ఆ వివాదాలపై రాజీ కుదర్చడం లేదా తగిన తీర్పు (అవార్డు) ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరిస్తారు.

## అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ నుంచి పోటీ..

క్విక్ కామర్స్ రంగంలో రోజురోజుకూ పోటీ తీవ్రమవుతోంది. ముఖ్యంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థల నుంచి స్టార్టప్ సంస్థలకు గట్టి పోటీ ఎదురవుతోంది. ఈ రెండు దిగ్గజ సంస్థలు మార్కెట్‌లోకి వేగంగా దూసుకొస్తుండటంతో ప్రస్తుతం




మార్కెట్‌లో ఉన్న కంపెనీలు అప్రమత్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే క్విక్‌కామర్స్‌లో మార్కెట్‌లీడర్‌గా ఉన్న బ్లింకిట్ గురుగ్రామ్, బెంగళూరు, ముంబయి వంటి ఎంపిక చేసిన మార్కెట్లలో డెలివరీ ఫీజును తొలగించింది. బలంగా వేళ్లూనుకున్న మార్కెట్లలో కొత్తగా వచ్చే ప్లేయర్లకు సవాల్ విసిరేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. క్విక్ కామర్స్ విభాగంలో జెప్టో, స్విగ్గీ ఇప్పటికే కనీస కార్ట్ వాల్యూతో పాటు, వివిధ రకాల ఫీజులను తొలగించాయి. హ్యాండ్లింగ్‌ఫీజు, సర్‌ఛార్జ్ వంటి ఫీజులను జెప్టో గతేడాది తొలగించింది. కనీస ఆర్డర్ విలువను రూ.99గా నిర్ణయించింది. ఆ మొత్తం దాటితే ఫ్రీ డెలివరీ అందిస్తోంది. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సైతం ఇదేబాటలో పయనిస్తోంది.

# డిఫెన్స్ కంపెనీల్లో విదేశీ పెట్టుబడులకు నిబంధనలు సడలించే యోచనలో కేంద్రం

దేశీయ డిఫెన్స్ కంపెనీల్లో విదేశీ సంస్థ పెట్టుబడులకు సంబంధించి నిబంధనలను మరింత సులభతరం చేయాలని కేంద్రం భావిస్తోంది. గతేడాది పాకిస్తాన్‌తో జరిగిన ఘర్షణ నేపథ్యంలో దేశీయ తయారీని ప్రోత్సహించే చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఇందుకు సానుకూలంగా ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ అనుమతి అవసరం లేని ఆటోమేటిక్ రూట్ కింద ఇప్పటికే లైసెన్సులు ఉన్న రక్షణ సంస్థలలో విదేశీ కంపెనీలు 49 శాతం వరకు పెట్టుబడి పెట్టడానికి అవకాశాలు ఉన్నాయి. దీన్ని 74 శాతానికి పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల విదేశీ కంపెనీలు సులభంగా మన రక్షణ రంగ సంస్థల్లో



మెజారిటీ వాటాను సొంతం చేసుకోవచ్చు. ప్రస్తుతం, కొత్త రక్షణ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు మాత్రమే విదేశీ కంపెనీలు స్వయంగా 74 శాతం వరకు స్వంతం చేసుకోవడానికి అనుమతి ఉంది. కొత్త నిబంధన ఇప్పటికే లైసెన్సులు ఉన్న కంపెనీలకు వర్తిస్తుంది. ఈ మార్పు ద్వారా స్నేహపూర్వక దేశాల నుంచి రక్షణ కంపెనీలను భారత్‌లో మరింత భారీగా పెట్టుబడి పెట్టడానికి ఆకర్షించే లక్ష్యంతో చేస్తోంది. రాబోయే కొన్ని నెలల్లో కొత్త నిబంధనలు అమలులోకి రావచ్చు. కాగా, గత 25 ఏళ్లలో భారత రక్షణ రంగంలోకి మొత్తం విదేశీ పెట్టుబడుల వాటా 26.5 మిలియన్ డాలర్లు(మన కరెన్సీలో రూ. 240 కోట్ల) వరకు మాత్రమే ఉన్నాయి.

## క్రీడలు



### విజయ్ హజారే ట్రోఫీ ఫైనల్లో విదర్భ

విజయ్ హజారే ట్రోఫీ 2025–26లో విదర్భ క్రికెట్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. తొలి సె ఫైనల్లో స్టార్లతో నిండిన కర్ణాటకపై విదర్భ జట్టు సంచలన విజయం నమోదు చేసింది. అమన్ మోఖడే (138) అద్భుతమైన సెంచరీతో విదర్భ జట్టును గెలిపించాడు. ఈ విజయంతో గత ఎడిషన్ ఫైనల్లో కర్ణాటక చేతిలో ఎదురైన పరాభవానికి విదర్భ ప్రతీకారం తీర్చుకుందని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం జరిగే రెండో సెమీఫైనల్ విజేతతో విదర్భ ఫైనల్లో ఢకొ?ననుంది. ఈ నెల 18న ఫైనల్ జరుగుతుంది. గురువారం మ్యాచ్‌లో ముందుగా టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన కర్ణాటక విదర్భ పేసర్ దర్శన్ నల్కండే (10–0–48–5) దెబ్బకు 49.4 ఓవర్లలో 280 పరుగులకు ఆలౌంది. కరుణ్ నాయర్ (76), కృషణ్ శ్రీజిత్ (54) అర్ధ సెంచరీలతో రాణించడంతో కర్ణాటక ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. ఈ ఎడిషన్‌లో దేవదత్ పడిక్కల్ (4) తొలిసారి విఫలమయ్యాడు. కెప్టెన్ మయాంక్ అగర్వాల్ (9) కూడా ఈ కీలక మ్యాచ్‌లో విఫలమయ్యాడు.

# ఆర్‌సీబీ హ్యాట్రిక్

## మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)లో రాయల్ చాలెంజర్స్




టీమిండియా క్రికెటర్లు కొందరు ఇవాళ బెంగళూరు(ఆర్‌సీబీ) వరుస విజయాల పరంపర కొనసాగుతున్నది. లీగ్‌లో శుక్రవారం జరిగిన పోరులో ఆర్‌సీబీ 32 పరుగుల తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై అద్భుత విజయం సాధించింది. తద్వారా ఆడిన మూడు మ్యాచ్‌ల్లో విజయాలతో హ్యాట్రిక్ ఖాతాలో వేసుకుని టాప్‌గేర్‌లో దూసుకెళుతున్నది. ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తున్న ఆర్‌సీబీ మరోమారు సమష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. మరోవైపు ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో రెండింటిలో ఓడి, రెండు గెలిచిన గుజరాత్ నాలుగు పాయింట్లతో మూడో స్థానంలోఉంది. ఆర్‌సీబీ నిర్దేశించిన 183 పరుగుల లక్ష్యఛేదనలో గుజరాత్?యువ స్పిన్నర్ శ్రేయాంక పాటిల్(5/23) ధాటికి 18.5 ఓవర్లలో 150 పరుగులకు ఆలౌంది. టాపార్డర్‌ను ఇయాన్ బెల్(3/29) పనిపడితే, మిగతా పనిని పాటిల్ పూర్తి చేసింది. వీరిద్దరి విజృంభణతో గుజరాత్ జట్టులో భారతి(39) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. సోఫీ డివైన్(8), కెప్టెన్ ఆశ్లే గార్డ్‌నర్(3) స్థాయికి తగ్గ ఆటతీరు కనబర్చలేకపోయారు. ఆర్‌సీబీ కట్టుదిట్టమైన బౌలింగ్ దాడికి గుజరాత్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి మూల్యం చెల్లించుకుంది.

# తిలక్ స్థానంలో డేంజరస్ బ్యాటర్

భారత స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ రెండేళ్ల తర్వాత తిరిగి టీ20 జట్టులోకి పునరాగమనం చేయబోతున్నాడు. ఇదే నెలలో న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. డిసెంబర్ 20నే కివీస్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఆ జట్టులో భాగమైన తెలుగు కుర్రాడు తిలక్ వర్మ సర్జరీ కారణంగా తొలి మూడు టీ20లకు దూరమైన విషయం తెలిసిందే. తిలక్ స్థానంలో సెలెక్టర్లు తాజాగా శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేశారు. అయ్యర్ తొలి మూడు టీ20లకు సెలెక్ట్ చేసినట్లు బోర్డు శుక్రవారం తెలిపింది. మిగతా రెండు మ్యాచ్‌లకు కూడా తిలక్ అందుబాటులో లేకపోతే అయ్యరే కొనసాగే అవకాశాలు ఉంటాయి. అయ్యర్ చివరిసారిగా 2023 డిసెంబర్‌లో భారత్ తరపున టీ20 మ్యాచ్ ఆడాడు. మరోవైపు, ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ గాయం కారణంగా టీ20 సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. కివీస్‌తో తొలి వన్డేలో బౌలింగ్ చేసేటప్పుడు పక్కటె




ముక కింది భాగంలో అసౌకర్యానికి గురయ్యాడు. స్కానింగ్‌లో సైడ్ స్ట్రెయిన్ ఉన్నట్టు నిర్ధారణ అయ్యిందని, కొన్ని రోజులపాటు అతనికి వైద్యులు విశ్రాంతి సూచించారని బోర్డు తెలిపింది. ఇప్పటికే సుందర్ వన్డే సిరీస్‌కు దూరమైన విషయం తెలిసిందే. ఇప్పుడు టీ20 సిరీస్‌కు కూడా అందుబాటులో ఉండటం లేదని బోర్డు పేర్కొంది. అతని స్థానంలో టీ20 జట్టులోకి స్పిన్నర్ రవి బిష్ణోయ్‌ను తీసుకున్నట్టు వెల్లడించింది. భారత జట్టు ప్రస్తుతం న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ఆడుతోంది. తొలి రెండు వన్డేల్లో ఇరు జట్లు చెరోటి గెలవగా.. నిర్ణయాత్మక మూడో మ్యాచ్ ఆదివారం జరగనుంది. వన్డే సిరీస్ ముగిసిన వెంటనే ఐదు టీ20 సిరీస్ ప్రారంభంకానుంది. నాగ్‌పూర్‌లో తొలి టీ20 జరగనుంది.

# మహాకాళేశ్వరుడిని దర్శించుకున్న కోహ్లీ, కుల్దీప్

న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ఆడుతున్న కోహ్లీ.. ఇండోర్‌లో ఆదివారం జరగనున్న మూడవ వన్డే కోసం రెడీ అయ్యాడు. అయితే ఇవాళ ఉదయం 4 గంటలకు కొందరు క్రికెటర్లు మహాకాళేశ్వరుడి సన్నిధానికి విచ్చేశారు. నంది హాల్‌లో కూర్చున్న క్రికెటర్లకు పూజారులు తిలకం దిద్దారు. సుమారు రెండు గంటలకు పైగా కోహ్లీ, కుల్దీప్ భస్మ హారతిలో పాల్గొన్నారు. ఆ క్రికెటర్లకు నుదుటిపై పూజారుల గంధం పూశారు. టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్, వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ కూడా మహాకాళేశ్వరుడి ఆశీస్సులు తీసుకున్నారు. జై శ్రీ మహాకాల్ అంటూ విరాట్ కోహ్లీ అన్నారు. మహాకాల్ ఆలయానికి రావడం సంతోషాన్ని ఇచ్చినట్లు కుల్దీప్ చెప్పాడు. టీ20 వరల్డ్‌కప్‌లో రాణించే విధంగా ఆ దేవుడిని ప్రార్థించినట్లు తెలిపాడు. ఉజ్జయిని మహాకాళేశ్వరుడి సేవలో పాల్గొన్నారు. బోలేనాథుడికి



నిర్వహించే భస్మ హారతిలో పాల్గొన్నారు. మేటి బ్యాటర్ విరాట్ కోహ్లీ, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌తో పాటు మరికొంత మంది క్రికెటర్లు మహాశివుడి దర్శనం చేసుకున్నారు. టీమిండియా ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ కూడా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

# రోహిత్‌ను కెప్టెన్‌గా తప్పించడానికి అతనే కారణం




గతేడాది ఆస్ట్రేలియా టూరుకు ముందు రోహిత్‌ను వన్డే కెప్టెన్‌గా తప్పించి గిల్‌కు పగ్గాలు అప్పగించిన విషయం తెలిసిందే. రోహిత్‌పై వేటు వేయడం వెనుక హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర ఉందని భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ ఆరోపించాడు. తాజాగా ఓ జాతీయ డియాతో తివారీ మాట్లాడుతూ.. రోహిత్‌ను తప్పించాలని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌ను గంభీర్ ప్రేరేపించి ఉండొచ్చన్నాడు. 'రోహిత్‌ను తప్పించడానికి బలమైన కారణం ఏంటో నాకు తెలియదు. అగార్కర్ కఠినమైన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడడు. అయితే, 'అతని భుజాలపై నుంచి తుపాకీ పేల్చడానికి అతన్ని మరొకరు ప్రభావితం చేశారా?'అన్నది కూడా ఆలోచించాలి. తెర వెనుక చాలా జరుగుతాయి. కోచ్ అభిప్రాయం తీసుకోకుండా చీఫ్ సెలెక్టర్ ఇలాంటి నిర్ణయం తీసుకోరు. కాబట్టి, రోహిత్ విషయంలో ఇద్దరూ బాధ్యులే.'అని తివారీ తెలిపాడు. బీసీసీఐ మాజీ సెక్రెటరీ, ఐసీసీ చైర్మన్ జై షా.. రోహిత్‌ను తప్పించడాన్ని ఆపి ఉండాల్సిందని తివారీ అభిప్రాయపడ్డాడు.

# భారత్ జోరుకు బంగ్లా నిలిచేనా!




అండర్–19 వన్డే ప్రపంచ కప్‌లో భారత జట్టు మరో సమరానికి సిద్ధమైంది. శనివారం జరిగే గ్రూప్–బి పోరులో బంగ్లాదేశ్‌తో ఆయుష్ మాత్రే బృందం తలపడనుంది. జోరు దున్న అయిదుసార్లు ఛాంపియన్ భారత్‌ను నిలవరించడం బంగ్లాకు తేలికేం కాదు. తొలి మ్యాచ్‌లో అమెరికాపై విజృంభించిన పేసర్ హెనిల్ పటేల్ మరోసారి సత్తా చాటితే బంగ్లాకు కష్టమే. మొదటి మ్యాచ్‌లో విఫలమైన సంచలన బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ బంగ్లాపై ఎలా ఆడతాడో చూడాలి. అతడికి తోడు ఆయుష్ మాత్రే, ఆరోన్ జార్జి, అభిజ్ఞాన్ కుందు రాణిస్తే టీమ్ఇండియాకు తిరుగుండదు. హెనిల్ పటేల్, అంబ్రిష్, కిలాన్ పటేల్, మహ్మద్ ఇనాన్ లాంటి ప్రతిభావంతులతో భారత బౌలింగ్ లైనప్ బలంగా ఉంది. మరోవైపు బంగ్లాదేశ్ బ్యాటింగ్‌లో కెప్టెన్ అజీజుల్ హకీమ్, వైస్ కెప్టెన్ జావద్ అబ్రార్‌పైనే ఆధారపడుతుంది. ఈ జంట గత టోర్నీలో 1000కి పైగా పరుగులు చేసింది. కలామ్ సిద్ధిఖి కూడా ప్రమాదకర బ్యాటరే. పేస్‌కు అనుకూలమైన జింబాబ్వే పిచ్‌లపై ఇక్బాల్ హుస్సేన్, అల్ ఫహాద్‌లు భారత బ్యాటర్లకు సమస్యలు సృష్టించే అవకాశం లేకపోలేదు. గత అండర్–19 ప్రపంచకప్ నుంచి ఇక్బాల్ 45.. ఫహాద్ 43 వికెట్లు తీసి జోరు దున్నారు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ సన్ బషీర్ కూడా ప్రతిభావంతుడే. భారత బ్యాటర్లు వీరిని అడ్డుకోవాల్సి ఉంది.

# అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్

భారత మహిళా అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్, తెలుగు తేజం దీపికకు అరుదైన గౌరవం దక్కింది. దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రత్యేక అతిథిగా హాజరు కావాలని భారత



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమెను ఆహ్వానించారు. శ్రీసత్యసాయి జిల్లా అమరాపురం మండల పరిధిలోని తంబాలహట్టి గ్రామానికి చెందిన దీపిక, అంధత్వాన్ని జయించి క్రికెట్ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇటీవల జరిగిన మహిళా అంధుల టీ–20 ప్రపంచకప్‌లో భారత జట్టును అద్భుతంగా నడిపించి, భారత్‌ను విజేతగా నిలబెట్టడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఈ మేరకు ప్రెసిడెంట్ ఆఫీసు నుంచి పంపిన అధికారిక ఆహ్వాన పత్రికను తపాల శాఖ అధికారులు స్వయంగా దీపిక స్వగ్రామానికి వెళ్లి ఆమెకు అందజేశారు. క్రీడల్లో ఆమె కనబరిచిన అంకిత భావం, పట్టుదలకు గుర్తింపుగా ఈ గౌరవం దక్కిందని పలువురు ప్రశంసల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ.. దేశ ప్రథమ పౌరురాలి నుంచి పిలుపు రావడం నా జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని అన్నారు. ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలను స్వయంగా వీక్షించే అవకాశం లభించడం లక్కీగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ అరుదైన గౌరవం నాపై మరింత బాధ్యతను పెంచిందని దీపిక కామెంట్ చేశారు.



# వుదయం సినిమా



## మహేష్ బాబు సినిమాలో రేణు దేశాయ్ మిస్



బద్రీ, జానీ వంటి సినిమాలో పవన్ కళ్యాణ్‌తో జంటగా నటించి రేణు దేశాయ్ ప్రేమలో పడింది. అలా కొన్నాళ్లు ఇద్దరు డేటింగ్ చేసిన అనంతరం వారు పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు. ఇక ఈ జంటకు అకీరా నందన్, ఆద్య అనే ఒక పాప బాబు ఉన్నారు. కానీ వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో డివోర్స్ తీసుకొని విడిపోయారు. ఇక అప్పటి నుంచి రేణు దేశాయ్ మరో పెళ్ళి చేసుకోకుండా తన పిల్లల బాధ్యతలను చూసుకుంటుండగా.. పవన్ కళ్యాణ్ మాత్రం మరో పెళ్లి చేసుకున్నాడు.

ప్రజెంట్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. ఇక రేణు దేశాయ్ మ్యారేజ్ తర్వాత సినిమాలకు దూరమయ్యింది. అలా దాదాపు 20 ఏళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత టైగర్ నాగేశ్వరరావు చిత్రంతో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేశారు. ఇక రీసెంట్‌గా బ్యాడ్ గర్ల్స్ మూవీలో ఓ కీల్ రోల్ ప్లే చేసింది. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ ముద్దుగుమ్మ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది.

ఆమె మాట్లాడుతూ.. 'మహేష్ బాబు నటించిన సర్కారు వారి పాట సినిమాలో ఒక ముఖ్య పాత్ర కోసం మూవీ టీమ్ నన్ను సంప్రదించారు. ఆ పాత్ర చేయడానికి నేను ఆసక్తి చూపాను. కానీ కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఆ అవకాశం చేజారి పోయింది. ఆ కారణాలను ఇప్పుడు బయట పెట్టడం వల్ల అనవసర వివాదాలకు దారి తీస్తుంది' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రేణు దేశాయ్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ రీజన్ ఏమై ఉంటుందబ్బా అని కామెంట్స్ చేస్తున్నారు.

## అలరించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' టీమ్ వీడియో డ్యాన్స్..



సంక్రాంతి కానుకగా విడుదలైన సినిమాల్లో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ఒకటి. ప్రేక్షకాదరణ పొందిన సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో టీమ్ సందడి చేసింది. హీరో రవితేజ , హీరోయిన్ డింపుల్ హయాతి, కమెడియన్ సునీల్, డైరెక్టర్ కిశోర్ తిరుమల తదితరులు వేదికపై డ్యాన్స్ చేసి, అలరించారు.

## మరో సంచలనానికి బండ్ల గణేష్ సిద్ధం

**భక్తిని, రాజకీయ అభిమానాన్ని చాటుకుంటూ..**

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత.. నటుడు బండ్ల గణేష్ మరోసారి వార్తల్లో నిలిచారు. తనదైన శైలిలో భక్తిని, రాజకీయ అభిమానాన్ని చాటుకుంటూ ఆయన ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. తన అభిమాన నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోసం తాను మొక్కుకున్న మొక్కును తీర్చుకునేందుకు తన స్వగ్రామమైన షాద్‌నగర్ నుంచి తిరుమల వరకు 'మహా పాదయాత్ర' చేపట్టనున్నారు.



**చంద్రబాబుపై అభిమానమే ఈ యాత్రకు మూలం!**

గతంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అయిన సమయంలో బండ్ల గణేష్ తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. ఆ సమయంలో ఆయన శ్రీవారిని వేడుకుంటూ... "చంద్రబాబు నాయుడు గారు ఎలాంటి మచ్చ లేకుండా సురక్షితంగా బయటకు రావాలి. మళ్ళీ ఆయన ముఖ్యమంత్రి కావాలి" అని మనస్ఫూర్తిగా మొక్కుకున్నారట. ప్రస్తుత 2024 ఎన్నికల్లో కూటమి విజయం సాధించి చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో తన మొక్కు నెరవేరిందని ఆయన భావిస్తున్నారు. అందుకే ఇచ్చిన మాట ప్రకారం, భక్తి శ్రద్ధలతో ఈ సుదీర్ఘ పాదయాత్రను ప్రారంభించనున్నారు.

**జనవరి 19న ప్రారంభం**

ఈ మహా పాదయాత్ర జనవరి 19వ తేదీన ప్రారంభం కానుంది. షాద్‌నగర్‌లోని తన స్వగృహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ఎత్తున భక్తులు అభిమానుల సమక్షంలో తిరుమల యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు.

**భక్తికి.. రాజకీయానికి వారధిగా..**

సాధారణంగా సెలబ్రిటీలు చేసే పాదయాత్రలు రాజకీయ ప్రయోజనాల కోసం ఉంటాయి. కానీ బండ్ల గణేష్ చేపట్టిన ఈ యాత్ర పూర్తిగా తన వ్యక్తిగత విశ్వాసానికి.. అభిమానానికి నిదర్శనమని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. "నేను నమ్మిన దేవుడు శ్రీవారు.. నేను ఇష్టపడే నాయకుడు చంద్రబాబు.. ఈ ఇద్దరి కోసమే నా ఈ పవిత్ర యాత్ర" అని బండ్ల గణేష్ తన మనోగతాన్ని చాటారు. షాద్‌నగర్ నుంచి ఏడు కొండల వరకు సాగే ఈ ప్రయాణం శారీరకంగా కష్టతరమైనదే అయినా సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆయన నిరూపించబోతున్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో నెటిజన్లు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## లవర్స్ కి పండగే..

**వాలెంటెన్స్ డే స్పెషల్‌గా రామ్ చరణ్ మూవీ రీరిలీజ్..**



రామ్ చరణ్ నటించిన సినిమాల్లో 'ఆరెంజ్' మూవీ ఒకటి. ఈ సినిమా అప్పట్లో భారీ అంచనాల మధ్య విడుదలైనప్పటికీ ఆడియన్స్‌ని పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. దీంతో మూవీ ఫ్లాప్‌గా నిలిచింది. కానీ 'ఆరెంజ్' మూవీ అప్పటి యూత్, మెగా ఫ్యాన్స్‌కి ప్రత్యేకమనే చెప్పాలి. భాస్కర్ దర్శకత్వంలో రామ్ చరణ్, జెనిలియా హీరో హీరోయిన్లుగా తెరకెక్కిన ఈ చిత్రం 2010 నవంబర్ 26న విడుదలైంది. అయితే ఆ తర్వాత కల్ట్ క్లాసిక్ స్టేటస్ అందుకుంది. రొమాంటిక్ లవ్ స్టోరీగా వచ్చిన ఈ చిత్రం అన్ని వర్గాల ఆడియన్స్‌ని ఆకట్టుకోలేకపోయింది.

దీంతో ఫ్లాప్‌గా నిలిచిన ఈ చిత్రం లవర్స్‌కి, యూత్‌కి మాత్రం చాలా ప్రత్యేకంగా నిలిచింది. ముఖ్యంగా పాటలతో సంగీత ప్రియులను అలరించిన ఆరెంజ్ మూవీ ప్రేమికుల రోజు సందర్భంగా మరోసారి ఆడియన్స్ ముందుకు రాబోతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 7న ఈ చిత్రాన్ని మళ్లీ థియేటర్లోకి తీసుకువస్తున్నట్టు తాజాగా అధికారిక ప్రకటన ఇచ్చారు. ఇక ఈసారి ఏకంగా ప్రేమికుల రోజు సందర్భంగా ఆరెంజ్ మూవీ మళ్లీ థియేటర్లోకి వస్తుండటంతో ఈ వాలంటైన్స్ డే లవర్స్‌కి మరింత ప్రత్యేకంగా నిలవనుంది. దీంతో మూవీ లవర్స్, మెగా అభిమానులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రేమికుల రోజు సందర్భంగా ప్రేమికులకు, యూత్‌కి పర్ఫెక్ట్ సినిమాని అందిస్తున్నారంటూ మూవీ టీంకి థ్యాంక్స్ చెబుతున్నారు. కాగా ఈ సినిమా మెగా బ్రదర్ నాగబాబు నిర్మాతగా వ్యవహరించిన సంగతి తెలిసిందే.

## కుర్రాళ్ల హాట్ బ్రేక్

**రిలేషన్‌షిప్‌లో రుక్మిణి వసంత్.. హాట్ టాపిక్‌గా మారిన పోస్ట్!**



కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన రుక్మిణి వసంత్ అతి తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్‌ను సంపాదించుకుంది. 'సప్త సాగరాలు దాటి' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టి తొలి ప్రయత్నంలోనే బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఈ ఒక్క సినిమాతోనే ఆమెకు ఊహించని స్థాయిలో గుర్తింపు లభించింది. ఆ తర్వాత వచ్చిన కొన్ని సినిమాలు ఆశించిన ఫలితం ఇవ్వకపోయినా, రిషబ్ శెట్టితో కలిసి నటించిన 'కాంతార: చాప్టర్ 1' ఆమె కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఈ సినిమా సెన్సేషన్‌గా మారడంతో రుక్మిణి క్రేజ్ పెరిగింది.

నటన, అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న రుక్మిణి ప్రస్తుతం తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో వరుస అవకాశాలు దక్కించుకుంటోంది.

తాజాగా బయటకు వచ్చిన ఓ ఫోటోలో ఆమె సిద్ధాంత్ నాగ్ అనే వ్యక్తిని హగ్ చేసుకున్నట్లు కనిపించడంతో రిలేషన్‌షిప్ రూమర్స్ ఊపందుకున్నాయి. ఈ ఒక్క ఫోటోతోనే నెటిజన్లు రకరకాలుగా చర్చించుకోవడం మొదలుపెట్టారు. కొంతమంది ఇది సన్నిహిత స్నేహానికి సంబంధించిన క్షణం మాత్రమేనని అభిప్రాయపడుతుండగా, మరికొందరు మాత్రం వీరిద్దరి మధ్య ప్రేమ బంధం ఉందని అంటున్నారు. రుక్మిణి కమిటెడ్ అని తెలుగుసుకున్న కుర్రాళ్లు ఈ వార్తతో షాక్‌కు గురై సోషల్ మీడియాలో హార్ట్ బ్రేక్ ఎమోజీలతో స్పందిస్తున్నారు. సిద్ధాంత్ నాగ్ ఎవరు? రుక్మిణి జీవితంలో ఆయన పాత్ర ఏంటి? అనే ప్రశ్నలు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి.

## 8 ఏళ్లు వివక్షను ఎదుర్కొన్నా

బాలీవుడ్ ఇండస్ట్రీపై ప్రముఖ దిగ్గజ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ తీవ్ర విమర్శలు చేశారు. 'ఎనిమిది సంవత్సరాలుగా నన్ను బాలీవుడ్ వెలివేసింది. హిందీ ఫీల్డ్‌లో క్రియేటివిటీ పర్సంటేజీ చాలా తక్కువ. అందుకే నన్ను చాలా ఏళ్లు దూరం పెట్టారు. మతపరమైన అంశం కూడా నాపై వివక్ష చూపేందుకు కారణం అయి ఉండొచ్చని అనుకుంటున్నాను.



అయినా అవకాశాల కోసం ఒకరి దగ్గర ఏనాడూ వేడుకోలేదు. పని కోసం నా దగ్గరకే వచ్చేలా చేసుకుంటాను. వృత్తిపట్ల నాకు ఉన్న నిబద్ధతే అవకాశాలు తెచ్చి పెడుతుందని భావిస్తాను' అని తాజాగా ఏఆర్ రెహమాన్ ఓ ఇంటర్వ్యూలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉంటే.. ఏఆర్ రెహమాన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై తాజాగా విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా స్పందించింది. రెహమాన్ తిరిగి హిందూ మతంలోకి మారితే మంచిదని వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి వినోద్ బన్సల్ వ్యాఖ్యానించారు. మరోవైపు, రెహమాన్ వ్యాఖ్యలతో సినీ పరిశ్రమలోని కొందరు విభేదించారు. ప్రముఖ రచయిత జావేద్ అక్తర్ స్పందిస్తూ.. హిందీ పరిశ్రమలో మతపరమైన వివక్ష లేదని, దిలీప్ కుమార్ (యూసుఫ్ ఖాన్), షారుఖ్ ఖాన్ వంటి ఎందరో కళాకారులు అగ్రస్థానంలో ఉన్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలతో హిందీ చిత్ర పరిశ్రమలో కొత్త చర్చ మొదలైంది.

## ఏం ఫిగర్ రా బాబు



'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన రకుల్ ప్రీత్ సింగ్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఇక ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే వరుస విజయాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. అలా రామ్ చరణ్ , ఎన్టీఆర్ , అల్లు అర్జున్ , రవితేజ , మహేష్ బాబు వంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి క్రేజ్ సంపాదించింది.

తాజాగా రకుల్ తన ఇన్‌స్టాలో అదిరిపోయే ఫొటోస్ షేర్ చేసింది. యద అందాలు, థైస్ కనిపించేలా బోల్డ్ షో చేసింది. మత్తెక్కించే కళ్ళతో చూస్తూ ఫ్యాన్స్‌ను మెస్మరైజ్ చేసింది. ఇక వాటికి.. 'దుస్తులు సరదాగా ఉన్నప్పుడు మరియు పొత్తి కడుపు దూకుడుగా ఉన్నప్పుడు' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. ఇక దీన్ని చూసిన నెటిజన్లు ఏం ఫిగర్ రా బాబు అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## ట్విస్టులతో ఉత్కంఠను కలిగిస్తోన్న 'యుఫోరియా' ట్రైలర్




సీనియర్ నటి భూమిక, సారా అర్జున్ , గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'యుఫోరియా' ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను నీలిమా గుణశేఖర్ నిర్మిస్తున్నారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలైతే వారి భవిష్యత్తు ఎలా చీకట్లోకి వెళ్లిపోతుందన్న అంశాన్ని కథాంశంగా తీసుకుని ఈ చిత్రం రూపొందింది. శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఫిబ్రవరి 6న థియేటర్లలో విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రబృందం వరుస అప్‌డేట్స్‌తో సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఈ క్రమంలో తాజాగా 'యుఫోరియా' ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ కేవలం వినోదాన్ని మాత్రమే కాకుండా సమాజాన్ని ఆలోచింపజేసేలా ఉంది.

డ్రగ్స్ మత్తులో మునిగిపోయిన ఓ యువకుడు, సివిల్ సర్వెంట్ కావాలనే కలలు కంటున్న ఓ అమ్మాయిపై చేసిన ఘోరమైన నేరం ఆమె ఆశయాలను ఎలా ధ్వంసం చేసిందో ఇందులో చూపించారు. నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడి, విచక్షణ కోల్పోయి ఎలా నేరాలకు పాల్పడుతున్నారో దర్శకుడు ప్రభావవంతంగా ఆవిష్కరించారు. ఈ చిత్రంలో భూమిక పోషించిన పాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. నేరం చేసిన యువకుడి తల్లిగా కనిపించిన ఆమె, కొడుకు చేసిన తప్పును సహించలేక బాధితురాలికి న్యాయం జరగాలంటూ స్వయంగా హైకోర్టును ఆశ్రయిస్తుంది. ఆ తర్వాత జరిగిన పరిణామాలు, బాధితురాలికి న్యాయం జరిగిందా లేదా అన్న ప్రశ్న ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే పోక్సో చట్టాన్ని ఎలా ప్రయోగించారు? ఆధారాలను ఎలా సేకరించారు? వంటి అంశాలను దర్శకుడు గుణశేఖర్ సహజంగా తెరపై ఆవిష్కరించినట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది.

## ధనుష్- మృణాల్ ఇద్దరి మధ్య ఎంత ఏజ్ గ్యాప్ ఉందో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే?



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, క్రేజీ బ్యూటీ మృణాల్ ఠాకూర్ మధ్య ప్రేమాయణం సాగుతోందంటూ సోషల్ మీడియాలో వరుస వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. గత కొద్ది కాలంగా ప్రైవేట్ పార్టీల్లో ఇద్దరూ క్లోజ్‌గా కనిపించడంతో ఈ రూమర్లకు మరింత బలం చేకూరింది. అంతేకాదు, త్వరలోనే వీరిద్దరూ వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. ఫిబ్రవరి 14న వీరి వివాహం చేసుకోబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సూపర్ స్టార్ కూతురు ఐశ్వర్యతో పెళ్లై ఇద్దరు పిల్లలున్న ధనుష్‌ను మృణాల్ పెళ్లి చేసుకోబోతుండటంతో.. ఈ విషయం కాస్త నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. గత వారం రోజుల నుంచి ఎక్కడ చూసిన వీరికి సంబంధించిన వార్తలే దర్శనమిస్తున్నాయి.

ఈ క్రమంలో.. తాజాగా, మరో షాకింగ్ న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. అదేంటంటే.. వీరిద్దరి మధ్య ఉన్న ఏజ్ గ్యాప్ నెట్టింట చర్చనీయాంశంగా మారింది. మృణాల్ ఠాకూర్ 1992 ఆగస్టు 1, న జన్మించింది. ప్రస్తుతం ఆమెకు 33 సంవత్సరాలు. ఇక నటుడు ధనుష్ విషయానికి వస్తే.. 1983 జూలై 28, న జన్మించాడు. ఇప్పుడు ఆయనకు 42 సంవత్సరాలు. ఈ లెక్కన వీరిద్దరి మధ్య దాదాపు 9 ఏళ్ల ఏజ్ గ్యాప్ ఉండటం గమనార్హం. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు మృణాల్‌ను ఏకిపారేస్తున్నారు. పెళ్లై పిల్లలున్న వాడు తప్ప మరొకరు దొరకలేదా? అని దారుణంగా మాట్లాడుతున్నారు. మరికొందరు మాత్రం ప్రేమ ఎవరిపై ఎప్పుడు మొదలవుతుందో? తెలియదు అది వీరిద్దరి మధ్య కూడా జరగొచ్చుగా? అని సపోర్ట్‌గా నిలుస్తున్నారు.



Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.